Vol. IX

No. 2

25th March, 1975
(Tuesday)
4 Chaitra 1897 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | Pages |
|---|---|
| Oral Answers to Questions. .. | 161 |
| Short Notice Questions and Answers. | 193 |
| Matters under Rule 341 : | |
| re : Publication of advertisement for declaration of holdings under the Celing Act. | 199 |
| Announcements ; | |
| re Election of Members to the Committee on Public Undertakings for 1975-76. .. | 201 |
| re ; Election of a Member to the Regional Post and Telegraphs Advisory Committee. .. | 202 |
| Messages from the Council. .. | 202 |
| Ruling by the Hon'ble Speaker : | |
| re What constitutes a 'Police Report' . | 203 |
| Calling Attention ; | |
| re ; Non availability of latest drugs for prevention and cure of Epilepsy. .. | 206 |
| re ; Non inclusion of paddy seeds supplied to Agriculture Department in calculation of Levy Paddy. .. | 206 |
| re APSRTC Bus accident between Hyderabad and Vellore . | 210 |
| re ; Recruitment of unlicenced candidates as Conductors in APSRTC. .. | 212 |

[ Contd. on 3rd cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS HYDERABAD.
1977

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## Principal Officers

Speaker: Sri R. Dasaratharama Reddy

Deputy Speaker: Sri Syed Rahmat Ali

PANEL OF CHAIRMEN:

1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yellareddy
3. Sri M. Yellappa
4. Dr. (Mhs.) Fathimunnisa Begum.

SECRETARY: Sri G. Ramachandra Naidu.

ASSISTANT SECRETARIES:

1. Sri M. Ramanadha Sastry
2. Sri P. Ranga Rao
3. Sri E. Sadasiva Reddy
4. Sri V. K. Viswanath
5. Sri S. Purnananda Sastry
6. Sri K. Satyanarayana Rao
7. Sri R. N. Sarma.

CONTENTS —(Contd.)

| | | PAGE |
|---|---|---|
| Paper placed on the Table | | |
| Report of the Decisions of the Business Advisory Committee of 24th March, 1975. | | 213 |
| Government Bills | | |
| (i) A. P. Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1975. (Introduced). | .. | 213 |
| (ii) A. P. Gram Panchayat (Amendment) Bill, 1975. (Introduced). | .. | 213 |
| Statement by the Minister for Revenue | | |
| re: Postponement of the collection of land revenue in Srikakulam district. | .. | 214 |
| Government Bills (Contd.): | | |
| (iii) A. P. Appropriation Bill, 1975 (Passed). | .. | 215 |
| Supplementary Estimates of Expenditure for 1974-75 (Voted.) | .. | 249 |

—o—

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Forty-fifth Day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 25th March, 1975

The House met at Half Past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### EXPENDITURE ON CONSTRUCTION OF QUARTERS FOR GOVT. EMPLOYEES IN THE CITY

438—

*5479Q.—Sri A. Sreeramulu (Eluru):—Will the Minister for Public Works Department be pleased to state :

(a) whether it is a fact that an expenditure of Rs. 3.61 crores, incurred upto the end of March, 1961 on the development of the capital city is debited to Andhra region;

(b) if so, whether the amount spent is on the construction of quarters for Government employees in the city ;

(c) if so, the number of quarters constructed ;

(d) the cost of maintenance of these quarters for 1973-74 ; and

(e) the rents collected from occupants for 1973-74?

The Minister for Public Works (Sri Ch. Venkata Rao):–(a) about Rs. 2.3 crores only on the development of Capital on Government buildings was debited to Andhra region.

(b) an amount of about Rs. 112.57 lakhs was spent on the construction of the Government quarters under Rental Housing Scheme.

(c) 1206 Nos., upto 1961.

(d) Rs. 3.00 lakhs.

(e) Rs. 4.01 lakhs excluding the amount of H. R. A. foregone by the occupants of the quarters.

*An asterisk before the name indicates confirmation by the Member.

Sri A. Sreeramulu:—Sir, while answering (d), i.e , the cost of the maintenance of these quarters for 1973-74 for one years's cost, the Minister has stated Rs 3 lakhs. But according to the answer given previously to a question put by Mr. C. V. K. Rao the Minister has stated that the annual cost of maintenance is Rs. 9.87 lakhs. This is question No. 357 and that was a written reply and this unstarred question was posted for 17th March 1975. I want to know how this discrepancy has crept in. I want this discrepancy reconciled.

శ్రీ సి. హెచ్. వెంకటరావు:—అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినది 9 లక్షలు అనేది సిటీలో వున్న గవర్నమెంట్ క్వార్టర్సుఅన్నింటికి కలిపి. 1206 క్వార్టర్సుకు 1973-74 లో మూడు లక్షలు.

Sri A. Sriamrulu:—What is the total cost of maintenance incurred by the Government right from the date of construction of the quarters till now of these 1206 quarters?

శ్రీ సి. హెచ్. వెంకటరావు — అప్పటి నుండి యిప్పటివరకు మొత్తము ఎంత అయింది అనేది యిదివరకు ఒకసారి ఫైనాన్స్ మినిస్టరుగారు చెప్పారు. ఎగ్జాక్టు టోటల్ ఎమౌంట్ యిప్పుడు లేదు, 73-74 అని అడిగారు. That is why I got the figure of 1973-74.

Sri A. Sriramulu:—I have calculated right from the construction till to-day it has came to Rs. 1,43,77,000 If we add depreciation value and also the interest atleast at 4% on the investment we have made, this becomes a highly unprofitable proposition. Will the Government atleast realise the futility of maintaining these quarters and try to dispose them of, so that new constructions may be undertaken?

శ్రీ జె. వెంగళరావు:—మొన్న ఫైనాన్సు మినిష్టరుగారు మీ క్వశ్చన్‌కు అన్సరు చేస్తూ చెప్పారుగదా, యిట్ యీజ్ అండర్ కన్సిడరేషన్ అని.

ASSAULTING OF PRINCIPAL, GOVERNMENT JUNIOR COLLEGE, YELLANDU

431—

10-00 a m *6197-(L) Q.—Sri Chekuri Kashiah (Palwancha):—Will the Chief Minister be pleased to state:

(a) whether the Principal, Government Junior College, Yellandu in Khammam District was assaulted and beaten badly on 14-10-74;

(b) whether it is a fact that he was beaten badly twice;

(c) whether the police has taken precautionary measures in the month of December, 1974 after the first incident;

(d) the reasons for the incidents; and

(e) the action taken by the Police Department in the matter?

The Chief Minister (Sri J. Vengal Rao):—(a) The Principal, Government Junior College, Yellandu was beaten with a chappal on 14-10-1974 by a student,

(b) He was again assaulted on 9-12-1974 by 8 students and ex-students belonging to Yellandu and Kothagudem.

(c) The movements of students have been watched by the police.

(d) The incidents took place as the Principal was strict and did not allow the students from indulging in malpractices.

(e) The Police have registered 2 cases and they are pending trial.

శ్రీ సిహెచ్. కాశయ్య :— అధ్యక్షా, ఈ ప్రిన్సిపాల్ మాల్ ప్రాక్టిసెస్ ఎలౌ చేయలేదు గాబట్టి మొదటిసారి కొట్టారు, రెండవసారి కూడా కొట్టారు, దెబ్బలు తగలడము వల్ల రెండు పండ్లు వూడిపోయి తీవ్రమైన గాయాలు తగలడం హాస్పిటల్‌లో చేర్చడం వాస్తవమా ? అటువంటి ప్రిన్సిపాల్‌కు లెక్చరర్సుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రక్షణ ఏమిటి ? ఇంత చిత్తశుద్ధితో పని చేసినటువంటి ప్రిన్సిపాల్‌కు మీరు ఇచ్చినటువంటి యిన్సెంటివ్ ఏమిటి ?

శ్రీ జె. వెంగళరావు :— ఆ ప్రిన్సిపాల్‌ను కొట్టారు, మూడు గ్రీవియస్ యింజరీస్ అయినవి, ఒక పన్ను వూడిపోయింది. 7 గురు విద్యార్థులను అరెస్టుచేసి రెండు కేసులను రిజిస్టరు చేశారు. ఒక విద్యార్థి అబ్‌స్కాండ్ అయినాడు, తరువాత పోలీసు ప్రొటక్షన్ ఇచ్చింది, నిజంగా అన్యాయం జరిగింది, ప్రిన్సిపాల్ చాలా మంచి వాడు, స్ట్రిక్టుగా మెంటేన్ చేస్తున్నాడు, తమకు తెలుసు, విద్యార్థులపైన ఏమి యాక్షన్ తీసుకున్నా యిబ్బంది వస్తుంది, కేర్‌ఫుల్‌గా పోలీసు వాచ్ చేస్తున్నది.

శ్రీ సిహెచ్. కాశయ్య :— దీని విషయములో ముఖ్యమంత్రిగారిని కోరేది ఒకటి, ఉన్న పరిస్థితులలో యింతకంటే యాక్షన్ తీసుకోలేదు అంటున్నారు. దానిని అర్థం చేసుకోగలను, సిన్సియర్‌గా పని చేస్తున్నటువంటి వారికి ఏదైనా యిన్సెంటివ్ యివ్వాలి. రెండు మూడు ఎడ్వాన్స్‌డ్ యింక్రిమెంట్సు సాంక్షన్ చేస్తే దట్ వుడ్ బి ఎ గుడ్ ట్రెడిషన్ అని భావిస్తున్నాను. దాని గురించి ముఖ్యమంత్రిగారు ఏమి చెబుతారు ?

Sri. J. Vengal Rao :— I entirely agree Sir. Certainly we do such things.

### RE-DEFINITION OF UNTOUCHABILITY

432—

*6177 Q.—Smt. J. Eshwari Bai (Yellareddy):—Will the Chief Minister be plased to state:

(a) whether it is a fact that Mr. Om Mehta, Minister in the Ministry of Home Affairs, Government of India while in the city during the second week of January, 1975 discussed with the State Government Officials about the re-definition of untouchability by the Central Government at the earliest; and

(b) if so, the reaction of this Government?

The Chief Minister (Sri J. Vengal Rao):—(a) No, Sir. The redefinition of untouchability did not figure in the discussions.

(b) Does not arise.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా, ఓంమెహతాగారు వచ్చినప్పుడు ఆ సగతి చెప్పారా ఉంటే నో సర్ అంటున్నారు, ఓంమెహతా గారు చెప్పారు, యిక్కడికి వచ్చినప్పుడు దాని విషయములో మాట్లాడుతాను డిస్కస్ చేస్తామన్నారు, దానిపైన ఏమి రియాక్షన్ వుంది.

శ్రీ జె. వెంగళరావు :— వారు వచ్చినప్పుడు ఆల్ యిండియా కాంటెక్స్టులో నాతో మాట్లాడారు హరిజనుల హరాస్‌మెంటు విషయములో స్టేటు గవర్నమెంటు ఏమి చేయాలో నాతో డిస్కస్ చేశారు. తమకు తెలుసు, అనేకసార్లు చెప్పాను, స్టేటు గవర్నమెంటు యిటువంటి విషయాలలో చాలా స్ట్రిక్టుగా వ్యవహరిస్తున్నది. ఈ సెల్ విషయం చెప్పాను. వారు నాతో డిస్కస్ చేశారు, ప్రభుత్వం యీ విషయములో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మొన్నకూడ చెప్పాను, రోజూ ఏదో ఎట్రాసిటి వుంటుంది, తొందరగా స్టెప్స్ తీసుకుంటే బాగుంటుంది.

శ్రీ జె. వెంగళరావు :— తీసుకుంటున్నాము, యింకా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాము.

MANUFACTURING OF SUB-STANDARD MEDICINES

433—

*5417 Q.—Sir M. Nagi Reddi:—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether it had come to the notice of the Government in the month of August that a Medicine Manufactures of Hyderabad who supplies medicines in large scale to the State Government is manufacting sub-standard medicines;

(b) whether the Vigilance Cell authorities have raided and caught him;

(c) whether it has come to the notice of the Government that the Medicine Manufacturers are selling raw material 'Pethidin' in black market; and

(d) if so, the steps taken by the Government?

*The Minister for Health and Medical (Sri K. Rajamallu) :—
(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) No, Sir.

(d) The proprietor of the firm was arrested under MISA and was released in pursuance of the Judgement of the High Court on the Writ Petition filed by him. The licence of the firm has been suspended by the Drugs Controller.

శ్రీ యం. నాగిరెడ్డి (గురజాల) :—అధ్యక్షా, మాన్యుఫాక్చరరును మీసా క్రింద ఎరెస్టుచేస్తే హైకోర్టు తీర్పు దృష్ట్యా విడుదల చేశారన్నారు, అతని మీద కేసు ఏమి పెట్టారు అది ఏ స్టేజిలో వుంది ?

* శ్రీ కె. రాజమల్లు :—కేసు పెట్టాము, రిట్ వేశాడు, రిలీజ్ అయినాడు, రాయల్ లెబొరెటరీస్.

శ్రీ సి హెచ్. కాశయ్య :—మీసా క్రింద ఎరెస్టు చేయడం ఒకభాగం, తరువాత హైకోర్టు రిలీజ్ చేసి వుండవచ్చు. కాని సి. ఆర్. పి. క్రింద ప్రాసిక్యూట్ చేయవచ్చుగదా, ప్రభుత్వం ప్రాసిక్యూషన్ టేకప్ చేసిందా ?

* శ్రీ కె. రాజమల్లు :—అది కూడా చేస్తే ఫ్రెష్ ఫ్యాక్ట్సు ఏమీలేవని కొట్టి వేశారు. మన పర్వ్యూలో వున్న అధికారమును వుపయోగించి లైసెన్సును సస్పెండు చేశాము

శ్రీ యం. నాగిరెడ్డి :—అలాంటిది ఒక కేసేనా ? యింకా కొన్ని పట్టుకున్నట్లు పత్రికలలో వచ్చింది. వారి మీద ఏమి చర్యలు తీసుకున్నారు ?

శ్రీ కె. రాజమల్లు :—ఇంకొక కేసు వుంది, కోర్టులో కేసు పెట్టడం జరిగింది లైసెన్సు సస్పెండు చేశాము.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :—తగు ప్రమాణంలో లేనటువంటి ఔషధాలు వాడినందువల్ల రోగులకు ఏదైనా ఆపద కలిగిందా ?

శ్రీ కె. రాజమల్లు :—అది జనరల్ క్వశ్చన్, అనేకమైన కంప్లేంట్సు రావడం జరిగింది. పేథడిన్ అనే చాలా యింపార్టెంటు డ్రగ్‌ను వారు మ్యానుఫాక్చరు చేస్తున్నారు. అటువంటి కంప్లేంట్సు వచ్చినప్పుడు డ్రగ్ యినస్పెక్టరు వెళ్ళి చెక్ చేసినప్పుడు వేల డ్రగ్స్‌కు ఎకౌంటింగ్ ఏమీ లేదు. అవి బ్లాకులో అమ్మినట్లు తెలిసింది. టెస్ట్‌కు పంపిస్తే కూడా సబ్‌స్టాండర్డుగా వున్నట్లు తెలిసింది. అందువల్ల వాటి లైసెన్సు సస్పెండు చేయడం జరిగింది.

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట) :—హైదరాబాదులో యీ డ్రగ్స్ మాన్యుఫ్యాక్చరర్స్ ఎంతమంది ఉన్నారు ? ప్రభుత్వంవారు ఎన్ని సోదాచేశారు ? విజిలెన్సువారు ఎన్నింటిపైన దాడిచేశారు ? హైకోర్టువారు కొట్టేసిన కేసు మరొకటి ఉందన్నారు, ఆ యజమాని ఎవరు ?

శ్రీ కె. రాజమల్లు :—లిస్టు లేదు. చాలా ఉన్నాయి. తరువాత అవి టేబులు పయిన పెడతాను.

Sri A. Sreeramulu:—The manufacturing firm is Royal Laboratories, according to the Minister. This must be made very clear to the public because the public must know about it. So, the Royal

Laboratories has been manufacturing sub-standard drugs and this has been detected by the Drugs Inspector. Will the Minister tell us the names of those sub-standard drugs and the quantities that were purchased by the Government during 1973-74. This is a very serious matter and the list of drougs will have to be supplied.

Sri K. Rajamallu :—I am sorry. I am not having the details with me about the medicines, Certainly we have been Purchasing medicines from them, I will place the information on the Table of the House to-morrow or day after to-morrow about the medicines we have purchased so far and names of the medicines.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—యీ రాయల్ లాబరేటరీవారు ప్రభుత్వముకు పెద్ద స్కేలులో మందులు సప్లయిచేస్తున్నారు. అరస్టుచేసి ఎందుకు వదలిపెట్టారు ?

శ్రీ కె. రాజమల్లు :—మనం వదలిపెట్టలేదు. కోర్టువారు వదలిపెట్టమన్నారు.

Sri D. Venkatesham ;—It has been stated that the medicines manufactured are of sub-standard. Is there any control over the release of the durgs and whether any officer is authorised to check them before releasing them into the market ?

శ్రీ కె. రాజమల్లు :—అలాంటిది ఏమీ లేదు. డ్రగ్స్ స్టాండర్డు అవునో కాదో చూడాలి.

శ్రీ డి. వెంకటేశం :—అటువంటి మందులు రిలీజ్‌చేసినపుడు ఏ అధికారి పర్యవేక్షణలో అయినా చెక్ చేయాలిగదా. ఇప్పుడు అగ్ మార్కు నెయ్యి నూనెలు చెక్ చేసే మాదిరిగా యీ మందులుకూడా టెస్టు చేయాలి.

శ్రీ కె. రాజమల్లు :—ఎప్పటికప్పుడు టెస్టు చేస్తారు. ఐ. యస్. ఐ. స్టాండర్డు ఏజన్సీ ఉంది. వారు చూస్తారు. అనుమానం లేకపోతే ఏమీ లేదు. అనుమానం కలిగితే చెక్ చేస్తారు.

Sri A. Sreeramulu·—Is the Government still continuing to make purchase from this firm and if so, why the firm has not been black-listed ?

*Sri K. Rajamallu:—We have stopped purchasing, We have already sealed the factory and there is no question of purchasing from them. We have given a lot of publicity in the Press about this.

శ్రీ యం. నాగిరెడ్డి :—సబ్‌స్టాండర్డు అంటున్నారు. హైకోర్టు కొట్టేశారు అంటున్నారు. సీలు చేసి టెస్టు చేసి సబ్ స్టాండర్డు అన్నారా ? On what grounds the High Court has dismissed the petition and released that person ?

*శ్రీ కె. రాజమల్లు :—పోలీసువారు టైము లిమిట్ లో సబ్‌మిట్ చేయలేదని కొట్టేశారు.

Sri M. Nagi Reddy :—What is the action taken by the Government against the officials who are responsible for the delay ?

*Sri K. Rajamallu :—We are looking into it.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణం—2) :—పోలీసువారు టైములో కేసు దాఖలు చేయనందువలన కేసుకొట్టేశారు. పోలీసువారు టైములో ఎందుకు దాఖలు చేసి వాదన చేయలేదు ? దీనికి బాధ్యులయినవారిపయిన తీసుకున్న చర్యలు ఏమి ?

*శ్రీ కె. రాజమల్లు :—12 రోజులలో కేసు ఫైలు చేయాలని ఉంది ఆక్టులో. వారు యీ ఫార్మాలిటీస్ పూర్తి చేయడంలో ఆలశ్యం అయింది. 12 రోజులలో రిపోర్టు చేయలేదని కొట్టేశారు. అనాలిసెస్ రిపోర్టులో తేలింది. బేసిక్‌గా it was found it was wrong and they were sub-standard. ఒకటి రెండు రోజులు ఆలశ్యం పెద్ద నేరంకాదు. అయినప్పటికి చర్యతీసుకుంటాము.

శ్రీ యం. నాగిరెడ్డి :—రివిజను పిటిషను అయినా పెట్టారా ?

శ్రీ కె. రాజమల్లు :—ఫ్రెష్ ఫాక్ట్సు లేనందువలన కొట్టేశారు.

Sri A. Sreeramulu:—On account of the negligence of the police, we have lost our case and the Minister does not even regret for that. We want to know what action has been taken against the persons responsible for the delay and how the Government proposes to check it in future?

*Sri K Rajamallu:—We are enquiring. Already we have discussed this matter with the Chief Minister and the concerned officials and it is now under consideration--how to be careful in future and see that the same sort of mistakes do not repeat.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :—టెక్నికల్ గ్రౌండు పయిన ఆలస్యంఅయిందని కోర్టువారు కొట్టేశారు. యీ మెడిసిన్‌లో సబ్ స్టాండర్డు అని రుజువు అయింది కాబట్టి మనం లైసెన్సు తీసెయ్యడమేకాకుండా కేంద్ర లైసెన్సింగు వారికి కూడా వ్రాసి ఏమయినా చర్యలుతీసుకున్నారా ? మన చేతిలో ఉన్న అధికారం ఉపయోగించి యీ ఏజన్సీకి మందులవ్యాపారంలేకుండా ఎందుకు చేయలేదు ?

శ్రీ కె. రాజమల్లు :—ఇందులో కొంతమంది ఉద్యోగులుకూడా ఉన్నారు యీ ఫాక్టరీ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటె ఎకనమిక్‌గా చూచిన తరువాత ఆలోచించాలి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మంత్రిగారు పోలీసు ఇనెఫిషియన్సీ అనేది ఒప్పుకున్నారు. ఎందుకు అరెస్టుచేశారు ఎందుకు వదిలిపెట్టారు ?

శ్రీ కె. రాజమల్లు :—చదివానుకదా, సబ్‌స్టాండర్డు అని తేలింది. పెథడ్రిన్ అనే మందు మార్కెటులో అమ్ముకున్నారు. డేట్ ఎక్స్పయిరి అయిన మందులు కూడా ఉన్నాయి.

EVICTION OF LAND LORDS FROM BANJAR LAND BEARING S. NO. 559, 620 ETC., IN NALUTARIPALEM OF INDUKURPET

434—

*6202 (R)Q.—Sarvasri V. Sri Krishna, M. Nagi Reddy, and Vanka Sathyanarayana:—Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that Sri Madisi Brahmaiah and 67 other Harijans of Nalutaripalem of Indukurpet, Nellore District submitted a petition to the Revenue Divisional Officer, Nellore to evict the land lords who are in possession of banjar land bearing S. No. 559, 620 etc;

(b) whether the Revenue Divisional Officer, Nellore in his RC No. 10598/74 dated 22-10-74 issued order for eviction of land lords;

(c) whether it is also a fact that the land-lords disobeyed the orders and did not vacate the lands; and

(d) if so, the action taken by the Government to evict the land lords and give possession to the land-less poor?

Sri P. Narsa Reddy:—(a) But Sri Madiri Brahmaiah and 67 other harijan of Nallataripalem filed a petition before the Collector on 5-10-1974 and it was sent to the Revenue Divisional Officer, Nellore for necessary action.

(b) The Revenue Divisional Officer, sent the petition to the Tehsildar, Nellore in his reference reference No. 10598/74 dated 22 10.1974 for enquiry and necessary action for evicting the landed ryots from the Government lands in question.

(c) The eviction proceedings are yet to be started by the Tahsildar Nellore under the Land Encroachment Act. As such the question of disobeying eviction orders does not arise.

(a) Does not arise.

శ్రీ యం. నాగిరెడ్డి :—5-10-74 న విచారణ అయింది. ఇప్పటికి అయిదు మాసములయింది. ఎవిక్షన్ ప్రొసీడింగ్సు అమలు చేయడంలో ఆలశ్యం ఎందుకు జరిగింది ?

శ్రీ పి. నరసారెడ్డి :—విచారణ 50-10-74 న కాదు. పిటిషను కలెక్టరుకు ఇచ్చారు. ఆర్. డి. ఒ. కు పంపించిన తరువాత R. D. O. sent it to Tahsildar on 22-10-1974,

నోటీసు సెర్వ్ చేశారు. Enquiry proceedings are going on. It is not as if, nothing has happened.

శ్రీ యం. నాగిరెడ్డి :—22 న ఆర్.డి.ఒ. ఆర్డర్సు పంపించారు. అయినప్పటికి అయిదుమాసములయింది.

Mr. Speaker:—It has been transferred from Collector to R.D.O. and from R D O. it came to Tahsildar.

శ్రీ యం. నాగిరెడ్డి :—వారు ఇనెలిజిబుల్ అని ఎవిక్టు చేయాలని అంటె ఆర్డర్సుకాక మరేమిటి.

Mr. Speaker:—For enquiry and necessary action.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఇది భూస్వాములు ఆక్యుపై చేశారు. పేదవారు ఎన్‌క్రోచ్ చేస్తే సెక్షను 6 క్రింద నోటీసు సెర్వ్ చేసి ఎవిక్టు చేయిస్తారు. ఎంత లాండు ఎంత కాలం నుంచి ఆక్యుపై చేశారు ? వారికున్న స్వంత ఆస్థి ఎంత ? ప్రభుత్వం తరపున ఉన్న అధికారులు ఆ భూస్వాములకు జడిసి పోయి చర్య తీసుకోవడంలేదా ?

శ్రీ పి. నరసారెడ్డి :—ఇంకే సమస్య లేదు. వారికి ఎంత లాండు ఉన్నదనేది ఎంక్వయిరీ చేస్తున్నారు. అది చూసి వారిని ఎవిక్టు చేస్తారు. The persons who are in possession of the property are 5. I will see that quick action is taken. వారు అయిదుగురు సోదరులు. ఒకలో 23 సెంట్లు, 25 సెంట్లు, 27 సెంట్లు ఆక్యుపేషనులో ఉంది. I will certainly see that quick action is taken in this matter. 8-50 a.m.

శ్రీ ఎం. ఓంకార్ :—వెయ్యి సంఘటనలలో ఇది ఒకటి. సర్వే నెంబరు 559, 660 సర్వే నెంబరులలో పేదలకు పట్టాలు చేసి ఇచ్చారా? ఆ భూస్వామి అన్యాయంగా ఆక్రమించుకొని ఉన్నాడా?

శ్రీ పి. నరసారెడ్డి :—యాక్షను తీసుకొంటున్నారని మనవి చేసాను. వారిని ఎవిక్టు చేసిన తరువాత హరిజనులకు పట్టాలు ఇస్తారు.

Sri A. Sriramulu :—On 22-10-1974, the R. D. O. came to the conclusion that encroachments must be evicted. Orders to that effect were issued. On what date, the Tahsildar issued these notices and what is the time prescribed in the notice?

Sri P. Narasa Reddy :—The exact date on which the Tahsildar has given notice is not here. The R.D.O. has issued instructions on 22-10-1974.

Sri A. Sriramulu :—What is the actual procedure?

శ్రీ పి. నరసారెడ్డి :— మొదట ఎంక్వయిరీ జరగాలి. It must be known whether they are occupying the Government land and whether the persons were having more than 5 acres and other things. It must be proved. అది అయిన తరువాత ఎవిక్షన్ నోటీసులు ఇస్తారు.

Sri A. Sriramulu :—Whether all the procedure was undergone or not? If was not so, how could the R.D.O. come to conclusion without all these things?

Mr. Speaker:—The R.D.O. sent this to his subordinate office enquiry and for passing necessary orders.

శ్రీమతి జె ఈశ్వరీబాయి :—ఇప్పుడు ఎవరైతే ఆ స్థలాన్ని ఆక్రమించుకున్నారో వారికి ఇంకా ఏమైనా స్థలాలు ఉన్నాయా? ఆ ఏరియా మొత్తమెంత?

శ్రీ పి. నరసారెడ్డి :—ఇప్పుడు ఎంక్వయిరీ చేస్తున్నారు. One Mr. Ramachandra Reddy is found to be person having more land. He is going to surrender the land.

శ్రీ సి. ఆర్. దాస్ :— అధ్యక్షా, నేను జనరల్‌గా జరుగుతున్నటువంటి విషయం చెబుతున్నాను. ప్రభుత్వం పట్టాలు ఇచ్చినటువంటి భూములను హరిజనులు కష్టపడి 4, 5, సంవత్సరాలు సాగు చేసుకున్న తరువాత ప్రక్కన ఉన్నటువంటి భూస్వాములు ఆక్రమణ చేసుకొంటున్నారు. కాబట్టి గవర్నమెంటు వారిమీద ఏమైనా యాక్షను తీసుకొంటుందా?

శ్రీ జె. వెంగళరావు :—అట్లాంటివి ఎవిక్టు చేసి మళ్ళీ తిరిగి భూమి లేనివారికి స్వాధీనం చేస్తుంది.

శ్రీ ఎమ్. ఓంకార్ :—ఇప్పుడు కొంత భూమి భూస్వామి స్వాధీనంలో ఉన్నప్పుడు, అతను ఎలిజిబుల్ పెర్సను కానప్పుడు ఎలిజిబుల్ పెర్సనుకు లావిణీ పట్టా చేసి ఆ భూమి మీద ఉన్న పైరుతో సహా స్వాధీనం చేయాలని ఉంది కదా. ఈ దృష్ట్యా వారికి ఏమైనా ఆర్డర్సు పంపిస్తారా ?

Sri P. Narasa Reddy :—That is the Law, Sir. No instructions are necessary. If more than 5 acres are there, they will be evicted. అది ఎంక్వయిరీ చేస్తున్నారు. 5 ఎకరాల కంటె ఎక్కువ ఉంటే ఎవిక్టు చేయించాలి.

శ్రీ సి. వి. కె. రావు :—అది సత్వరంగా పరిష్కరించడానికి పూనుకుంటారా లేదా ?

శ్రీ పి. నరసారెడ్డి :—అప్లికెంట్సు పొసెషనులో లేరు, వారు అర్హులు కారని అప్లికేషను పెట్టారు. దానిమీద యాక్షను తీసుకొంటున్నాము.

### RAINFALL IN NELLORE DISTRICT IN 1974–1975

435—

*6196 (N) Q.—Sri Nallapareddi Sreenivasulreddi (Gudur):—Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is fact that there is 60 per cent less rainfall than average this year (1974-75) in Nellore district; and

(b) whether it is also a fact that Molagolukulu paddy crop has completely failed in non-delta taluks of Nellore district except under filter points?

Sri P. Narasa Reddy:—(a) No, Sir. The actual rainfall received in Nellore district from 1-1-1974 to 31-12-1974 is 771.8, mm. as against normal of 1012.9 mm which works out to 24% less than normal rainfall

(b) The total area cultivated under paddy in non delta taluks is 2,97,314 acres as against normal of 3,27,119 acres.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :-అధ్యక్షా, నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశంలో డిస్ట్రిక్టు స్టాటిస్టికల్ ఆఫీసరు సంతకంతో పెట్టినటువంటి రిపోర్టులో యావరేజి రెయిన్ ఫాల్‌కన్నా 60% తక్కువగా ఉన్నట్లు చెప్పారు. మంత్రిగారు 24% మాత్రమే లెస్ దాన్ యావరేజి అంటున్నారు. అందులో ఏది కరెక్టు ? డిస్ట్రిక్టు స్టాటిస్టికల్ అఫీసరు కూడా కలెక్టరుగారి ఆధ్వర్యాన పని చేస్తున్నటువంటి వ్యక్తే. కాబట్టి ఈ రెండింటిలో ఏది యదార్థం.

Sri P. Narsa Reddy: – These statistics are given by the District Collector. ఆ స్టాటిస్టికల్ ఆఫీసరు జిల్లా పరిషత్‌కు ఏ ఫిగర్సు ఇచ్చారనే టోగట్టా నా దగ్గర లేదు. I do not know whether they have given about delta or non-delta వారు డెల్టా గురించి అన్నారో నాన్ డెల్టా గురించి అన్నారో నేను చెప్పలేను. There is no report that crops have withered away,

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఇప్పుడు నేను ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాను నా నియోజకవర్గంలో టూపిల్ టాంకు అని ఒకటి ఉంది. దాని క్రింద ఉన్నటువంటి మొలకొలుకుల పైరు అంతా పోయింది. చుక్క నీరు లేదు. నాన్ డెల్టా తాలూకాలో చుక్క నీరు లేకుండా పోయింది. ఇదివరకు కలెక్టరుగారి రిపోర్టు అడిగామని అన్నారు. ఇప్పటివరకు రిపోర్టు రాలేదంటే ఎలాగ? బికి చెప్పిన సమాధానం నాకుఅర్థం కాలేదు. పంటలు ఎక్కడైతే దెబ్బతిన్నాయో అక్కడ ఇప్పటికే రిలీఫ్ మెజర్స్ స్టార్ట్ చేసి ఉండాలి. మళ్లీ సమ్మర్ వస్తున్నది. మంచి నీటి ఇబ్బంది వస్తుంది. క్రాప్ నష్టమైన చోట రిలీఫ్ మెజర్స్ స్టార్ట్ చేస్తారా? దీనికి ఆన్సర్ కనీసం 29 వ తేదినైనా ఇచ్చే ఏర్పాటు చేస్తారా ?

Sri P. Narasa Reddy :—The normal area that ought to have been cultivated..

Mr. Speaker: —You have said 3,27,000.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అసలు పోయింది ఎంతో చెబుతారా ?

Sri P. Narasa Reddy :—So far as non-delta was concerned..the entire district area normallv it would have been 4,91,000. But the actual area cultivated is 4.31,578. Out of this low yields given is about 1,05,228 acres. That has not been effected entirely, but to some extent.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—పూర్తిగా పోయింది ఎంతో చెప్పండి.

*శ్రీ పి. నరసారెడ్డి :—పూర్తిగా అన్నది ఏమీ లేదు. కొద్దిగా ఎఫెక్ట్ అయినది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, మంత్రిగారిదగ్గర ఇన్ఫర్మేషన్ లేదు. టెలిఫోన్ చేసి కలెక్టర్ నుండి రిపోర్ట్ తెప్పించి చెప్పమనండి.

శ్రీ జె. వెంగళరావు :—అప్‌లాండ్‌లో ఎక్కడెక్కడయితే పోయిందో, అక్కడ రిపోర్టు తెప్పించి చూస్తారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—కలెక్టర్ దగ్గరనుండి రిపోర్టు తెప్పిస్తాము, రిలీఫ్ మెజర్స్ ప్రారంభిస్తాము అని చెప్పి 20 రోజులు అయినది.

శ్రీ జె. వెంగళరావు :—ఎక్కడెక్కడ పోయిందో అక్కడ రిలీఫ్ మెజర్స్ చేస్తాము. రిపోర్టు తెప్పించి చేస్తాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఇంతకాలం అయినా కలెక్టర్ రిపోర్టు లేకుండా ఎట్లా ఉన్నది?

Sri A. Sriramulu: —This is a specific question regarding Molakolakulu paddy crop. We don't need a lesson on assessment of seasonal conditions from the honourable Revenue Minister. We need the answer, not the instruction as to how seasonal conditions have been evaluated or assessed. We want to know whether this is a fact that if the Minister is convinced that it is not a fact. If so, the

may say that it is not a fact and Molagolakulu crop is quite alright. Or, if the Minister does not have the information, let him plead his inability to answer. There must be a way out. This is how we are being treated here.

Mr. Speaker:—That is why I have pointed out that the answer is not satisfactory.

Sri A. Sriramulu:—Mere pointing out is not going to work with our Ministers Something else more serious, you may have to contemplate.

Sri M. Omkar:—It is better to get it postponed.

Sri . P. Narasa Reddy :—My submission is that so far to the extent of Molagolakulu paddy grown, we have to ask the Agriculture Department. So far as the Revenue Department is concerned... ... మొలగొలకుల క్రాప్ కు – ప్రత్యేకంగా ఇన్ ఫర్మేషన్ కావాలంటే తెప్పిస్తాను. పూర్తి పంట పోయింది అన్నది ఏమీలేదు. It has been adversely affected to some extent. I said for the entire District, one lakh acres has been affected. It has not affected completely, but to some extent and also due to unequal rains. That information is here and I have submitted.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— అధ్యక్షా, కలెక్టరు కంట్రోల్ క్రింద డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఎగ్రికల్చర్ ఉన్నాడు. ప్రతి సమితి ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఉన్నా. అటువంటప్పుడు కలెక్టరుకు మొలగొలకులు క్రాప్ ఎంత దెబ్బతిన్నదో ఆ రిపోర్టు రాలేదా? కలెక్టర్ దగ్గర యిన్ ఫర్మేషన్ లేకుండా ఎట్లా పోయింది?

* శ్రీ పి. నరసారెడ్డి :— సీ జనల్ కండిషన్ గురించి—

We are expecting a report. We have deputed a Board Member to go into those matters.

Mr. Speaker:—The answer is not satisfactory and direct to the question.

Sri A. Sreeramulu:—Sir, Is this observation going to remedy the situation? Let the Minister give an assurance that he will abide by the observation of the Chair. This has become a chronic habit for our Ministers in this House not to answer questions and give lessons on those subjects. We are not school boys here to learn some lessons from the Ministers.

Mr. Speaker:—It is some mistake, I think.

Sri A. Sriramulu :—Incommplete sentences. It is not befitting the dignity of the House.

శ్రీ ఎమ్. ఓమ్కార్:— యిప్పటికైనా సమాచారము తెప్పించే ఏర్పాటు చేస్తారా?

Mr. Speaker:—He will collect.

శ్రీ జె. వెంగళరావు:—సరైన ఇన్‌ఫర్మేషన్ తెప్పించి చెబుతాము అన్నారు కదా.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, అప్ లాండ్ తాలూకాలలో వర్షపాతం తగ్గిందా అంటే—యావరేజ్ రెయిన్ ఫాల్ కంటె తగ్గలేదు అన్నారు. యావరేజ్ రెయిన్ ఫాల్ పడటంకాదు. వర్షం ఎపుడు పడింది, వర్షం యూనిఫారమ్‌గా పడిందా, పంట కాలంలో పడిందా—అన్న లెక్కలు తయారుచేయరు. సీసన్ కమెన్స్ అయినపుడు వర్షం పడాలి, యూనిఫారమ్‌గా పడాలి ఆ ప్రకారంగా పంట పండటానికి తగిన వర్షం పడిందా, లేదా అన్నది చూడాలి గాని—యావరేజ్ ఫాల్ కంటె తక్కువ లేదని అంటే—దానినిబట్టి పంట ఎంత పోయిందో ఎట్లా చెప్పగలము ? సీజనల్ కండిషన్ ప్రకారం యూనిఫారమ్‌గా రెయిన్ ఫాల్ పడిందా అన్నది చూడాలి. యావరేజ్ రెయిన్ ఫాల్ పడింది కాబట్టి పంటలు పండాయి అని గ్రుడ్డిగా అభిప్రాయానికి రావటం సరైనది కాదు. దానిని గురించి ఏమి చెబుతారు ?

శ్రీ పి. నరసారెడ్డి :—రెయిన్ గేజెస్ ఎక్కువ చోట్ల పెడుతున్నాము. To have better assessment of the rainfall రెయిన్ గేజ్ ఒకటేచోట ఉండేది. That is why we are unable to get better information. So we are having more gauges to have correct assessment.

LOANS SANCTIONED TO IRRIGATED COTTON GROWERS CO-OP. SOCIETY. PAMARRU

436—

*6197—(V) Q.—Sarvasri A. Sreeramulu, Nissankararao Venkatratnam (Guntur-II) :—Will the Minister for Co-operation be pleased to state:

(a) the total amount of loans granted to the Irrigated Cotton Growers Co-op. Society, Pamarru by the Krishna Co-operative Central Bank, Machilipatnam during the year 1974;

(b) whether the said society is financially sound to become eligible for these loans;

(c) whether any instalments of loan are overdue;

(d) whether there is any proposal to grant further advance of Rs. 10 lakhs; and

(e) if so, whether this is permissible?

The Minister for Co-operation, (Sri Battina Subba Rao):—(a) Rs. 77,10,000/-

(b) Yes, Sir.

(c) No, Sir.

(d) No, Sir.

(e) Does not arise.

శ్రీ ఎ. శ్రీరాములు :—అధ్యక్షా, ఈ పామర్రు ఇరిగేటెడ్ కాటన్ గ్రోయర్స్ కోపరేటివ్ సొసైటీ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారికి 5 లక్షలు లంచం ఇచ్చినమాట మీ దృష్టికి వచ్చిందా ? అది ఎ. సి. బి. కేసు పెట్టిందని తెలుస్తున్నది. ఇట్లా లంచం ఇవ్వటం వల్లనే ఆ సొసైటీ బాంక్‌రప్టు అయ్యే పరిస్థితి వస్తున్నదని తెలుస్తున్నది. అది ఎంతవరకు నిజం ? అది గవర్నమెంట్ దృష్టికి రాలేదా ?

శ్రీ జె. వెంగళరావు :—అది ప్రశ్నలో ఎట్లా తెలుస్తుంది ?

శ్రీ ఎ. శ్రీరాములు :—అది ప్రశ్నద్వారా తెలియదు. అయితే ఇది ప్రశ్నలో అంతర్భాగంగా ఇమిడి ఉన్నదని నా అభిప్రాయము. ఈ సొసైటీకి నష్టం రావటానికి ఒక కారణం 5 లక్షల రూ. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారికి లంచం ఇవ్వటము అది డిటెక్టు అయినది. ట్రాప్ చేసి పట్టుకొన్నారు. గవర్నమెంట్‌యే క్రయిమ్‌బ్రాంచ్ చేత ట్రాప్ చేయించారు.

శ్రీ జె. వెంగళరావు :—ఇప్పుడు మీరు చెప్పారు. కాబట్టి-అది ఎంక్వయిరీచేసి ఇన్‌ఫర్మేషన్ తెప్పిస్తాము.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—అధ్యక్షా, నేను కూడ ఈ ప్రశ్న పంపించాను. ఈ రెండూ క్లబ్ చేశారు. కలెక్టివ్ ఫార్మర్స్ సొసైటీ గురించి కూడా నా క్వశ్చన్‌లో ఉంది. ఇందులో ఇరిగేటెడ్ కాటన్ గ్రోయర్స్ కోపరేటివ్ సొసైటీ గురించియే ఉంది. ఈ కాటన్ గ్రోయర్స్ సొసైటీకి మీరు ఇచ్చింది 77 లక్షలు అని అంటున్నారు. ఇది హైపొథికేషన్‌మీద ఇచ్చేటటువంటి లోన్. జనవరిలో ఉన్న లెక్కల ప్రకారం చూస్తే ఈ కాటన్ స్టాక్ 9న్నర లక్షలు మాత్రమే ఉంది. తతిమ్మాదంతా అవుట్ స్టాండింగ్ బేలన్స్ 98 లక్షలు ; ఈ కాటన్ గ్రోయర్స్ దానికి ఉన్నటువంటిది. ఇది హైపొథికేషన్ లేకుండా గవర్నమెంట్ ఎట్లా ఇచ్చింది ? ఈ నష్టాన్ని ఎట్లా పూడ్చు కోటానికి ప్రయత్నం చేస్తున్నది ?

శ్రీ బి. సుబ్బారావు :—వారికి కేష్ క్రెడిట్ ఇచ్చేటపుడు వారికి అంత కిమ్మతు అయిన హామీ ఉన్నది. తర్వాత—ధరలు పడిపోయిన తర్వాత వారు అమ్మటం వల్ల ఇపుడు నష్టంలో ఉందిగాని—వారికి కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఇచ్చేటపుడు సరైన హామీ తీసుకొని యిచ్చారు. యిప్పటికి దానికి హామీ ఉన్నది, సెక్యూరిటీ ఉన్నది. ఇపుడు వారు సెంట్రల్ బ్యాంకుకు చాలా మొత్తం తీర్చేశారు. 77 లక్షలలో ఇపుడు 35 లక్షలు మాత్రమే సెంట్రల్ బ్యాంకుకు బాకీ ఉన్నది.

శ్రీ ఎన్. వెంకటరత్నం:—ఈ కలెక్టివ్ ఫార్మర్స్ సొసైటీకి 6 లక్షలు లోన్ ఇచ్చారు. ఆ 6 లక్షలు ఇప్పటికి వడ్డీతో సహా 8 లక్షలు అయినది. ఈ 8 లక్షలలో ఒక రూపాయికూడ వసూలు చేయలేదు. పైగా ఇపుడు 10 లక్షలు మళ్ళీ ఇవ్వబోతున్నారు. ఇదివరకు షార్టు టరమ్ లోన్ అయితే దానిని లాంగ్ టరమ్ లోన్ చేశారు. దానికి వెనక పాలిటిక్స్ ఉండి ప్లే చేస్తున్నాయి. ఇంత నష్టంమీద దీనికి ఎందుకు బాకీ ఇస్తున్నారు ?

శ్రీ బి. సుబ్బారావు :—అది ఏ సొసైటీ ? ఇది కాటన్ గ్రోయర్స్ సొసైటీకి సంబంధించిన ప్రశ్న.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—ప్రశ్నలో Collective Farmers Society అది కూడ ఉంది. నేను రెండూ కలిపి పంపించాను. అది ఎలా చేసినట్లు వచ్చింది.

Mr. Speaker :—I don't know. If he has information he will answer.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—నేను స్పెసిఫిక్‌గా క్వశ్చన్ వేస్తే–ఇందులో ఇన్‌క్లూడ్ చేయకుండా పోవటం అంటే–ఇది హైలీ ఇరెగ్యులర్. నా పేరు ఇందులో ఉంటే–నా క్వశ్చన్స్ అన్నీ ఉంటాయి అనుకొంటాను. నేను క్వశ్చన్ పంపించినాక ఏలా చేసినట్లువచ్చినది. రెండు క్లబ్ చేసినట్లుగా వచ్చినది.

శ్రీ బి. సుబ్బారావు :—రెండు కలిపి కాటన్ గ్రోయర్స్ కో–ఆపరేటివ్ సొసైటీ గురించి. యిద్దరి పేర్లు ఉన్నాయి.

Mr. Speaker :—That has been sent to the Minister. It does not include what you have put in the question. Your name has been added to this.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—నేను స్పెసిఫిక్‌గా క్వశ్చన్ వేస్తే అందులో యిన్‌క్లూడ్ చేసి క్వశ్చన్ పంపించలేదంటే చాలా హైలీ యిరెగ్యులర్. నా పేరు అందులో ఉంటే నా క్వశ్చన్స్ అన్నీ వస్తాయి అనుకొంటానుగాని ఎవరి క్వశ్చనో వచ్చినది, నా పేరుఉంటుందని నేను ఎట్లా ఊహిస్తాను.

Mr. Speaker :—I will examine that matter.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—ఇన్‌ఫర్మేషన్‌లేదు అంటున్నారు కాబట్టి యింకో ప్రశ్న వేస్తాను. మంత్రిగారు సమాధానం చెప్పడంలో అర్థం చేసుకొని చెప్పలేదు. వీరికి యిచ్చినది కాటన్ కొనే నిమిత్తం అది హైపాతికేట్ మీద యిచ్చిన లోన్. రు. 70 లక్షలు యిచ్చారు. రు. 77 లక్షలు ఖరీదు చేసే స్టాకు చూసుకుని ఇచ్చారు. జనవరి నాటికి వున్న స్టాకు విలువ రు. 9½ లక్షలు మాత్రమే. రెగ్యులర్ స్టేట్‌మెంట్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ యిండియా వారికి పంపించాలి. స్టేట్‌మెంట్స్ పంపించడం లేదని వారి దగ్గర నుంచి కంప్లయింట్ యున్నది. తదుపరి అంతా నష్టం క్రింద లెక్క. రికవరి చేద్దామన్నా కూడ, సొసైటి బిల్డింగ్ మొత్తం కలిసినా కూడ నాలుగు లక్షల కంటే ఎక్కువ ఖరీదు చేయదు. ఏ రకంగా రాబట్టుకుందామని ఈ బ్యాంక్ అనుకుంటున్నది. ఇందులో చాల ఫ్రాడ్ జరుగుతున్నది. ఇవన్ని యిట్లా ఉండగా రు. 10 లక్షలకు వారు అప్లయి చేశారు. విజయవాడ బ్యాంక్ వారు రిఫ్యూజ్ చేశారు. బందరు బ్యాంక్‌వారు రూ. 10 లక్షలు యిస్తామని రెడిగా ఉన్నారు. ఇప్పుడు వారు చెప్పిన లెక్కల ప్రకారం రూ. 50 లక్షలు ఉన్నట్లుగా తెలుస్తున్నది. ఇంకా రూ. 10 లక్షలు యివ్వడానికి సిద్ధంగా యున్నారు. ఈ అఫెయిర్స్ అన్నీ విచారిస్తారా?

శ్రీ బి. సుబ్బారావు :—బ్యాంక్‌వారు హామీ యిచ్చేటప్పుడు సరైన హామి యున్నది. ఇవ్వడం జరిగింది తరువాత రేట్స్ అన్నీ పడిపోయినాయి, పడిపోవడంతో నష్టం వచ్చినమాట వాస్తవం. రూ 33 లక్షలు బ్యాంక్స్‌కు యివ్వ

వలసి యున్నది. దాని రికవరి గురించి రిజిష్ట్రారుకు వ్రాసి యిమీడియేట్‌గా దానిమీద సుకోవలసిన యాక్షన్ తీసుకోమని మనవి చేస్తున్నాను. advanced to raise a rop or on hypothecation of goods.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— హైపాతికేట్ ఆఫ్ గుడ్స్‌కు చేసిన లోన్స్ అది.

శ్రీ బి. సుబ్బారావు :— అది చూస్తాము.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— ఇటువంటివి చాల ఉన్నాయి బ్యాంక్ మీద. 1960 సంవత్సరం నుంచి యిది చేస్తున్నటువంటి రిజర్వ్ ఆరు నెలలలో ఈ మేనేజిమెంట్ వచ్చిన తరువాత మొత్తం రిజర్వ్స్ డ్వైండిల్ అయిపోయినాయి. అది కూడ ఫాక్టు. మంత్రిగారికి తెలుసో, తెలియదో, తెలియకపోతే విచారణ చేస్తారా ? రిజర్వ్స్ కంప్లీట్‌గా అయిపోయినాయి.

శ్రీ బి. సుబ్బారావు :— గౌరవసభ్యులు చెప్పిన విషయాలన్నీ ఎగ్జామిన్ చేసి చేయవలసిన యాక్షన్ తీసుకుంటాను.

శ్రీ వంక సత్యనారాయణ :— లక్షల రూపాయలు దుర్వినియోగం అయినట్లు లక్షల రూపాయలు లంచం యిచ్చినట్లు చెప్పారు. ట్రాప్ కూడ వేశారని. అందుచేత ఈ సొసైటి విషయంలో మామూలు ఎంక్వయిరీ కాకుండా డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ అక్కడ ఏమి జరుగుతున్నదో, మన డబ్బు లక్షల లక్షల రూపాయలు ఎవరు మింగేస్తున్నారో, ఎవరు కారకులో పట్టుకోవటం కోసం సిన్సియర్ ఆఫీసరును వేసి ఎంక్వయిరి చేయిస్తారా ?

శ్రీ బి. సుబ్బారావు:— వేస్తాము.

శ్రీ ఎన్ వెంకటరత్నం :— రెండు సొసైటీలు కలిసి దాదాపు రు. 60 లక్షలు. మంత్రిగారు చాల సులభంగా సమాధానం చెపుతున్నారు. డిపార్టుమెంటల్ ఎంక్వయిరి కాకుండా ప్రాపర్ ఎంక్వయిరి వేసి సభకు చెపుతారా ?

శ్రీ బి. సుబ్బారావు :— థరో ఎంక్వయిరీ చేయిస్తాను.

శ్రీ సి. హెచ్. కొశయ్య :- ఇటువంటి సొసైటీలు యింకా ఏమైనా ఉన్నాయా ? ఇంకా ఏమైనా లోన్స్ యిచ్చారా? ఆ సొసైటీలలో కూడ యివే పరిస్థితులు ఉన్నాయా ? ఎ. సి బి వారు ట్రాప్ చేసిన విషయం మంత్రిగారికి తెలిసి ఉండదు. ముఖ్యమంత్రి గారికి జ్ఞాపకం ఉండవచ్చు వారికి జనరల్ యిన్‌ఫర్మేషన్ తెలిసి ఉంటుంది. తెలిసి ఉన్నట్లయితే చెపితే బాగా ఉంటుంది.

శ్రీ జె. వెంగళరావు :— నా దృష్టి కాగితం వస్తే చూడకుండా చెపుతాను. కాని నా దృష్టికి రాలేదు.

NEW AGRICULTURAL SERVICE CONNECTIONS TO THE ELECTRIFIED VILLEGES BY ELECTRICITY BOARD

537—

*5663-Q—Sri Nallapareddi Sreenivasulreddi:—Will the Minister for Power be pleased to state;

(a) whether it is a fact that the Electricity Board has decided to give new Agricultural Service conections without asking for voluntary loan contributions in the already electrified villages;

(b) if so, the date fiom which this decis on will be implemented?

The Minister for Power (Sri G.Raja Ram) (a) & (b);—Yes, Sir. In respect of agricultural connections, the Andhra Pradesh state Electricity Board decided that services should be raleased without collecting any Voluntary Loan Contribution where the service involves erection of not more than two poles. If the extension involves more than two poles the balance cost excluding the cost of 2 poles extension should be collected as Voluntary Loan Contribution subject to a minimum of Rs. 500 The decision is being implemented with effect from 7th June 1974. However, payment of Voluntary Loan Contribution is being insisted even in respect of agricultural services involving erection of two poles wherever the budget provisions are already exhausted and wherever the works cannot be accommodated within the available provisions of the piogramme.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—1974 జూన్‌లో ఉత్తరువులు జారీ చేశారు. నెల రోజుల లోపలే బడ్జెట్ ప్రొవిజన్ అయిపోయింది. సింగిల్ పోల్ కనెక్షన్ కూడ వలంటరి లోన్ కంట్రిబ్యూషన్ కట్టనిదే యివ్వడం లేదు ఇది వారి నోటీసుకు వచ్చినదా ? దీనికి రెమిడి చేయడానికి ఏమి మార్గాలు అన్వేషిస్తున్నారు ?

శ్రీ జి. రాజారామ్ :—రెండు పోల్స్ వరకు వలంటరి లోన్ కంట్రిబ్యూషన్ లేకుండా యివ్వడానికి ఉత్తరువులు యివ్వడం జరిగింది. Out of 8,000 agricultural services programme for 74-75, 4,000 services have been given without insisting on any voluntary contribution. Agricultural services more than two polls (Where only the balance cost was collected) are 233 services. Community wells where voluntary contribution has not been insisted are 28. Now the position is, whatever amount has been released under normal Plan (Rs. 450 lakhs) has been exhausted. Wherever the consumer wants immediate connection we are insisting, because there is no other go.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—10 సింగిల్ పోల్స్ ఉంటాయి. 10 మంది కలిసి అప్లయి చేసుకుంటారు. 10 సర్వీస్ కనెక్షన్స్‌కు, అది సింగిల్ కనెక్షన్ క్రింద ట్రీట్ చేయకుండా యివ్వడానికి నిరాకరిస్తున్నారు. ఇండివిడ్యుయల్ కనెక్షన్స్‌కు అప్లయి చేసుకున్నాకూడ ట్రాన్స్‌ఫారమర్స్ ఓవర్‌లోడ్ అయిపోయినాయి, అందువల్ల వలంటరి లోన్ కంట్రిబ్యుషన్ కట్టినా కూడ యివ్వడానికి లేదని చెపుతున్నారు. దీనిని ఏ విధంగా దారికి తీసుకురావాలి ? రెండు మూడు ఎకరాలు ఉన్న రైతు 3 హార్స్ పవర్, 5 హార్స్ పవర్ మోటార్ పెట్టుకోవాలంటే, వలంటరి లోన్ కంట్రిబ్యూషన్ కట్టి, షెడ్ కట్టుకొని, ఫిల్టర్ పాయింట్ వేసుకొని చేసుకోగలిగిన శక్తిలో ఉంటారా ? ఏమి మార్గాలు అన్వేషిస్తున్నారు ? త్వరలో నిర్ణయానికి వస్తారా ? 8-50 a. m.

శ్రీ జి. రాజారామ్ :—ఎక్కడైనా 10 మంది రైతులు, 10 బావులకు అప్లికేషన్ పెట్టుకొన్నట్లయితే టోటల్ ఎస్టిమేట్ చేయడం జరుగుతుంది. రెండు

పోల్స్‌కు ఎంత అవుతుందో ఎక్స్‌క్లూడ్ చేసి మిగిలినది వారందరితో కలెక్టు చేయడం జరుగుతుంది. కాని ప్రతివారితో కలెక్టు చేయడం జరగదు.

శ్రీ పి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—అగ్రికల్చరల్ కనెక్షన్స్‌కు క్రొత్తగా కెపాసిటర్స్ పెట్టమని పెట్టకపోతే డిస్‌కనెక్టు చేస్తామని పంపించారా? కెపాసిటర్స్ పెట్టడం వల్ల రూ. 4,00 500 అదనంగా అవుతాయి. ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ఎలక్ట్రిసిటి బోర్డు పెడితే తక్కువ ఖర్చులో అవుతుంది వారు ఎందుకు పెట్టరు?

శ్రీ జి. రాజారామ్ :—పవర్ షార్టేజ్ వల్ల లోడ్ షెడ్డింగ్ జరుగుతున్నది. వోల్టేజ్ లేకుండా పోతున్నది.

Sri G. Rajaram:—We have advised the consumers to use capacitors I have made it. That is not compulsory, it is voluntary

శ్రీ వి. శ్రీకృష్ణ:— కాదు. నవంబరు 15 లోపల కట్టకపోతే డిస్ కనెక్టు చేస్తామని నోటీసు యిచ్చారు. అది వలంటరి అవుతుందా? ప్రతి రైతు అక్కడ పెట్టుకోవడం కంటె ఎలక్ట్రిసిటి బోర్డే ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నచోట పెడితే తక్కువ ఖర్చులో అవుతుందని చెప్తున్నారు.

శ్రీ జి. రాజారామ్:— యిది నా దృష్టికి తేవడము జరిగింది. తెచ్చిన తర్వాతనే we have advised the Board not to make it as a compulsory one, but it should be at the discretion.

Sri A. Sriramulu:—The Minister says it is voluntary and not compulsory. Here is a notice, I shall read this notice.

Sri G. Rajaram;—I have already said. This has been brought to my notice, after that I have instructed the Board.

Sri A. Sriramulu:—The notice is very clear.

Sri G, Rajaram:—That is going to be withdrawn.

Sri V. Srikrishna:—After putting the question he said that he has already given instructions.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ప్రతి రైతు పెట్టుకుంటే ఎక్కువ ఖర్చు అవుతుంది. అనవసరంగా రైతుల మీద పడుతుంది. ట్రాన్స్‌ఫార్మర్‌దగ్గర ఎలక్ట్రిసిటి బోర్డే పెడితే తక్కువ ఖర్చుతో అవుతుంది. అందరికి కలిపి ఒకే చోట పెడితే ఉపయోగపడుతుందనేది సజెషన్ యున్నది. అది పరిశీలిస్తారా?

శ్రీ జి. రాజారాం :—సిస్టమ్ ఇంప్రూవ్‌మెంట్ కొరకు రాష్ట్ర విద్యుత్ సంస్థ ప్రయత్నంచేస్తున్నది. ఎక్కడెక్కడయితే 132 కె. విలైన్, 220 కె. వి. లైన్ కావాలో, సబ్-స్టేషన్ కావాలో రాష్ట్ర విద్యుత్ సంస్థ చేస్తున్నది. అందువలన, యీ విషయంలో బోర్డును ఇన్‌స్ట్రక్టు చేయడం జరిగింది ఎన్‌సిస్టు చెయ్యవద్దని, వలంటరీగా వుండేటట్లుగా చెయ్యమని.

శ్రీ పి. సాంబశివరాజు (గజపతినగరం) :—నెల్లిమర్లలోగాని, విజయనగరం, భీమునిపట్నం యీ ప్రాంతాలలో వలంటరీగా ట్రీట్ చెయ్యకపోగా డిస్కనెక్టు చేస్తున్నారు. ఆ విషయమై మంత్రిగారు ఏమి చెబుతారు?

శ్రీ జి రాజారాం :—స్పెసిఫిక్ ఇన్‌స్టెన్స్ కావాలి. ఈ విషయమై యస్. ఇన్ అందరికి సర్క్యులర్స్ పంపించడం జరిగింది సమాచారమంతా లభించిన తరువాత బోర్డు నిర్ణయం తీసుకుంటుంది.

శ్రీ యం. ఓంకార్ :—వలంటరిగా అనేది ఓరల్‌గా చెప్పార్గా, లేక ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారా? సాధారణంగా ఇవి కట్టినవారికి మాత్రమే యివ్వబడుతున్నాయని మా దృష్టికి వచ్చింది దీనిని గురించి మంత్రిగారు చెబుతారా?

శ్రీ జి. రాజారాం :—వారు స్పెసిఫిక్‌గా చెబితే ఎంక్వయిరీ చేయిస్తాం, చర్యలు తీసుకుంటాము.

శ్రీ యం. ఓంకార్ :—ఇన్‌స్ట్రక్షన్స్ ఓరల్‌గా యిచ్చారా, లేక రిటెన్‌గా ఇచ్చారా?

శ్రీ జి రాజారాం :—రిటెన్‌గానే వున్నాయి.

శ్రీ జి. సోమశేఖర్ (హిందూపురం) :—హిందూపూర్ తాలూకా వీరాపురం గురించి పోయినసారి అసెంబ్లీలో చెప్పాను. బోర్డు చైర్మన్‌గారికి కూడా విన్నవించుకున్నాం, ఇంతవరకు అక్కడ కనెక్షన్ యివ్వలేదు. పంప్ సెట్స్ తెచ్చుకుని రెండు సంవత్సరాలనుంచి ఎదురుచూస్తున్నారు. దానిగురించి మంత్రిగారేమైనా చెబుతారా?

శ్రీ జి. రాజారాం :—నేనది ఎంక్వయిరీ చేస్తాను.

ఒక గౌరవ సభ్యుడు :—ఇటీవల మంత్రిగారు కౌన్సిల్‌లో ఆన్సర్ ఇచ్చేటప్పుడు యీ కొత్తగూడెం పవర్ హౌస్ కమిషన్ అయినదని చెప్పారు మళ్లీ ఇప్పుడు ఔట్ ఆఫ్ ఆర్డర్ అయినట్లుగా తెలుస్తున్నది నిజమేనా?

శ్రీ జి. రాజారాం :—ఇంతవరకు ఔట్ ఆఫ్ ఆర్డర్ కాలేదు

శ్రీ డి. వెంకటేశం :—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. మంత్రిగారు ఇది ఒక ప్రక్కన వలంటరీ అని చెబుతున్నారు కాని, అక్కడవారు బలవంతంగా వసూలు చేస్తున్నారు. కట్టకపోతే లేదు అంటున్నారు.....

మిస్టర్ స్పీకర్ :—ఇందులో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమీ లేదు.

శ్రీ ఎన్. వెంకటయ్య (కొడంగల్) :—ఈ కెపాసిటర్స్‌కు సంబంధించి బోర్డు నిర్ణయంవుంది. ఇదివరకు బోర్డువారే కలెక్టుచేసి పెట్టేవారు. ఇప్పుడు డబ్బు కలెక్టు చేస్తున్నారు. కెపాసిటర్స్ కన్‌స్యూమర్స్‌నే కొనుక్కోమంటున్నారు. అట్లా గాకుండా, ఇదివరకు వున్న ప్రాక్టీసునే ఇంప్లిమెంట్ చేస్తారా? తరువాత, యీ వలంటరీ లోన్ కంట్రిబ్యూషన్ త్రూ డిమాండ్ డ్రాఫ్ట్ కలెక్టు చేస్తున్నారు. ఆ డేట్ తరువాత తీసుకున్నదానిని రిఫండ్ చేస్తారా? అలాగే కన్‌స్యూమర్‌నే కెపాసిటర్స్

తెచ్చుకోమనే ఇన్‌సిస్ట్ చేస్తున్నదానిని విత్‌డ్రా చేసుకుని బోర్డువారి ఏర్పాటుచేస్తారా? ఇప్పుడు యీ వలంటరీ లోన్ కంట్రిబ్యూషన్ విషయంలో-రెండు హాల్ప్ వరకు వుంటే. మేము యీ విరాళం డబ్బు తీసుకోమని చెబుతున్నారు. జూన్ 74న బోర్డు నిర్ణయం తీసుకున్నది అన్నారు. ఈ విరాళం డబ్బు త్రూ డిమాండ్ డ్రాఫ్టు వసూలు చేస్తున్నారు. ఆ డబ్బు ఇప్పుడు రిఫండ్‌చేస్తారా ?

శ్రీ జి. రాజారాం :—రెండు పోల్స్ వరకు వలంటరీ లోన్ కంట్రిబ్యూషన్ వెయిన్‌చేసినది; ఫండ్స్ ఎగ్జాస్టు అయిన తరువాత పెమెంటుకు ఇన్‌సిస్టు చేయడం జరుగుతున్నది. అందువల్ల, వున్నంతవరకు, యిచ్చివేయడం అయిపోయి వుంటుంది. తక్కినవారు కావాలంటే యిచ్చుకోవలసి ఉంటుంది. తరువాత, మీరు ఎక్కువ చార్జ్ చేస్తున్నారని కెపాసిటర్స్ విషయంలో కంప్లెయింట్స్ వచ్చాయి. మాకు తక్కువకు దొరుకుతున్నవని చెప్పారు. అందువలన, స్పెసిఫికేషన్స్ పెట్టి, మీరు కనుక కొనుక్కుని తెచ్చుకుంటే మాకు అభ్యంతరం లేదని చెప్పడంజరిగింది. కావి, కన్‌స్యూమర్ కంపల్సరీగా కెపాసిటర్స్ వాడాలని బోర్డు నిర్ణయం తీసుకుంది. కాని, దానిపై చాలా మంది రిప్రజెంట్, కన్‌స్యూమర్ డిస్క్రిషన్‌కు వదలమని చేసినప్పుడు, దానిపై ఇన్‌సిస్టు చేయవద్దని, నేను డైరెక్టు చేయడం జరిగింది.

## TAKING OVER OF MINOR IRRIGATION SOURCES UNDER DEPARTMENTAL CONTROL

439—

*5881-Q.—Sri M. Nagi Reddy:—Will the Minister for Minor Irrigation be pleased to state:

(a) whether the Government propose to take-over minor Irrigation sources like tanks having an ayacut of 100 acres and above under Departmental Control ; and

(b) if so, when?

The Minister for Minor Irrigation (Sri A. Venkat Reddy):—The proposal to take over the maintenance of Minor Irrigation sources like tanks having an ayacut of above 100 acres and upto 200 acres in the Andhra area by Public Works Department is under the consideration of the Government, with a view to evolving a uniform proceedure both in Telangana and Andhra Regions.

(b) A dacision will be taken after examining all aspects of the proposal.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఈ ప్రపోజల్ కన్సిడరేషన్‌లో వున్నది అంటున్నారు. యూనిఫారమ్‌గా రెండు ప్రాంతాలలోను అమలు జరపడానికి ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారు? టైము లిమిట్ పెట్టి దీనిపై ఒక నిర్ణయం తీసుకుని త్వరగా చేస్తారా ?

శ్రీ ఎ. వెంకటరెడ్డి :— అన్ని యాస్పెక్ట్సు ఎగ్జామిన్ చేసిన తరువాత, త్వరగానే తీర్మానం చేస్తాం.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఇది పాలసీ మాటర్. తెలంగాణాలో 100 ఎకరాలు దాటితే ఆ యిరిగేషను సోర్సును పి. డబ్ల్యు వారు మెయిన్టెయిన్ చేస్తారు ఆంధ్ర ప్రాంతములో 200 ఎకరాలు దాటితేనే పి.డబ్ల్యు. వారు తీసుకొని మెయిన్టెయిన్ చేస్తారు ఆంధ్రప్రదేశ్ ఏర్పడి 18 సంవత్సరాలైంది ఇంత ఆలస్యం ఎందుకు ? ఈ నెలలోనే డెసిషను తీసుకొని ఆంధ్రప్రాంతంలోకూడా వంద ఎకరాలు పైబడిన వాటిని కూడా పి. డబ్ల్యు. వారు తీసుకొని మెయిన్టెయిన్ చేసేటట్లు ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :— వారు యిప్పుడే చెప్పారు. ఇప్పుడే వాగ్దానం అంటే ఎట్లా ? దీనిని గురించి తప్పకుండా ఆలోచించి తగు చర్య తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :— ఈ చెరువులు చాలా కాలం నుంచి నెగ్లెక్టు చేయబడి వున్నాయి. వంద ఎకరాలు కాదు, శ్రీకాకుళం వంటి వెనుకబడిన జిల్లాలలో 50 ఎకరాలు పైబడిన వాటిని కూడా పి. డబ్ల్యు. వారు తీసుకొని తొందరలో మెయిన్టెయిన్ చేసే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :— శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో జమీందారీ ఏరియాలలో టేకోవర్ చేసిన చెరువుల రిపేర్సుకు జిల్లా పరిషత్తుకు స్పెషల్ గ్రాంట్సు కూడా యివ్వడం జరిగింది. ఆరు సూత్రాల పథకం క్రింద ఎలాటు చేసిన డబ్బు కూడా వీటికి వున్నది. పి. డబ్లు డి. మాత్రమే కాకుండా, మైనరు యిరిగేషనుకు జిల్లా పరిషత్తుల క్రింద యిచ్చిన ఎలాటుమెంటుకూడా వుంది. ఇంకా అవసరమైతే వచ్చే సంవత్సరం కూడా దీనిని దృష్టిలో పెట్టుకొని చేయడం జరుగుతుంది.

శ్రీ ఎస్. వెంకటరావు :— మైనరు యిరిగేషను టాంక్సు యిరిగేషను కార్పొరేషనుకు యిస్తారని వచ్చింది. అది వాస్తవమేనా ?

Sri J. Vengal Rao :—All lift irrigation schemes will be transferred to the irrigation Development Corporation.

## SALE OF ALCOHOL BY THE SARVARAYA SUGAR FACTORY, CHELLUR

440—

*6198-(R) Q.—Sri Nallapareddi Sreenivasul Reddi:—Will the Minister for Excise be pleased to State :

(a) whether it is a fact that the Sarvaraya Sugar Factory at Chellur is selling alcohol and denatured sprit over and above the rates fixed by the Government;

(b) if so, the reasons therefore; and

(c) the action taken by the Government in this regard?

Sri V. Purushotham Reddy :—(a) Yes, Sir,

(b) Owing to high cost of production.

(c) The explanation of the distillery is under examination of the Board of Revenue (Excise).

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే ఎక్కువ ధరకు వారు అమ్ముతున్నట్లు మంత్రిగారు కూడా ఒప్పుకొన్నారు దానికి కారణం ప్రొడక్షను ఖర్చు పెరిగాయంటున్నారు. అవసరమైతే ప్రభుత్వమే ధర పెంచాలి కాని ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే ఎక్కువ ధరపెట్టి వారు అమ్ముతుంటే ప్రభుత్వము ఎట్లా ఊరుకున్నది ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :— ఇది కేంద్ర ప్రభుత్వంవారు పెంచాలి. వారికి కూడా పెంచే ఉద్దేశమున్నది. పెంచడానికి ఆలోచిస్తున్నది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ప్రభుత్వమే రేటు పెంచేవరకూ వారిని ఎక్కువ రేటును అమ్ముకోడానికి ఎలా చేయడానికి లేదు కదా. ఎక్కువకు యిప్పుడు అమ్మితే బ్లాకు మార్కెటు చేసినట్లు కదా. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ ధరకు వారిప్పుడు అమ్ముతున్నారు కదా ?

శ్రీ వి పురుషోత్తమరెడ్డి :— వారేకాదు, అందరూ అమ్ముతున్నారు. దాని రేటు, మిగతా ఛార్జెస్ కూడా వేసుకొని ఎక్కువకు అమ్ముతున్నారు.

శ్రీ వంకా సత్యనారాయణ : — ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే ప్రయివేటు యజమానులు ప్రొడక్షను ఖర్చులు పెరిగాయనే పేరుతో ఎక్కువ ధర నిర్ణయించుకొని అమ్ముకుంటున్నారని మంత్రిగారు స్టేటుమెంటు యిస్తే వారిని సూపర్ గవర్నమెంటుగా చేసినట్లవుతుంది. అయితే, ప్రభుత్వానికి ప్రయివేటు షుగర్ ఫ్యాక్టరీల యజమానుల మీద గ్రిప్ లేదా ? వారు ప్రభుత్వ డైరెక్షనును బ్రేక్ చేసి ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారు వారు చెప్పిన కారణాన్ని మంత్రిగారు యిక్కడ వల్లిస్తున్నారు. కానీ అది కరెక్టు కాదు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే వారు ఎక్కువ ధరకు అమ్ముతున్నప్పుడు వారిమీద క్రిమినలు చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం పూనుకొంటుందా ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :— 74 వ సం.లో యీ కంప్లయింటు వచ్చింది. 40 పైసలు నిర్ణయించిన దరగా వున్నది. తరువాత, క్లీనింగు, ఫిల్లింగు, హోల్డరింగు, హాండ్లింగు చార్జీలు—వీటిక్రింద ఎక్స్ట్రా చార్జి చేసున్నమాట వాస్తవం. అది కూడా ఎక్కువ అనే మా ఉద్దేశం? మొన్న ఒక సమావేశం జరిగింది, నేను కూడా పాల్గొని సెంట్రలు మంత్రిగారిని కోరడం జరిగింది. వాస్తవానికి దూరంగా వుంది కాబట్టి రేటు పెంచమని చెప్పాము. ఆ ఎసోసియేషను వారు కూడా కోరారు. ఇది కేంద్ర ప్రభుత్వ దృష్టిలో వున్నది, త్వరలోనే నిర్ణయం చేయడం జరుగుతుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరకూ, వీరు అమ్ముతున్న ధరకూ ఎంత తేడా వున్నది ? ఈ చెరకు ఫ్యాక్టరీ మానేజింగు డైరెక్టరు ఎవరు ? డైరెక్టర్సు ఎవరు ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :— ఆ పేర్లు నా దగ్గర లేవు కానీ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర 35 నుంచి 40 పైసల వరకూ వున్నది. వీరు 1.16 రు. లకు అమ్ముతున్నారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— మూడింతలు అదనంగా అమ్ముతుంటే వారికి కోట్ల కొలదీ రూపాయల లాభాలు వస్తున్నాయి కదా. ప్రభుత్వం అనుమతి

లేకుండా 40 పైసలది 120 పైసలకు అమ్ముతుంటే ప్రభుత్వం ఎట్లా ఊరుకున్నది?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :—ఇది ఒక్కటే కాదు. క్లీనింగ్, ఫిల్లింగు, షోల్డరింగు, హాండ్లింగు ఛార్జెస్ కలిపి యిది వున్నది, అయినా కొంత ఎక్కువ వున్నదనే అభిప్రాయం మాకు కూడా ఉన్నది. దానిని గురించి ఏమి చేయాలో ఆలోచిస్తున్నాము.

శ్రీ ఎం. ఓంకార్ :—కేంద్ర ప్రభుత్వం 35-40 పైసల ధర నిర్ణయించి నప్పుడు యిప్పుడు వారు చెప్పే ఛార్జిలు యింక్లూడ్ చేయలేదా ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :—చేయలేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—116 పైసలకు అమ్ముతున్నారంటున్నారు. ఇది చాలా ఎక్కువ. ఇంత ధైర్యం, దమ్ములు కలిగి, ప్రభుత్వాన్ని కూడా తప్పించుకోగలిగిన ఆ ప్రొప్రైటరుల పేర్లు చెబుతారా ?

శ్రీ వి పురుషోత్తమరెడ్డి : —పేర్లు నా దగ్గర లేవు. సర్వారాయ షుగర్స్ లిమిటెడ్, నెల్లూరు మానేజింగు డైరెక్టరు పేరు తెలియదు. మిగతా ఫ్యాక్టరీలవారు కూడా ఎక్కువగా అమ్ముతున్నారు.

శ్రీ సి హెచ్. కాశయ్య :—ఈ ఒక్క ఫ్యాక్టరీయే కాదు. యితర ఫ్యాక్టరీల వారు కూడా ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. ఆ యితర ఫ్యాక్టరీల వారెవరు ? వారు అక్రమంగా చేస్తుంటే చట్టరీత్యా చర్య తీసుకొనే అధికారం ప్రభుత్వానికి లేదా ? రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు యింత హెల్ప్‌లెస్‌నెస్ పరిస్థితిలో వుంది ?

శ్రీ పురుషోత్తమరెడ్డి :—మిగతా ఫ్యాక్టరీలవారు కూడా ఎక్కువకు అమ్ముతున్నారు. అందరికంటే వీరిది ఎక్కువగా వున్నది. మేము పరిశీలిస్తున్నాము, కేంద్ర ప్రభుత్వాన్ని కూడా యీ ధర నిర్ణయించమని కోరినాము. త్వరలోనే చేస్తాము.

శ్రీ వంకా సత్యనారాయణ :—సెంట్రల్ గవర్నమెంటు రేట్సు ఫిక్స్ చేశారు. దానిని వయొలేట్ చేసి ఫ్యాక్టరీ యజమానులు అదనపు రేటుకు అమ్ముతున్నారు. చక్కెర ఫ్యాక్టరీల యజమానులు అంతా కూడా కోట్లకొలది రూపాయలు ఈ విధంగా మింటు చేయడం జరుగుతున్నది. సెంట్రల్ గవర్నమెంటు డైరెక్షనునూ, స్టేట్ గవర్నమెంటునూ కూడా ధిక్కరించే అధికారం వారికి ఎట్లా వచ్చింది ? వారికి లొంగిపోయినట్లుగా మంత్రిగారు సమాధానం చెబుతున్నారు ఎందుకు వారిమీద యాక్షను తీసుకోలేక పోతున్నారు ? Why don't you take action because they have violated the Central Government directions regarding the price.

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి —ఎవరికీ లొంగలేదు. ఎవరిమీదా మాకు కోపం కూడా లేదు మాకు అందరూ సమానమే. ఎక్కువగా అమ్ముతున్నారంటే మిగతా సర్వీస్ ఛార్జెస్ కూడా వేసుకొని అమ్ముతున్నారని మనవిచేశాను. ఎక్కువ ధర నిర్ణయించమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాము. త్వరలో నిర్ణయం తీసుకుంటామని కూడా మనవిచేస్తున్నాను.

Sri Ch. Parasuram Naidu:—Is this price fixed by advisory control. If it is a statutorily fixed price does it not constitute violation of the existing law.

శ్రీ జె. వెంగళరావు :— దీనిని ఎగ్జామిన్ చేసి రూలుకు వ్యతిరేకంగా ఎక్కువ ధరకు అమ్మితే తప్పకుండా చర్య తీసుకుంటాము, ఇండియా ప్రభుత్వం ఫిక్స్ చేసిన ధరకంటె ఎక్కువ ధరకు అమ్మవచ్చునా లేదా అనేది రూల్ పొజిషన్ ఎగ్జామిన్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉంటే వారు ఇర్రెగ్యులర్ గా యాక్టుచేసి ఉంటే చర్య తీసుకుంటాము.

### Dispute between Local Hindus and Muslims of Kandukur Village.

332. 6198-A.—Sri M. Adinarayana Reddy.:—Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that there is a dispute between local Hindus and Muslims of Kandukur village, Kandukur Taluk, Prakasam district in respect of 'Jandah chettu' ;

(b) whether the Government are in receipt of a petition from Dr. Sultan Mohiuddin of Kandukur along with the covering letter of Sri M. Adinarayana Reddy MLA., in respect of the said matter during 1974 on behalf of local Muslims;

(c) whether any enquiry has been made in the matter;

(d) if so, whether the substance of enquiry will be furnished to the House;

(e) whether there are any complaints against local officials in this matter: and

(f) if so, the action taken by the Government thereon?

Sri J. Vengal Rao:—(a) Yes sir.

(b) Yes sir.

(c) Yes sir.

(d) The substance of enquiry is placed on the table of the House.

(e) & (f): The complaint against the local Police officials was found to be not true on enquiry.

### SUBSTANCE OF ENQUIRY

(Placed on the Table)

There is a 'Jandah tree' in Kandukur town. It has been in existance from a very long time and around it a square pial was constructed longback with Cuddapah slabs. There is also a wall on western edge of the pial with niches on the eastern (inner) side for placing lights. The local muslims have been placing 'Jandhas' over this tree and have been celebrating 'Gandhamahotsavam' every year with active participation of both muslims and non-muslims. As the wall on the western edge of the pial came into disrepair and likely to collapse, the Muslims took up the construction of new wall on 19-8-74 conforming to the old

pattern. Some of the barbers who were attending to their profession in the open space on the western-side to this wall objected to the said construction with the instigation of Village Munsiff and Sarpanch, Kandukur. Further they have also given a representation to the Sub-Inspector, who inspected the spot on 23-8-74 made enquiries in the matter and asked the muslims to carry on the construction subject to the condition that they should conform to the old pattern and specifications of the wall. On 25-8-74 when the construction of the wall rose upto a height of about 5′, the village Munsiff and his men threatened the muslims with dire consequences if they proceed further with the construction of the wall. The attempt of the Sarpanch to change the name of the tree into that of ' Mahalakshmi tree 'did not succeed as many members objected to it. In view of the above position the village munsiff and his supporters filed a suit in the Court of the District Munsiff, Kandukur on 4-11-74 for the grant of temporary injunction restraining the Muslims from undertaking any new construction and interfering with tree. The defendants represented to the court that the Village Munsiff and his supporters has nothing to do with the tree in question. The District Munsiff passed orders on 4-11-74 to maintain 'status quo' till court pass final orders. In the meanwhile a compromise has been reached between the two parties on 23-1-75 to the effect that the construction of the wall may be raised to its old height, that the Muslims may carry on their worship etc. as before, that the barbers may continue their profession at the place as before and that the civil suit be withdrawn. The matter is thus settled amicably and there is no communal tension at present.

శ్రీ జె. వెంగళరావు :—ఈ ప్రశ్నపై క్రితంసారి జవాబు చెప్పాను. కలెక్టరుకు ఎస్ పి కి వైర్లెస్ మెసేజి ఇచ్చి సమాచారం తెప్పించాము. ఎగ్రిమెంటు కండిషన్స్‌లో కేసు విత్ డ్రా చేయాలని ఒకటిఉంది. కేసు ఇంకా విత్ డ్రా చేయలేదు. కోర్టులో ఉంది. ఆ ఒక కండిషన్ ఇంకా అమలు జరుగలేదు తప్ప మిగతా కండిషన్స్‌లో మార్పులేదు.

శ్రీ ఎమ్. ఆదినారాయణ రెడ్డి (కందుకూరు) :—ఇదివరకు టేబిలుపై పెట్టిన సమాచారంలో అక్కడ సర్పంచ్, గ్రామ మునసబు కారకులని చెప్పారు. గ్రామ మునసబు మీద ఏమి చర్య తీసుకున్నారు ?

శ్రీ జె. వెంగళరావు : —కలెక్టరు లెవెలులో జరుగుతోంది. ఇదివరకు ఇచ్చిన కమిట్‌మెంటుకు వ్యతిరేకంగా యాక్టుచేస్తే తప్పకుండా చర్య తీసుకుంటారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఫిబ్రవరి 19 వ తేదీన ఒంగోలు ఎస్. పి. గారు సమావేశం జరిపినట్లు, రాజీ విఫలమైనట్లు చెప్పాము. దానిపై విచారణ చేసారా ? గ్రామ మునసబు ఇందులో ఇన్‌వాల్వ్ ఐనతరువాత డిపార్టుమెంటల్‌గా ఏమి చర్య తీసుకున్నారు ? కేసు విత్ డ్రా చేయలేదు కనుక దానిపై ఏమి చర్య తీసుకుంటున్నారు ?

శ్రీ జె. వెంగళరావు :—ఎగ్రిమెంటు కండిషన్స్‌లో సివిల్ సూట్ విత్‌డ్రా చేసుకోవాలని ఉంది. The civil suit will be withdrawn. It is pending in the court and is posted on 29-3-75. సూట్ విత్‌డ్రా కావాలి. దానిని కలెక్టరు చూస్తున్నారు.

శ్రీ వల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఫిబ్రవరి 19వ తేదీన ఎస్.పి. సమక్షంలో జరిగిన సమావేశంలో రాజీ ఫెయిలైనదా, కాదా ?

శ్రీ జె. వెంగళరావు :—ఫెయిల్ కాలేదు. సూట్ విత్‌డ్రా చేయించడానికి కలెక్టరు ప్రయత్నం చేస్తున్నాడు.

శ్రీ ఎమ్. ఆదినారాయణ రెడ్డి :—కలెక్టరు పంపిన రిపోర్టు ఇక్కడ టేబిలుపై పెట్టారు. గలాటాలు జరుగుతాయని గ్రామ మునసబు బెదిరించాడని అతని వర్గం ముస్లిములను బెదరగొట్టారని కలెక్టరు పంపిన స్టేటుమెంటులో ఉంది. ఇంతవరకు కలెక్టరుగారు ఎందుకు చర్య తీసుకోలేదు ?

శ్రీ జె. వెంగళరావు :—కలెక్టరు కాంప్రమైజ్ చేసారు. గ్రామ మునసబు పైన డిపార్టుమెంటల్‌గా చర్య తీసుకుంటారు. కలెక్టరు లెవెలులోనే జరుగుతుంది.

## COST OF SUGAR PRODUCTION

374—

* 5801—Sri M. Narayan Reddy:— Will the Honourable Minister (Agriculture) be pleased to state ;

(a) the cost of sugar production per bag prescribed by the Tariff Commission and Government of India for sugar factories in Andhra Pradesh during the last three Years ending September, 1974.

(b) the actual cost of production incurred and shown per bag of sugar by private, Cooperative and Nizam Sugar Factory vis-a-vis the quantum of cost prescribed by the Tariff Commission during the above period of three years ;

(c) the reasons for variation and excess cost in different factories particularly in Co-operative and Nizam Sugar Factory ; and

(d) whether the Government have instituted any enquiry to find out the real causes for the excess cost ?

A.—

Sri J. Chokka Rao ;—(a) The conversion charge for quintal of sugar was fixed at Rs. 25–75 for Andhra Pradesh by the Tariff Commission in 1969 effective for the period 1969-70 to 1971-72. Subsequntly, the Tariff Commission 1973 fixed the conversion charges for quintal of sugar for Andhra pradesh at Rs. 36 46 for recovery of 9.5% for a duration of 122 days. The conversion charges are in vogue for a 3 year period from 1972-73 to 1974-75.

(b) and (c) :—Statement is laid on the Table of the House.

(d) No. Sir.

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

Clause (b) :

The following is the actual cost of conversion charges per quintal by different sugar factories in the State :

| Factory | Conversion charges— per quintal of Sugar 1971-72 Rs. P. | 1972-73 Rs. P. | 1973-74 Rs. P. |
|---|---|---|---|
| 1. Cooperative Sugar Factories : | | | |
| Amadalavalasa. | 80-28 | 127-31 | 43-30 |
| Anakapalli | 45-41 | 62-36 | 53-87 |
| Chodavaram. | 34-01 | 42-36 | 37-07 |
| Etikoppaka. | 28-58 | 36-26 | 39-27 |
| Payakaraopet. | 42-54 | 127-11 | 75-87 |
| Palakole. | 39-89 | 36-94 | 37-13 |
| Chittoor. | 41-33 | 58-07 | 43-22 |
| Nizamabad. | 39-20 | 100-83 | No Crushing |
| II. Private Sugar Factories : | | | |
| Bobbili. | 82-41 | 145-68 | 77-38 |
| Seethanagaram. | 62-50 | 61-20 | 64-64 |
| Pitapuram. | 52-50 | 68-22 | |
| Samalkot. | 37-14 | 47-39 | 53-90 |
| Chelluru. | 32-86 | 34-81 | 46-55 |
| Tanuku. | 30-84 | 32-28 | 32-30 |
| Vuyyur. | 25-79 | 28-38 | 37-21 |
| Challapalli. | 63-20 | 66-60 | 26-41 |
| Chagallu. | 51-77 | 62-00 | 40-06 |
| III. Government Factories : | | | 71-80 |
| Shakkarnagar. | 54-57 | 76-93 | — |
| Zaheerabad. | Not in existance. | — | 103-50 |

Clause (c):

The rate of conversion charges depends upon the quantity of cane crushed by the factories, the quantity of sugar produced in the season. The following are details of the quantity of cane crushed by the various factories and the sugar made during the 3 years period.

| Name of the factory | 1971-72 | | 1972-73 | | 1973-74 | |
|---|---|---|---|---|---|---|
| | Cane crushed (m.t.) | Sugar made (m.t.) | Cane crushed (m.t.) | Sugar made (m.t.) | Cane crushed (m.t.) | Sugar made (m.t.) |
| I. Cooperative Factories : | | | | | | |
| Amadalavalasa. | 51026 | 4886 | 41504 | 4051 | 97270 | 8853 |
| Anakapalli | 77999 | 8198 | 59958 | 5816 | 91076 | 8158 |
| Chodavaram. | 121486 | 13188 | 108936 | 10125 | 140253 | 13380 |
| Etikoppaka. | 127540 | 13951 | 104714 | 9637 | 130383 | 11313 |
| Payakaraopet. | 34975 | 3756 | 26650 | 2393 | 41361 | 3815 |
| Palakole. | 119257 | 11219 | 151288 | 13614 | 156924 | 15014 |
| Chittoor. | 121840 | 11856 | 100715 | 8706 | 186223 | 16035 |
| Nizamabad. | 66370 | 6786 | 60294 | 3888 | Nil | Nil |
| II. Private Factories : | | | | | | |
| Bobbili. | 57321 | 5118 | 28819 | 2013 | 53454 | 4410 |
| Seethanagaram. | 46127 | 4171 | 50696 | 4145 | 44659 | 3885 |
| Pithapuram. | 91600 | 9192 | 86280 | 6485 | 124724 | 10553 |
| Samalkot. | 125381 | 13621 | 148233 | 13172 | 168400 | 15759 |
| Chelluru. | 195754 | 18753 | 253412 | 21859 | 293555 | 27729 |
| Tanuku. | 346369 | 35031 | 381731 | 37104 | 358971 | 35496 |
| Vuyyur. | 505990 | 51960 | 454460 | 42072 | 540123 | 54335 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| Challapalli. | 103536 | 10621 | 104488 | 9692 | 127591 | 12193 |
| Chagallu. | 353118 | 34187 | 402861 | 39067 | 387732 | 38790 |
| III. Government Factories: | | | | | | |
| Shakkarnagar. | 395630 | 44236 | 269592 | 20606 | Nil | Nil |
| Zaheerabad. | | | — | | 32812 | 3198 |

It is seen from the above Table that the Cooperative Sugar Factories have not been able to crush to their full capacity although Palakole. Factory and Etikoppaka Factory have been able to crush better than other factories.

The Government are trying to see that the Cooperative factories take up development activities on a large scale as in the case of private factories to see that much cane is attracted to the factories.

శ్రీ జె. చొక్కారావు :— టారిఫ్ కమిషను 1969–70—1971–72 సంవత్సరాలకు క్వింటాల్‌కు కన్వర్షన్ ఛార్జిలు ఆంధ్రప్రదేశ్‌కు రు: 25–75 లు నిర్ణయించారు. టారిఫ్ కమిషను వారు 1972 నుంచి 1975 వరకు క్వింటాల్‌కు చక్కెర కన్వర్షన్ ఛార్జిలు ఆంధ్ర ప్రదేశ్‌కు రు. 36–46 చొప్పున నిర్ణయించారు. పై మూడు సంవత్సరాలలో ఈ ఛార్జిలు అమలులో ఉంటాయి. బి–కి సమాధానం సి–కి సమాధానం సభా సమక్షంలో ఉంచబడింది. డి కి లేదు.

శ్రీ ఎమ్. నారాయణరెడ్డి :— టారిఫ్ కమిషన్ నిర్ణయించిన ఛార్జిలు మంత్రిగారు చెప్పారు. కాని సహకార రంగంలోను ప్రభుత్వ పరంగాను ఉన్న చక్కెర ఫ్యాక్టరీలలో చాలా అదనంగా ఖర్చులు చూపిస్తున్నారు. ఇది ఎట్లా జరిగిందో విచారణ జరిపి కారణాలు తెలుసుకున్నారా ?

శ్రీ జె. చొక్కారావు :— టారిఫ్ కమిషను ఆంధ్ర ప్రదేశ్‌ను ఒక యూనిటుగా తీసుకొని కొన్ని చక్కెర ఫ్యాక్టరీలను పరిశీలించి నిర్ణయించడం జరిగింది. ఈ ఫ్యాక్టరీలకు మొత్తం సీజన్‌లో గానుగ ఆడడానికి కావలసిన చెరుకు దొరికిందా లేదా, అక్కడ ఉండే వేతనాలు ఇతర ఖర్చులు అన్నింటిని చూచి వారు చెప్పారు. గౌరవ సభ్యులు చెప్పిన తారతమ్యాలు ఎందుకు ఉన్నాయో పరిశీలన చేయడానికి ఒక టెక్నికల్ మాన్‌ను ఎడ్వైజరుగా అప్పాయింటు చేయాలని పరిశీలనలో ఉంది. అన్ని అంశాలు ఆయనతో పరిశీలన చేయించాలని ప్రభుత్వం అనుకుంటున్నది.

శ్రీ ఎమ్. నారాయణ రెడ్డి :— వుయ్యూరు, తణుకు, చెల్లూరు ఫ్యాక్టరీలలో టారిఫ్ కమిషను నిర్ణయించిన రేట్ల కంటె తక్కువ ఖర్చులతో చక్కెర ఉత్పత్తి చేసారు. అది మనం అభినందించవలసిన విషయం. ఈ విధంగా రు. 40–50 లు వరకు ఖర్చు ఎక్కువ వచ్చేటప్పుడు విషయం తెలుసుకోడానికి ఒక ఎడ్వైజరును అప్పాయంట్ చేసినంత మాత్రాన సరిపోదు. సహకార రంగంలోను ప్రభుత్వ పరంగాను ఉన్న ఫ్యాక్టరీలలో ఈ విధంగా కొన్ని కోట్ల నష్టం వచ్చింది అంటే దానిపై విచారణ చేసి నిజమైన కారణాలు తెలుసుకోడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జె. చొక్కారావు :— టెక్నికల్ మాన్ ను అప్పాయంట్ చేస్తామని చెప్పాను. వారు బుద్ధి పూర్వకంగా పొరపాట్లు జరిగాయని టెక్నికల్ మాన్ నుంచి రిపోర్టు వస్తే అప్పుడు విచారణ అవసరం అవుతుంది.

శ్రీ ఎమ్. ఓంకార్ :— మాకు టేబిలుపై ఇచ్చిన సమాచారంలో గ్లేరింగ్‌గా కనిపిస్తుంది. నిర్ణయించిన ధరకంటె రెండు మూడు రెట్లు ఉంటున్నది. తమకు వచ్చే లాభాలు తక్కువగా చూపించి కార్మికులకు రైతులకు ఇవ్వవలసిన బోనసు ఎగవేయడానికి ప్రభుత్వానికి కట్టవలసిన పన్నులు ఎగవేయడానికిచేసే చర్యగా దీనిని తీసుకోవలసి ఉంది. ఉద్దేశ పూర్వకంగా జరుగుతున్నది ఇది. దీనిపై పూర్తి విచారణ జరగడానికి హౌస్ కమిటీ వేస్తారా ? నాకున్న జ్ఞానం ప్రకారం అంచనా వేస్తే నిజాం షుగర్ ఫ్యాక్టరీకి ఐదు కోట్లు లాభం రావలసి ఉంటుంది. కాని ఒక కోటి రూపాయిలు మాత్రమే వస్తున్నది. దీనిని విచారణ చేయడానికి హౌస్ కమిటీని వేస్తారా ?

శ్రీ జె. చొక్కారావు :— ఇదివరకే సమాధానం చెప్పాను. తేడా ఉండడానికి కొన్ని కారణాలున్నాయి. చెరుకు లభ్యం అయ్యే విషయంలోను వర్కర్ల ఖర్చు

విషయంలోను ప్రతి ఫ్యాక్టరీకి కొన్ని తేడాలుంటాయి. ఇంత ఎక్కువ తేడా ఉండ దానికి కారణాలు ఏమిటో టెక్నికల్ మాన్‌ను వేసి పరిశీలన చేయిస్తాము అని చెప్పాను. అక్కడ పొరపాటు జరిగిందో లేదో నిర్ణయానికి రాకముందే హౌస్ కమిటీకి ఎట్లా ఒప్పుకోవాలి? టెక్నికల్ మాన్ నుండి రిపోర్టు వచ్చిన తరువాత తప్పు ఏమి ఉందో తేలిన తరువాత కమిటీ వేయడం విషయం ప్రభుత్వం ఆలోచించి చేయగలదు కాని ఈ సందర్భంలో ఎంతమాత్రం సమంజసం కాదు.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, మంత్రిగారు హౌస్ కమిటీ అంటే ఎలెర్జీ ఎందుకు ఫీలౌతున్నారో అర్థం కావడం లేదు. వారి రెస్పాన్సిబిలిటీకి బదులు హౌస్ కమిటీ రెస్పాన్సిబిలిటీ ఉంటుంది. దానికి ఆబ్జెక్షన్ తీసుకోనక్కరలేదు. మంత్రిగారి సమాధానంలో పొరపాటుంది. ఇప్పుడు కన్వర్షన్ చార్జెస్ అంటే షుగర్ కేన్ ప్రయిస్, దాని ట్రాన్స్‌పోర్టు, దానికి సంబంధం లేదు. షుగర్ కేన్ ఫ్యాక్టరీలో పెట్టిన తరువాత బయటికి వచ్చిన తరువాత ఖర్చులు. 9-50 a.m.

Mr. Speeker :—That was clear last time.

Sri Vanka Satyanarayana :—That was clear. But to-day మంత్రిగారు షుగరు కేసు ఖరీదు దూరం నుంచి రావడంవల్ల అంటున్నారు. అది కరెక్టు కాదు. ఈ ఎర్రోనియస్ అండర్‌స్టాండింగువల్లనే ఫ్రాడ్‌ను పట్టుకోలేక పోతున్నారు. అందుకోసం 5-6 కోట్ల రూపాయలు మన ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఫ్యాక్టరీలకు లాభం రావలసినది ఒక కోటి వచ్చింది అనేది ఫ్యాక్టు. మిగిలిన 4 కోట్ల రూపాయలు పోయింది. 1-8 కన్వర్షన్ చార్జెస్ కావడానికి ఎట్టి పరిస్థితులలో వేలు లేదు. ఫ్యాక్టరీలో వర్కర్సుకు యిచ్చే జీతాలు, గ్రీజ్, ఎలక్ట్రిసిటీ, అరుగుదల యింతే ఔతున్నాయి. బయట యింపాక్టు ఏమీ ఉండదు. ఫాక్టరీలోనే వేసిన కర్రే మళ్లా వేయడం కాని రాంగ్ అక్కౌంటింగ్ గాని చూపింపడం యిట్లా ఒకరకమైన దొంగ లెక్కలు వేస్తే తప్ప యింత అవదు. దీని విషయంలో పరిశీలన చేయడం కోసం మన ప్రభుత్వం యొక్క ఫండ్సు కాపాడడానికి హౌస్ కమిటీవేసి ఎంక్వయిరీ చేస్తే రహస్యం బయట పడుతుంది. అందుకోసం హౌస్ కమిటీ వేయడం గురించి సీరియస్‌గా కన్సిడరు చేస్తారా ?

శ్రీ జె. చొక్కారావు :—అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినటువంటి షుగరు కేన్ ధర యిందులో లేదనే మాట యదార్థమే కాని ఉదాహరణకు విజాం సుగరు ఫ్యాక్టరీ ఉంది వారు 6 లక్షల టన్నుల చెరుకును గానుగ ఆడాలి వారియొక్క ఎస్టాబ్లిష్మెంటు అంత ఉన్నప్పుడు రెండు లక్షలే ఆడితే మూడు లక్షలే ఆడితే ఖర్చు అంతే ఔతుంది. దానివల్ల కూడా తేడా వస్తుంది. దీని గురించి తప్పకుండా టెక్నికల్ మ్యాన్‌తో పరిశీలన చేయిస్తాము.

శ్రీ పి. శ్రీరామమూర్తి :—ఫ్యాక్టరీ ఎస్టాబ్లిష్మెంటు చార్జెస్, రికరింగ్ చార్జెస్ తప్పించి మిగతావి దీనిలో లేవు ఇనెఫిషియన్సీ ఆఫ్ ది చీఫ్ ఇంజనీర్, చీఫ్ కెమిస్టు వల్ల లాసెస్ వస్తాయి. డబుల్ ది ఎక్స్‌పెండిచరు ఔతుంది. నేను ఆమదాలవలస కోఆపరేటివ సుగరు ఫ్యాక్టరీలో డైరెక్టరును కనుక నాకు అనుభవం ఉంది కనుక చెబుతున్నాను. ఒక గ్రేడు తయారు చేసి పంపించినప్పుడు ఇండియన్ స్టాండర్డ్సు ఇనిస్టిట్యూటువారు డీ-గ్రేడు చేశారు. దానివల్ల కొన్ని లక్షలు ఫ్యాక్టరీకి

లాస్ వచ్చింది. హౌస్-కమిటీ వేయడం నిరాకరించడంలో సభ్యులను చిన్నచూపు చూస్తున్నారు. గవర్నమెంటుకి వచ్చే లాసెస్‌ను రికూప్ చేయడానికి హౌస్ కమిటీ అడగడం తప్పు ఏమీ లేదు. అది కూడా పరిశీలన చేస్తారా ?

శ్రీ జె. చొక్కారావు :—అధ్యక్షా, కోఆపరేటివ్స్‌లో చాలమంది పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ ఉన్నారు. నాన్-అఫీషియల్సు లేరని కాదు. ఎందుకు తేడా వస్తున్నదో తెలుసుకొనడానికి టోక్వేకల్‌మాన్ ద్వారా విచారణ చేయించిన తరువాత అది దృష్టిలో పెట్టుకుంటాము. గౌరవ సభ్యులకు చెబుతాను.

శ్రీ ఎ. శ్రీరాములు :—ఇందులో టెక్నికల్‌గా ఏమీ కనిపించడం లేదు. టారిఫ్ కమిషను ఈ కన్‌వర్షనుకు అయే ఖర్చులను సమగ్రంగా పరిశీలన చేసి రూ 36.46 పైసలని నిర్ణయం చేశారు. అంతకంటె తక్కువ చూపుతున్న ఫ్యాక్టరీ లున్నాయి. కోఆపరేటివ్ ఫ్యాక్టరీలలో 72-73 లో 1,20,00,000 లు ఎక్కువ ఖర్చు జరిగింది. కన్వర్షన్ చార్జెస్‌కి టెక్నికల్‌కి సంబంధం లేదు. అక్కౌంటింగ్‌కి సంబంధించినది కనుక హౌస్ కమిటీని వేయడానికి మంత్రిగారు ఎందుకు యింత ఆలోచన చేస్తున్నారు ?

శ్రీ జె. చొక్కారావు :—అధ్యక్షా, ఇదివరకు నేను పదే పదే మనవిచేశాను. టెక్నికలు రిపోర్టు రాకముందు ఈ విషయంలో ఏమీ చెప్పలేను

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—ప్రతి సంవత్సరం 5-10 కోట్లు నష్టం వస్తున్నది. దీనికి సంబంధించి సుగరు డైరెక్టరేటు పెడతామని ఆలోచన వచ్చింది. ఒక సుగరు శక్రఅతీని పెడతామన్నా ఆలోచన కూడా వచ్చింది. దానిగురించి చర్య తీసు కుంటారా ?

శ్రీ జె. చొక్కారావు :—సుగరు డైరక్టరు ఉన్నాడు. ఆతని ఎఫిషియన్సీ పెంచాలని ఈ సంవత్సరం అనుకున్నాం. మదరాసు నుండి వివరాలు తెప్పించడం జరిగింది. ఎగ్జామినేషన్‌లో ఉన్నాయి. కొద్ది రోజులలో నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇందులో పెద్ద టెక్నికల్ ఎక్స్‌పర్టు ఏమీ అక్కరలేదు. మనకు యిచ్చిన ఫిగర్సునుబట్టి ఫ్రాడ్ జరుగుతున్నదని అర్థం ఔతున్నది. 71-72 లో 80 రూపాయలలకే 120 రూపాయలైంది. 72-73లో పాలకొల్లులో 37 రూపాయలుంటే పాయకరావుపేటలో 77 రూపాయలైంది. అదే రకంగా 103 రూపాయలు గవర్నమెంటు ఫ్యాక్టరీలో అయింది. బొబ్బిలిలో చాగల్లులో 71 అయింది. తణుకులో 26 రూపాయలైంది. 26 ఎక్కడ 70 ఎక్కడ ? ఇది యిన్కంటాక్సు వారిని చీట్ చేయడానికి జరిగిన కుంభకోణంలా కనిపిస్తున్నది. దానిని యిన్వెస్టిగేటు చేయడానికి హౌస్ కమిటి సజెస్టు చేస్తున్నాం. దానిని అంగీక రిస్తారా ?

శ్రీ జె. చొక్కారావు :—గౌరవసభ్యులు చెప్పినట్లు ప్రయివేటు దానిలో తక్కువ ఉంది కో-ఆపరేటివ్ దానిలో కొంత ఎక్కువగా ఉంది. పబ్లిక్ సెక్టారులో ఎక్కువగా ఉందంటున్నారు.

Mr. Speaker :—This is a question that is being raised by every-body. There are discrep ancies.

శ్రీ వి. శ్రీకృష్ణ :—డిస్క్రిప్పాన్సీస్ కాదు కో-ఆపరేటివ్ సెక్టారులోనే పాలకొల్లు ఫ్యాక్టరీలో 37 రూపాయలు పాయ రావువేటలో 75రూపాయలు ఉన్నవి. ప్రయివేటు సెక్టారులో వుయ్యూరుకి చాగల్లుకి తేడా ఉంది. పబ్లిక్ సెక్టారులో అంత కంటె ఘోరంగా ఉంది. ఇది చీటింగు, ఫ్రాడ్ తప్ప మరొకటి కాదు. దాని కోసం హౌస్ కమిటీని వేస్తారా ?

శ్రీ జె చొక్కారావు .—ఇక్కడ గౌరవసభ్యులు చెప్పిన దానిమీద ప్రజలలో కూడా ఒక అభిప్రాయాం ఏర్పడే అవకాశము ఉంటుంది. ఒక నిముషం నేను చెప్పిన దానిని వినవలసినది మనవి చేస్తున్నాను తణుకులోను వుయ్యూరులోను ప్రయివేటు పెద్ద ఫ్యాక్టరీస్ అయినా కొంత తక్కువగా ఉన్నవి చాగల్లు కూడా ఎక్కువ ఉంది పాలకొల్లులో తక్కువ ఉంది. కో-ఆపరేటివ్స్‌లో ఎక్కువ ఉందనేటటువంటిది ప్రతి సంవత్సరం నెక్స్ట్ దానిమీద క్రష్‌చేసినటువంటి కేన్ కూడా యివ్వడం జరిగింది. అదేకాదు. ఎన్నో విషయాలుంటాయి కో-ఆపరేటివ్ సెక్టారులో మన రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలు ఎంత అడ్మినిస్ట్రేషను యింప్రూవ్ కావాలో అంత జరగలేదు. టెక్నికల్ మాన్ పెట్టి ఎంక్వయిరీ చేయించుతాం క్రషింగ్‌లోకొంత మెరుగైనది ఈ సంవత్సరం. టెక్నికల్‌రిపోర్టు వచ్చిన తరువాత ఏ చర్యలు తీసుకోవాలో తీసుకొనవలసి ఉంటుంది.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS.

Alleged destruction of a house of Sri M. D. Roy by Caste Hindus.

440.A—

6214—Q Sri Peter Paul Chukka:—Will the Chief Minister be pleased to state

(a) whether it is a fact that the house of one Sri M.D.Roy in Laxminagar, Allabad, Hyderabad had recently been destroyed completely by one Sri B. Jagannadhan and other caste Hindus and caused him heavy loss on a plea that a Christian should not reside in the midst of Hindus?

(b) whether it is also a fact that they also threatened him that if he failed to vacate the place which he purchased and constructed a house in the site, within twenty four hours, he had to face serious consequences: and

(c) if so, whether the Government will take necessary steps to protect the property and life of helpless individual belonging to a minority community and to take action against the culprits?

Sri J. Vengala Rao:—

(a) & (b): No, Sir.

(c) Does not arise.

శ్రీ పీటర్ పాల్ :—అధ్యక్షా, బలహీనవర్గాలకు సరియైన రక్షణ యిచ్చేఏర్పాటు చేయాలి. అక్కడ పడగొట్టినది కరెక్టు. పాతరూమ్, లాట్రిన్ అని చెబుతున్నారు. నష్టము 4000 రూ.ల వరకు జరిగింది. దానికి సంబంధించిన రికార్డు అంతా మీద్వారా ముఖ్యమంత్రిగారికి యివ్వబోతున్నాను యమ్. డి. రాయ్ గారు 15 10 00 a.m.

రోజుల నుంచి వేరే చోట వుండవలసివస్తున్నది. అక్కడ వుండే ఏర్పాటుచేస్తారా? లక్ష్మీనగర్‌లో కె. పాండురంగారావు. లక్ష్మీనారాయణ అనే కొంతమంది అన్ ఆథరైజుడు ఆక్యుపేషనులో వున్నాయి. వాదప్రతివాదాలు జరిగినవి. వీరిని రాజీపడాలని అడిగారు. సబ్ ఇనస్పెక్టరు సరిగా ఇన్వెస్టిగేట్ చేసి సక్రమముగా నిర్వహించలేదు తన పాత్రను. పోలీసు రిపోర్టు సరిగా రాలేదు. అందువల్ల బలహీన వర్గాలను తగిన రక్షణ యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—దీనికి జవాబు వారేచెప్పారు. దేవాలయపు భూమిని అనాథరైజుడ్‌గా మునిసిపాలిటీ పెర్మిషన్ లేకుండా ఆక్రమించారు. లాట్రిన్ తీసుకువెళ్లి దేవాలయపు గోడ ప్రక్కన కడితే దానిని పడగొట్టారు. ఇల్లు లేదు. తగిన రక్షణ యిస్తారు.

## BLACKMARKETING OF FERTILISERS IN NARSAPUR SAMITHI

440 B.—

6214-J :— Sri Chekuru Kasaiah. Smt. J. Eashwari Bai:—Will the Minister for Agriculture be pleased to state :—

(a) Whether it is fact that the President, Panchayat Samithi, Narsapur has lifted the Urea from District Co-operative Marketing Society during the months of May, September and October, 1974 and sold in blackmarket by issuing bogus permits;

(b) If so, who is the permit issuing authority ?

(c) whether it is fact that 1, 000 bags of urea was lifted from Agriculture Godown, Narsapur in the month of December, 1974;

(d) If so, to whom the Urea was issued and how many bags;

(e) whethr they are small farmers or landlords;

(f) whether Fertiliser Committee was called for during the above months for distribution of said stock;

(g) whether these facts are brought to the notice of the Government previously ; and

(h) If so, the action taken against the culprits ?

Sri J. Chokka Rao :—

(a) The President, Panchayat Samithi, Narsapur has lifted from the District Co-operative Marketing Society, Medak 90 bags of Urea in the month of May on behalf of permit holders. Complaints received in this regard are under investigation. In September, 1974,372 bags of Urea were allotted to farmers of Narsapur Samithi from the District Co-opeative Marketing Society, Sangareddy. No allotment was made in October, 74. No information as any quantity has been lifted by the President Panchayat Samithi, Narsapur in September 1974 out of this quantity is available.

(b) Assistant Agricultural Officer was the issuing authority for permits.

(c) 728 bags of Urea was lifted in December, from the Agricultural Godown, Narasapur.

(d) & (e) The quantity of 728 bags of Urea was distributed to 709 farmers. Fertiliser was given to all types of farmers.

(f) Yes Sir.

(g) Sri Madhava Reddy of Narsapur, Medak District submitted representations to the Government on 7-9-1974 and 15-1-1975 alleging irregularities in the fertiliser distribution in Narsapur Samithi.

(h) Representations were refferred to the Director of Agriculture for necessary investigation. The Director of Agriculture has referred the matter to the collector, Medak at Sangareddy. On completion of preliminary enquiry by the Tahasildar, Narsapur and Sub-Collector, Medak the Assistant Director of Agriculture Sugarcane, Zahirabad was appointed as Enquiry Officer by the Collector for a thorough and detailled enquiry. The report of the Enquiry Officer has been received by the Collector, on 7-3-1975. The Collector has instructed the Enquiry Officer to make further enquiries with the farmers to whom permits were issued as to whether they received fertilisers from Sarpanchs who lifted stocks. Action found necessary wili be taken after completion of the enquiry.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా, ఈ క్వశ్చన్‌ని కాశయ్యగారు ఏ తేదీన పంపించారు ? నేను ఎప్పుడు యిచ్చినది కావాలి.

మిస్టర్ స్పీకర్:—తెలుసుకొంటాను.

శ్రీ జె. చొక్కారావు :—ఎ, నర్సాపూర్ పంచాయతీ సమితి అధ్యక్షులు మెదక్ జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీనుంచి మే నెలలో పెర్మిట్‌దారుల తరపున 90 బస్తాల యూరియా తీసుకొన్న దాని విషయములో వచ్చిన ఆరోపణలు విచారణలో వున్నాయి. 1974 సెప్టెంబరులో 372 బస్తాల యూరియా నర్సాపూర్ సమితిలోని రైతులకు సంగారెడ్డి డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీనుంచి అలాట్ చేయబడినది. అక్టోబరులో కేటాయింపు ఏమీ జరగలేదు. సెప్టెంబరులో కేటాయించబడిన కోటా నుంచి సమితి ప్రెసిడెంటు తీసుకొన్నట్లు ఏమీ సమాచారము లేదు.

బి. అసిస్టెంటు వ్యవసాయాధికారి పెర్మిట్లు యిచ్చే అధికారమును కలిగి వున్నారు.

సి. నర్సపూర్ వ్యవసాయశాఖ గోదాము నుంచి 1974 డిసెంబరులో 728 బస్తాల యూరియా పంపిణీ జరపబడినది.

డి,ఇ. 728 బస్తాల యూరియా 709 మంది రైతులకు పంపిణీ చేయ బడినది. ఎరువులు అన్ని రకాల రైతులకు యివ్వబడినవి.

యఫ్. అవును.

జి. నర్సాపూర్ వాస్తవ్యులు మాధవరెడ్డి నర్సాపూర్ సమితిలో ఎరువుల పంపిణీలో అవకతవకలు జరుగుతున్నట్లు 7-9-1974 న, 15-1-1975 న ఆరోపిస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపించారు.

హెచ్. విజ్ఞప్తులు రాష్ట్ర వ్యవసాయ డైరెక్టరుకు విచారణ నిమిత్తము పంపబడినవి. వ్యవసాయ శాఖ డైరెక్టరు వాటిని మెదక్ జిల్లా కలెక్టరుకు పంపించారు. నర్సాపూర్ తహశీల్దారు, మెదక్ సబ్ కలెక్టరు జరిపిన ప్రాథమిక విచారణానంతరము జహీరాబాదు అసిస్టెంటు డైరెక్టరు ఆఫ్ అగ్రికల్చర్ (షుగర్ కేన్) ఎంక్వయిరీ ఆఫీసరుగా నియమించబడినారు. ఎంక్వయిరీ ఆఫీసరునుంచి 7-3-1975 న ఎంక్వయిరీ రిపోర్టు కలెక్టరుకు వచ్చినది. ఎరువులు రైతులకు అందినది లేనిది రైతులను మరల విచారించి విచారణ చేయవలసినదిగా కలెక్టరు విచారణాధికారికి ఆదేశాలు యిచ్చారు. విచారణ పూర్తి అయిన అనంతరము తగు చర్య తీసుకొనబడును.

శ్రీ సి. హెచ్. కాశయ్య :—అధ్యక్షా, మంత్రిగారిచ్చిన సమాధానములోనే 375 బస్తాలు రైతులపేర మీద అన్ ఆథరైజ్డ్ లెటరు తీసుకొని సమితి ప్రెసిడెంటుగారు డి.సి.యమ్.యస్. నుంచి ఎరువులు లిఫ్టు చేశారని వున్నది. వారు అంగీకరించారు. అంటే ఇందులో కుంభకోణము వున్నట్లు కన్పిస్తున్నది. రైతుల తరపున గ్రామ సర్పంచ్ పోయి తీసుకురావడానికి ఆథరైజ్ చేయడము జరుగుతూ వుండవచ్చు. కాని సమితి అధ్యక్షుడే రైతుల తరపున 375 బస్తాలు తీసుకొని బ్లాక్ మార్కెటులో అమ్మారని మా ఆరోపణ. బ్లాక్ లెవెల్ లో ఫెర్టిలైజర్ కమిటీ నిర్ణయము తీసుకొన్నదా ? అలాట్ మెంట్ యిచ్చారా ? యిస్తే ఆ విధంగా జరిగినదా ?

శ్రీ జె. చొక్కారావు :—ఎంక్వయిరీ రిపోర్టు కలెక్టరు నుంచి రావలసి వుంది. ఆ గ్రామానికి సంబంధించిన ఎరువులు అథరైజేషను లెటరు పైన ఎవరైన తీసుకొనవచ్చునని కలెక్టరు ఆర్డర్సు వున్నాయి. తీసుకొన్న ఎరువులు రైతులకు అందచేశారా లేదా అనేది ఎంక్వయిరీ ఆఫీసరును మరల ఎంక్వయిరీ చేయాలని చెప్పడము జరిగింది. అలాట్ మెంటు నిర్ణయించవలసిన టైములోపల సమితి కమిటీ నిర్ణయము చేయకపోతే జిల్లా కలెక్టరు చేయాలి. ఆ వివరము నా దగ్గర లేదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఏదో కమిటీ అన్నారు. ఈ ప్రశ్న వచ్చి ఎన్ని రోజులైనది ? కమిటీ ఫంక్షన్ అయినదా? ఆ సమితి చైర్మన్ పేరు ఏమిటి ? అక్కడ బి. డి. ఓ. లేరా ? సమితి చైర్మన్ స్వయముగా తీసుకొనవలసిన అవసరము ఏమి వచ్చినది ? తీసుకొన్న ఎరువులు బ్లాక్ మార్కెటులో అమ్మారా ? అది నిజమైతే ఏమి చర్య తీసుకొన్నారు ?

శ్రీ జె. చొక్కారావు :—ప్రశ్నకు సమాధానము చెప్పాను. మాదగ్గరకు వచ్చిన అర్జీలను కలెక్టరుకు పంపించాము. విచారణ చేయించాము. విచారణలో గ్రామానికి అలాట్ చేసిన ఎరువులను సమితి ప్రెసిడెంటు తీసుకొన్నారనే వివరాలు

తెల్పడము జరిగింది. రైతులకు అందినవా లేదా అనేది ఖరోగా ఎంక్వయిరీ చేసి తెల్పాలని కలెక్టరు ఎంక్వయిరీ ఆఫీసరుకు చెప్పారు. అది వచ్చిన తరువాత తెలియ చేస్తాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఆ సమితి చైర్మన్ ఎవరు ?

శ్రీ జె. చొక్కారావు :—సమితి ప్రెసిడెంటు పేరు నేను తెలుసుకొన వలసిన అవసరము ఏమి వుంది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఎవరికైతే ఎరువులు ఇంటెండ్ చేయబడినవో వారికి ఎరువులు అందినవా లేదా అనేది ఎంక్వయిరీ ఆఫీసరు ఎంక్వయిరీ చేయాలి. అది చేయకుండా ఏమి ఎంక్వయిరీ చేశారు ?

శ్రీ జె. చొక్కారావు :—మార్కెటింగ్ కమిటీ నుంచి తీసుకొన్నది ఒక సమస్య రైతులకు అందినవో లేదో ఎంక్వయిరీ ఆఫీసరు ఎంక్వయిరీ చేసి రిపోర్టు చేయుమని కలెక్టరు ఆదేశమిచ్చారు. ఆ రిపోర్టు వచ్చిన తరువాత ఏమి చర్య తీసు కోవాలో చూసి తీసుకొంటాము.

## ALIENATION OF 200 ACRES OF LAND IN NANDIKOTKUR AFTER THE ORDINANCE PROHIBITING SUCH ALIENATION.

440-C.

6214-S.-Sarvasri V. Krishna, Sri Vanka Satyanarayana, and Nagi Reddy :—Will the Minister for Revenue be pleased to state :

(a) whether one Mr. Gidda Reddy an Advocate of Nandikotkur has brought to the notice of the District Collector, Kurnool on 6-7-1972 the alienation of an extent of 200 acres of land by Mr. I. Thimma Reddy, President Nandikotkur Panchayat Samithi immediately after the Ordinance prohibiting such alienation of Agricultural lands was promulgated in 1972 ; and

(b) if so, the action taken by the Collector in this regard ?

* Sri P. Narasa Reddy :—(a) Sri M. Gidda Reddy submitted a petition dated 6-7-1972 addressed to the Collector, Kurnool alleging that Sri. I. Thimma Reddy of Alur village got patta transfer of more than 200 acres of this land with ante-date in the names of his servants and others with a view to evade the provisions of the Andhra Pradesh Agricultural Lands (Prohibition of Alienation) Ordinance 1972 and the impending Ceiling legislation.

(b) The Collector of Kurnool examined the matter and found that transfer of registry was ordered by the Tahsildar-in-charge, Nandikotkur on 12-4-1972 (i. e. prior to the promulgation of Ordinance 1 of 1972) in 10 cases of enjoyment covering an extent of Acs. 135-45 cents belonging to Sri I. Thimma Reddy, Sri I. Chenchi Reddy and Smt. I. Rathnamma in the names of transferees as enjoyers of lands. The question of violation of the provisions of Ordinance 1 of 1972 which came into force only from 2-5-1972 does not therefore arise in this case. However, the Collector noticed that the enjoyment of transferees is not proved by any record and hence the transfer of registry ordered by the then Tahsildar-in-charge is not in order. Disciplinary action has therefore been taken against the then Tahsildar-in-charge, Nandikotkur by stoppage of increment for one year without cumulative effect. The Collector has reported that action is being

taken now for cancellation of transfer of registry after issuing show cause notices to the land holders concerned.

శ్రీ వి. శ్రీకృష్ణ:—ఆ డిక్లరేషను ఎప్పుడు పడవేశాడు?

శ్రీ పి. నర్సారెడ్డి:—ఆ యిన్ఫర్మేషను లేదు.

10-10 a. m.

శ్రీ వి. శ్రీకృష్ణ:—ఈయన 1961లో కూడా అప్పుడు సీలింగుకు మించి వుంటే సీలింగు యాక్టు ప్రకారము సరండరు చేసి ఆ సరండరు అయిన ల్యాండును తనకు కావలసిన జీతగాళ్ల పేర్లతో తీసుకొని ఆయనే అనుభవిస్తున్నాడు. ఈ సారి కూడా యీ రకంగా ఎలినేషను జరుతుంది. ఇప్పుడు కొంత బయట పడింది. వెంటనే ఆయనకు వున్నటువంటి ల్యాండ్సు గురించి కలక్టరును జాగ్రత్తగా పరిశీలించమని అలాంటి ఎలినేషను జరగకుండా చూడమని రికార్డ్సు సీజ్ చేయమని చెప్పారా?

Sri P. Narsa Reddy;—The Tahsildar has been punished for making transfer of records. 135 acres have been taken under tranfer and the possession has not yet been taken by the concerned person. Now, the confiscation of records does not arise.

శ్రీ వి. శ్రీకృష్ణ:— సీజ్ చేశారా?

శ్రీ వి. నర్సారెడ్డి: — సీజ్ అవసరం లేదు.

That transfer is going to be cancelled. Apart from this, even now under the Act, it is very clear that from 1971 onwards, if any transfer is effected, it is upon the transfere to prove his bonafides that the transfer has been made for consideration and with good intention. The declarations would be placed before the Tribunal

శ్రీ వంకా సత్యనారాయణ : —దఫాదఫాలుగా ఫిక్టిసియస్ ట్రాన్సాక్షన్స్ బ్యాక్ డేట్ చేసి స్టాంప్సును పెట్టి చేస్తున్నట్లు చెప్పినా మంత్రి వర్గానికి చీమ కుట్టినట్లు లేదు. యీ విషయములో తహసిల్దారు మీద యాక్షను తీసుకున్నారా? చేసిన డాక్యుమెంట్స్ నాన్‌జ్యుడిషియల్ స్టాంప్సు అవి అన్ని ఫోర్జ్‌డ్ డాక్యుమెంట్స్ ఏమో అని ఏమైనా పరిశీలన చేస్తారా? అది రుజువు అయితే క్రిమినల్ చర్య తీసుకుంటారా?

పి. నర్సారెడ్డి :—గౌరవ సభ్యులు చీమకుట్టినట్లు లేదు అన్నారు. నాన్ జ్యుడిషియల్ స్టాంప్సు గురించి యాక్షన్ తీసుకున్నాము. ఎరెస్టు చేశాము. We will direct the Collector to keep a watch on the land-lord. దానికంటె ఎక్కువ ఏమి చేయమంటారో నాకు తెలియడం లేదు. ఈ కేస్ విషయములో all efforts will be taken which are necessary in this connection if he tries to make any thing.

శ్రీ వి. శ్రీకృష్ణ :-ట్రిబ్యునల్ మిస్‌లీడ్ చేయటానికి పేదల మధ్యన తగాదాలు పెట్టడానికి భూస్వాములందరు ఎంత చేయాలో అంత చేస్తున్నారు. బీద రైతుల పేరుతో మేము 12 సంవత్సరాల నుండి అక్యుపేషన్‌లో వున్నామని తహసిల్దారుకు, పట్టాలు యివ్వమని దరఖాస్తులు పెడుతున్నారు. అలాంటి ఫాల్స్ రికార్డ్సు సృష్టిస్తున్నారు. అలాంటి ఎలినేషన్సు చేసి తగాదాలు పెట్టడానికి, ట్రిబ్యునల్‌ను మిస్‌లీడ్ చేయటానికి అది ప్రభుత్వ నోటీసుకు వచ్చిందా? తహసిల్దారుకు అలాంటి అప్లికేషన్సు వచ్చాయా?

శ్రీ పి. నర్సారెడ్డి :—అలాంటి ఛోగట్టా ఏమి లేదు. వారు ఏమైనా యిన్ఫర్మేషన్ యిస్తే we will examine it. పూర్తిగా సబ్ రిజిస్ట్రార్సు సీజ్ చేయడం సాధ్యం గాదు.

శ్రీ వంకా సత్యనారాయణ :—అలాంటి ఫ్రాడులెంట్ ట్రాన్జాక్షన్స్ కొరకూ ప్రయత్నం చేస్తే క్రిమినల్ యాక్షన్ వుంది ఆ క్రిమినల్ యాక్షన్ తీసుకోటానికి ప్రభుత్వం పరిశీలన చేసి ప్రొసీడింగ్సు ప్రారంభం చేస్తారా? లేకపోతే ట్రిబునల్ ఫైండింగ్సు అయ్యే వరకు చూస్తూ కూర్చుంటారా?

Sri P. Narsa Reddy :—We will examine it.

## Matters under Rule 341

re: Publication of Advertisement for Declaration of Holdings under the Ceiling Act.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, యీ 341 ను 13-3-76 నాడు యిచ్చాను. 13 రోజులు అయింది. నా 341 తరువాత కొత్త కొత్తవి చాలా అడ్మిట్ అయిరావడం జరిగింది. సహజంగా నేను ఏ ఆఫీసరుమీద కంప్లెంటు చేయను ఎందుకంటే వారికి యిక్కడ చెప్పుకోడానికి అవకాశం వుండదు. ఎందుకు వెనుకబడిపోయింది తెలియడంలేదు. అది తమరు పరిశీలన చేయాలి. 13 రోజుల తరువాత అది వస్తే అర్థంఏమిటి?

మిస్టరు స్పీకరు :—టుబైటు.

శ్రీ వంకా సత్యనారాయణ :—టుబైటు అయినా ప్రయారిటీ బేసిస్ మీద చూచినప్పుడు యింజస్టిస్ జరుగకుండా చూడాలి.

మిస్టర్ స్పీకర్ :—సర్టన్లీ ఐ విల్ ఎగ్జామిన్.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, ఆంధ్రప్రభ 12-3-75. కళ్లముందే కలలు ఫలించినరోజు అనే టైటిల్ క్రింద సమాచార పౌర సంబంధ శాఖ. హైదరాబాదు, ఆంధ్ర ప్రదేశ్ వారు. రాష్ట్రములో వున్న రైతులందరు అమాయకులు అని పాపం వారిని మేలుకొలపడం కొరకు అవి కొన్ని డేట్స్ ప్రకటిస్తూ లక్షల రూపాయలు ఖర్చుపెట్టి అడ్వర్టయిజ్ చేస్తున్నారు. అందులో ఒక సెంటన్స్ చదివి విన్పిస్తాను. ఈ చట్టములోని 8 సబ్ సెక్షన్ 1 ప్రకారము 1971 జనవరి 24 వ తేదీనగాని తరువాత గాని బదలీ చేయబడిన అలాగే ట్రస్టు ఏర్పాటు చేయబడిన భూములతో సహా 1975 జనవరి 1వ తేదీనాటికి 30 ఎకరాల మాగాని భూమిలేక 23 ఎకరాల మెట్టభూమికి మించిన భూమి విస్తీర్ణం కలిగిన ప్రతివ్యక్తి లేక కుటుంబ యూనిట్ ప్రకటించబడిన తేదీ లగాయతు 30 రోజులలోగా ప్రభుత్వ ప్రకటన ద్వారా పొడిగించిన గడవులో తన భూమి వివరాలు ట్రిబ్యునల్ ముందు ప్రకటించుకోవాలి. అది 1974న ఆంధ్ర ప్రదేశ్ భూ సంస్కరణ నిబంధనలు నిర్ణయించిన 1వ ఫారం రూపములో యీ ప్రకటన జరుగాలి ఈ విధంగా ప్రకటించే గడవు ప్రభుత్వం వారు 1975 ఏప్రిల్ 31 కి పొడిగించారు. అంటే 11 బదులు 31 10 ఎకరాలకు

మించినదానికి బదులు 30 ఎకరాలు అని అమాయకులు అయిన రైతుల కళ్లు తెరవడానికి అని ప్రభుత్వం వారు రోజూ ప్రకటన చేస్తున్నారు. ఇది లార్జులీ సర్క్యులేటెడ్ డేలి. రైతాంగం దీనిని ఆధారము చేసుకొని కూర్చుంటారు. రేపు ప్రొద్దున చాలా సీరియస్ కాంప్లికేషన్సును రైతులు ఎదుర్కోవలసి వస్తుంది. అది ఒకటి, రెండవది, తప్పు ప్రకటన చేశారు. కాబట్టి యింకా ఎక్స్టెన్షన్ కావాలని, ఎక్స్టెన్షన్ చేయించడం కొరకు యీ భూస్వాములందరు ప్రశ్నించి, నాన్ జ్యుడిషియల్ స్టాంపు్సలాంటి ఫోర్జుడ్ డాక్యుమెంట్స్ తయారు చేసుకొని మనము పాసుచేసిన ల్యాండ్ సీలింగు యాక్టును సాబటేజ్ చేయడానికి అవకాశం కనబడుతుంది. కాబట్టి ఎందుకు యీ తప్పుడు ప్రకటన జరిగింది. మంత్రిగారు వాస్తవ ప్రకటన చేయాలని కోరుతున్నాను.

రకంగా భూస్వాములు, ఫ్యాక్టరీ యజమానులు రాష్ట్రానికి నష్టకరమైన చర్యలు తీసుకుంటుంటే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఉత్పత్తి దెబ్బతినకుండా చూడాలని కోరుతున్నాను. రాజమండ్రి పేపరు మిల్లులో ఐదు కోట్లు లాభం వచ్చింది. కార్మికులు సమ్మె చేస్తున్నారు. మునిసిపల్ కార్మికులు సమ్మె చేయబోతున్నారు. రూల్సు ప్రకారం వారికి రావలసిన రెమ్యునరేషన్ రావడం లేదు. అదే సంభవిస్తే మన రాష్ట్రం ఎకనమిక్‌గా దెబ్బ తింటుంది. రైతాంగం ప్రభుత్వం దృష్టికి అనేక విషయాలు తీసుకువచ్చారు. ప్రత్తి, వేరుశెనగ, పొగాకు, ఆముదాలు వచ్చినప్పుడు వ్యాపారస్తులు ధరలు తగ్గించి కార్మికులకు పని లేకుండా చేసి రైతాంగాన్ని నష్టపరిచే విధానం అవలంబిస్తున్నారు. దానిని ఈ నాటికి అరికట్టలేక పోతున్నాం. అనేక సార్లు ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాం. రైతుల ఆర్థిక పరిస్థితి కాపాడక పోతే చాలా ప్రమాదం జరుగుతుంది. రంగారెడ్డి గారు ఆర్థిక మంత్రి ఐన తరువాత ప్రభుత్వ బొక్కసంలోనికి ఎంతో ఎక్కువ డబ్బు వచ్చే విధంగా ఎన్నో బిల్లులు పాస్ చేయడం జరిగింది. కొద్ది కాలంలోనే ఎంతో డబ్బు ప్రభుత్వానికి రానున్నది. అటువంటప్పుడు రైతుల జీవితం దెబ్బ తినకుండా వ్యాపారస్తుల చేతులలో బలికాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మనవి చేస్తున్నాను. రైతులు ఆర్థికంగా బలపడితేనే మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. హరిజనులపై గిరిజనులపై అనేక హింసా చర్యలు జరుగుతున్నాయి. వాటిని అరికట్టవలసిన అవసరం ఉంది. మరల ఎప్రొప్రియేషన్ బిల్లు సభ ముందుకు వచ్చేనాటికి భూ సంస్కరణల బిల్లు పూర్తిగా అమలుకావలసి ఉంది. ఆ విధంగా చేస్తామని వాగ్దానం చేయాలని కోరుతున్నాను. భూస్వామ్య వర్గాలు ఈ బిల్లును సాబటేజి చేయకుండా చూడవలసి ఉంది. ఏక సభ్య ట్రిబ్యునల్స్‌కు ఈ పనిని అప్పగించాము. వారేమి చేస్తారో చెప్పనక్కర లేదు ఎమ్మటి రాజు గారి విషయం తమ దృష్టికి తెచ్చాము. పంట పండే వెయ్యి ఎకరాల భూమిని ఉప్పు మళ్ళ క్రింద చేసిన విషయం తమ దృష్టికి తెచ్చాం. ఫిక్టిషస్ స్టాంపులను నాన్-జుడీషియల్ స్టాంపులుగా చేసి బిల్లును సాబటేజి చేయడానికి చేసే ప్రయత్నాలు గురించి చెప్పాం. వాటిని అరికట్టే చర్య తీసుకోవాలని పేదవారికి కొంచెమైనా భూమి ఇవ్వాలని కోరుతున్నాను. బంజరు భూములకు సంబంధించి క్రాష్ ప్రోగ్రామ్ అని పెట్టారు. వచ్చే ఎప్రొప్రియేషన్ బిల్లు నాటికైనా పట్టాలు ఇవ్వకుండా ఒక్క ఎకరం బంజరు భూమి కూడా లేదని చెప్పగలిగే స్థితిలో ప్రభుత్వం ఉండాలని అంటున్నాను. దీనికి బ్యూరాక్రెటిక్ మెషినరీ మీద రెవిన్యూ బోర్డు మీద ఆధారపడితే లాభం లేదు. బ్రిటీషు వారు ఏర్పాటు చేసిన రెవిన్యూ బోర్డును రద్దు చేయడానికి ఆలోచిస్తున్నాం అన్నారు. రెవిన్యూ బోర్డును రద్దు చేసి రాజస్థానులో మాదిరి కమీషనర్లను పెట్టాలి. వచ్చే సంవత్సరం ఎప్రొప్రియేషన్ బిల్లు నాటికి దీనిని అమలు చేయక పోతే ఎప్రొప్రియేషన్ బిల్లును మేము వ్యతిరేకిస్తాం. ప్రభుత్వానికి ఎన్ని కోట్లు ఇస్తున్నామో చూడండి. ఇక తిండి సమస్య శాసన సభ నుంచి బైటకు వెళ్ళగానే కనిపించే సమస్య. ధరలు పెరుగుతున్నాయి కనుక డిపోలు పెట్టాలని చెప్పాం. మాకొద్ది నియోజక వర్గములోని ప్రజలు ప్రతిపక్ష శాసన సభ్యులే కాక కాంగ్రెసు పార్టీ శాసన సభ్యులను కూడా మాకు బియ్యం దొరకడం లేదని చుట్టుముట్టే విపరీతమైన పరిస్థితిని ఎదుర్కొబోతున్నాం. ఈ రాష్ట్రంలోని పేద

ప్రజలకు ప్రభుత్వం కనీసం నిర్ణయించిన రేట్లకైనా బియ్యం అందేట్లు డిపోలు పెట్టి బియ్యం సప్లయి చేయకపోతే తీవ్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నాం. రాష్ట్ర రాజకీయ పరిస్థితి మీకు తెలుసు. దేశ రాజకీయ పరిస్థితులు మీకు తెలుసు. ఈ దేశంలో ప్రజాస్వామ్య మనుగడ ఉండాలంటే పేద ప్రజల హక్కులను కాపాడి వారి సమస్యలను పరిష్కారం చేయకపోతే ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఉందని చెబుతున్నాను. పేద ప్రజలకు చవక డిపోల ద్వారా బియ్యం అందించడం కాకుండా జీవితావసర వస్తువులను పేదవారికి మిడిల్ క్లాసువారికి ప్రభుత్వం రేటుకు సప్లయి చేసే పద్ధతి అనుసరించకపోతే మనం క్రైసెస్ ఎదుర్కొంటోతున్నాం. ఈ సమస్యలు మాత్రమే కాకుండా లంచగొండి విధానం అనే జాడ్యం ఎడ్మినిస్ట్రేషన్‌లో ఉంది. దీనిని ఎదుర్కొనడానికి తీవ్రమైన చర్యలు తీసుకోవాలి. ఆదర్శంగా మంత్రుల ఆస్తులు, శాసన సభ్యుల ఆస్తులు ప్రకటించి వాటిపై చెక్ ఉండేట్లా బిల్లు తీసుకురావాలి. అప్పుడే కరెప్షన్ అరికట్టడానికి ప్రజాసహకారం ఉంటుంది. పట్టుకునే అధికారం మనకు ఉంటుంది. కరప్షన్ అనేది సమాజాన్ని పీల్చేస్తున్నది. దానిని ఆధారం చేసుకుని అన్నీ జరుగుతున్నాయి. పెట్టుబడిదారీ సమాజం, కరప్షన్ ఇవి కవలలు. సోషలిస్టు మార్గాన సమాజాన్ని నడిపేదశలో కరప్టు ఆఫీసర్లమీద తీవ్రమైన చర్యలు తీసుకోకపోతే ఈ సమాజానికి చాలా ప్రమాదం వస్తుంది. ప్రజా ప్రతినిధులుగా మేము డిపార్టుమెంటులకు అనేక ఉత్తరాలు వ్రాస్తున్నాం. కొంతమంది జవాబు వ్రాస్తున్నారు, కొంతమంది చర్య తీసుకుంటారు, కొంతమంది అసలే మాట్లాడరు. ఒక మంత్రి గారికి లెటర్ వ్రాసాను. మంత్రి గారు నెగిటీవ్‌గా వ్రాసిన సంతోషిస్తాం. మంత్రి గారు ఏ రిప్లయి వ్రాసారు. ఆ బెంచీలలో కూర్చున్న మంత్రులు కూడా శాసన సభ్యులే కదా. ఒకసారి ఓడిపోయి తరువాత గెలిచిన వారే కదా. మంత్రి పదవి అనేది పర్మనెంటు కాదు.

11-10 a.m. ప్రజాప్రతినిధులు అన్న తరువాత అందరూ ఈక్వలే. ఈ రోజు కాంగ్రెసులో ఉండవచ్చు. కాంగ్రెసుకు వ్యతిరేకంగా కూడా ఉన్నారు. కాంగ్రెసు పార్టీలో ఆయారాం, గయారాం అనేది అందరికీ తెలిసినదే. అందుచేత పార్టీల కంటే ప్రజలు చాలా గొప్పవారు. అటువంటి ప్రజల ప్రతినిధులం మనం. అందరిని కూడా ఈక్వెల్‌గా చూసే సిస్టం అడ్మినిస్ట్రేషనులో రాకపోతే దుర్దశ దేశంలో వస్తుంది. అది రానీయకుండా చూడవలసిన బాధ్యత మనది. ఆహార సమస్య విషయంలో రాష్ట్రంలో బంజరు భూముల పంపకం విషయంలో లాండ్ రిఫారమ్సు విషయంలో అగ్రికల్చరు లాబరు డిమాండ్సు విషయంలో ఇండస్ట్రియల్ లేబరు విషయంలో ఇండస్ట్రియల్ పీస్ మెయింటెయిన్ చేయడంలో పెట్టుబడి దారుల చెప్పు చేతలలో ఉండే మనుష్యులు కాకుండా కార్మికుల హక్కుల రక్షణకోసం ప్రొడక్షను పెంచడం కోసం ప్రభుత్వం అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్సు తీసుకు రావాలి. రీజియనల్ యింబ్యాలెన్సు పోగొట్టాలని రీజియనల్ ఫీలింగ్సు రాకుండా ఉండడానికి ఏ రీజియన్‌కి కేటాయించిన డబ్బు ఆ రీజియన్‌కి యివ్వాలి. ఆ దృష్టితో పని చేయాలని చేస్తారని పని చేయని ఎడల తప్పని సరిగా ప్రజా ఒత్తిడి ప్రజా ఉద్యమాన్ని ఎదుర్కొనవలసి వస్తుందని కాషన్ మనవి చేస్తున్నాను. డబ్బును వెచ్చించడంలో ఆర్థిక మంత్రి గారు వేయి కళ్ళతో కార్యక్రమాలు చేస్తారని చివరగా ఒక మాట చెప్పి ముగిస్తాను. డిమాండ్సు అన్నీ అసెంబ్లీలో పాసవుతాయి. ఏ శాఖకు సంబంధించిన

డిమాండ్సు ఆ డిపార్టుమెంట్సు ఖర్చుపెట్టడానికి రెండు మాసాలు ఫ్రీడం ఇవ్వాలి. ప్రతి దానికి ఫైనాన్సు సెక్రటరీని పర్మిషను అడగాలంటే పనులు జరగక ఫండ్సులాప్సు ఔతాయి. హెడ్సుకి స్వాతంత్రం యిచ్చి కౌంటర్ చెక్సు పెట్టి పని చేయకపోతే జాప్యానికి తగాదాలకు దారి తీస్తుందని ఈ విషయంలో రంగారెడ్డిగారు ఆలోచించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, ఈ రోజు అప్రొప్రియేషన్ బిల్లు మీద రంగారెడ్డి గారు ప్రతిపాదించిన దానిమీద చర్చ సందర్భంలో కొద్దిగా మాత్రం సూచనలు చేసి వదిలిపెడతాను. ఏప్రిల్ 11వ తేది లోపల సీలింగు ఆక్టునుసరించి డిక్లరేషన్సు సబ్మిటు చేయాలి అని రైతాంగాన్ని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సందర్భంలో ప్రభుత్వ దృష్టికి ఒక ముఖ్యమైన విషయం తీసుకురావలసిన అవసరం ఉంది. డిక్లరేషన్సు యివ్వవలసిన బాధ్యత రైతాంగం మీద పెట్టారు. రైతులలో ఎంతమంది చదువుకున్నవారున్నారో రైతు అయినటువంటి రంగారెడ్డిగారికి తెలుసును. కరణాల దగ్గరకు పోయి సర్వే నంబరు, తరాలు, యివన్నీ వ్రాయాలి. అంతేకాదు. హైపాతికేషను ఉంటే స్టేటుబ్యాంకుకి కో-ఆపరేటివ్ బ్యాంక్‌కి పోయి కాలమ్సు కూడా ఫిలప్ చేయవలసి ఉంది. ఇది చిన్న విషయం కాదు. రైతుల దగ్గరకు అధికారులే వచ్చి ఫారమ్సు ఫిలప్‌చేసి యిస్తే తప్ప రైతులు ఫిలప్ చేసే పరిస్థితిలో లేరు. కరణాల మీద పూర్తిగా ఆధారపడి ఫారము ఫిలప్ చేయవలసిన అవసరం ఉంది. పీనల్ సెక్షను కూడా పెట్టారు. ఎలాంటి పొరపాటు జరిగినా రైతు శిక్షార్హుడవుతాడు. రైతులపై పీనల్ క్లాజు ఉపయోగిస్తే ప్రమాతంలో పడతారు ప్రభుత్వం ఏ సర్వే నంబరులో ఏ రైతు ఉన్నాడో ప్రభుత్వమే నోటిపై చేస్తే ఆ నోటిఫికేషను చూచి ఫిలప్ చేసి సబ్‌మిట్ చేస్తారు. కేవలం కరణాల మీద ఆధారపడి సబ్‌మిట్ చేస్తే అందులో పొరపాటు ఉంటే శిక్షార్హులౌతారు. ప్రమాదంలో పడతారు. ఏప్రిల్ 11 వరకు మాత్రమే టైము ఉంది. ఏ పరిస్థితిలో కూడా డిక్లరేషను ఫారం సబ్మిటు చేసినవారు 10% యిప్పటికి ఉన్నట్లు కనిపించడంలేదు. గడువు ఏప్రిల్ నెలాఖరు కైనా పొడిగించాలి. ఎక్కువ టైము అడిగితే అనుమానాలు కలగవచ్చు. ఎవరూ కూడా వెనుకంజ వేయడానికి పూనుకోవడంలేదు. ఈ భూసంస్కరణల చట్టం అమలుపరచాలనే చెబుతారు. ఏ పరిస్థితిలో కూడా 20 రోజులైనా గడువు యిచ్చి రైతాంగానికి ప్రభుత్వం తోడ్పడి డిక్లరేషను ఫారమ్సు ఫిలప్ చేయడానికి అవకాశం యిస్తే తప్ప బర్డెన్ రైతాంగం మీద వేసి చిత్రహింసలు పెట్టినవారౌతారు. ఏ పరిస్థితి లోను పూర్తి చేసి యివ్వలేరు. ఏప్రిలు 11వ తేదీ పూర్తిచేసి యివ్వకపోయినా శిక్షకు అర్హులు ఔతారు. అమాయకులైన రైతాంగానికి యిన్ఫర్మేషను సరఫరా చేసి సర్వే నంబరు పట్టా నంబరు నోటిఫై చేసి వారికి యిన్ఫర్మేషను పూర్తిగా యిచ్చి భర్తి చేయించి తోడ్పడి సంస్కరణలను అమలు జరపాలని కోరుతున్నాను. ప్రభుత్వం హైదరాబాద్‌లో నిజాం ఆర్థోపేడిక్ హాస్పిటల్ తీసుకుని కోటి రూపాయలు వెచ్చించి డెవలప్ చేస్తారని రాజమల్లు గారు అసెంబ్లిలో సమాధానం చెప్పడం జరిగింది. ఆర్థోపేడిక్ హాస్పిటల్ బ్రహ్మాండమైన పద్ధతిలో జరుగుతున్నది. ఆ హాస్పిటల్‌లో రంగారెడ్డిగారు అనే సర్జెన్ ఎక్స్‌పర్టు అయినవారున్నారు. అతనివల్ల అన్ని రాష్ట్రముల వారు యిక్కడకు వచ్చి చికిత్స చేయించుకొని బాగు పడుతున్నారు.

అక్కడ చాలా క్లీన్‌గా ఉంచుతున్నారు. ఒక సిగరెట్టుముక్క కూడా కనిపించదు. అంత శుభ్రంగా ఉంటుంది. దానిని జనరల్ హాస్పిటల్‌గా మార్చి అన్ని రకాల పేషెంట్సును ట్రీట్ చేద్దామనుకుంటే చాలదు. దానిని ప్రభుత్వం తీసుకోవద్దనడం లేదు. దాని చుట్టుప్రక్కలనున్న భూమిని అక్వయిరు చేసి బిల్డింగ్సు కట్టించి ఎక్కువ వార్డ్సు పెట్టి అన్ని సదుపాయాలు కల్పించి, మాడరన్ ఎక్విప్‌మెంటు పెట్టి వెల్లూరు హాస్పిటల్‌లో ఉన్నట్లు ఆర్టిఫిషియల్ కిడ్నీ ఎక్విప్‌మెంటు తీసుకువచ్చి పెట్టి బాగా ఎక్విప్ చేస్తే బాగుంటుంది. ఏ పరిస్థితులలో కూడా రంగారెడ్డి గారి సర్వీసెస్‌ను గుర్తించవలసిన అవసరం ఉంది. ఆ హాస్పిటల్‌ను అభివృద్ధిచేయాలని కోరుతున్నాను. ఇక మన రాజమల్లు గారు చెబుతూనే ఉన్నారు. డి.ఎం.ఎస్. గారి విషయం ఒక సమస్యగా తయారైనది. శాసన సభ్యులలో 288 మందిలో 250 పైన ఆవేదన వెలిబుచ్చిన విషయం. అంత స్పష్టంగా కనిపిస్తున్నా కూడా జూనియర్‌ను కన్‌టిన్యూ చేస్తూ సీనియర్‌ను క్రిందికి నెట్టేశారు. ఆరోపణలు రుజువు కాలేదని ఒప్పుకుంటూ సర్వీసెస్ విషయంలో డి.ఎం.ఎస్. స్వామిగారి కంట్రోలులో పెట్టడం అన్యాయం. దానిని సరిచేసుకోవాలి. రెండు రోజులే కదా యిక అసెంబ్లి ఉండేది. ఎవరూ అడిగేవారు లేరు కదా అని అనుకుంటే ఘోరమైన విషయం. అందువల్ల వెంటనే సర్దుకోమని కోరుతున్నాను.

11.40 a.m. 1973 డిసెంబరు ఆఖరు వరకు కట్టిన హల్లర్స్, షెల్లర్స్‌కి లైసెన్సులు యిచ్చారు. అప్పుడు కొంతమంది కట్టివుండి, సకాలములో అప్లయి చేసుకొనని లైసెన్సులు నిలిచివున్నవి. 1974 లో కట్టినా ప్రభుత్వానికి వచ్చే యిబ్బంది లేదు. ఎవరైతే హోర్డర్స్ కాకుండా వుంటారో, చిన్నరైతులుగా వుండి హల్లర్స్, షెల్లర్స్ పెట్టుకొంటారో వారికి ప్రోత్సాహము యిచ్చి లైసెన్సులు యివ్వాలని కోరుతున్నాను. పవరు కట్ వల్ల వ్యవసాయమంతా దెబ్బతినే పరిస్థితి వచ్చినది. రాత్రిళ్లు కరెంటు యిస్తున్నారు. పగలు యివ్వడములేదు. హైబ్రీడ్ జవర్ వంటి పంటలు దెబ్బ తింటున్నవి. ప్రత్తి ఉత్పత్తిదారులవద్ద వున్న ప్రత్తి అట్లాగే వున్నది వచ్చే సంవత్సరంలో వేసే రైతు వుండడు. అడిషనల్ వెట్ అసెస్‌మెంటు 8 నెలలు నీరు వున్న సోర్సెస్‌కి మాత్రమే వర్తిస్తుందన్నారు. 4 నెలలు, 6 నెలలు నీరు వున్న సోర్సెస్‌ని కూడ గెజిట్‌లో ప్రకటించడము జరిగింది. ఒంగోలులో గాని, నెల్లూరులో కాని 4 నెలలు నీరువున్న సోర్సెస్ అన్నింటిని అడిషనల్ వెట్ అసెస్‌మెంటు క్రిందకు వచ్చేటట్లు కలెక్టర్లు ప్రకటించడము జరిగింది. ఇది చాల అన్యాయము. వాటిపైన అదనపు భారము పడకుండా వుండేటట్లు చేయకపోతే రైతులు దెబ్బతినే పరిస్థితి వస్తుంది. మార్చి నెలాఖరులోపల లోను పే చేస్తే పీనల్ ఇంటరెస్టు వెయివ్ చేయ డానికి సిద్ధపడినారు. అనేక ప్రాంతాలలో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినవి. పైరు పంట చేతికి వచ్చేవరకయినా రైతులకు టైము యివ్వాలని కోరుతున్నాను. డిసెంబరు ఆఖరువరకు టైము యివ్వాలి. పీనల్ ఇంటరెస్టుని వెయివ్ చేయాలని కోరుతున్నాను. గోల్డ్‌స్మిత్స్‌కి వున్న వృత్తులు పోయాయి. వారిని ఆదుకొనవలసిన బాధ్యత ప్రభు త్వముపైన వుంది. వారికి బంజరుభూములను కేటాయించవలసిన అవసరమువుంది. షెడ్యూల్డ్‌కాస్ట్సు, షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కి చదువులలోను, ఎంప్లాయిమెంటు విషయము లోను ఎటువంటి అవకాశాలు యిస్తున్నారో, స్కాలర్‌షిప్స్ యిస్తున్నారో అటువంటి

అవకాశాలు వీరి పిల్లలకు కూడా ప్రసాదించడము న్యాయము. వారికి ప్రభుత్వము అప్పులు యిచ్చినది. ఆ అప్పుపైన ఇంటరెస్టు తీసివేస్తే బాగుంటుంది. జెన్యుయిన్ కేసుల విషయములో అసలును కూడ వెయివ్ చేస్తే బాగుంటుంది. వారు చాలా యిబ్బందులలో వున్నారని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎ అప్పన్నదొర (విజయనగరం) :—అధ్యక్షా, విశాఖపట్టణము జిల్లాకు సంబంధించిన కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తాను విశాఖ జిల్లా చాల వెనుకపడిన జిల్లా అని మొదటినుంచి ప్రభుత్వదృష్టికి తీసుకువస్తూనే వున్నాము. సామాన్యమైన నీటి వనరులు కొద్దిగా వున్నప్పటికి స్వాతంత్ర్యము వచ్చి 27 సంవత్సరాలు అయినా వ్యవసాయానికి ఉపయోగపడే ప్రాజెక్టులు తీసుకొన్నట్లు ఎక్కడా కన్పించడములేదు. చాల విచారకరమైన విషయము. గంభీరగడ్డమీద మామిళ్ల రిజర్వాయరు, గుడిపాడు రిజర్వాయర్ మొదలైనవాటి గురించి క్రిందవున్న రెవెన్యూ, సి. డబ్ల్యు. డి. అధికారులు పరిశోధన చేసి గవర్నమెంటుకు పంపిస్తే తిరిగి క్వెరీస్ వేసి వెనుకకు పంపించడముతో 20 సంవత్సరాలుగా కాలయాపన జరుగుతున్నది. ఏ ఒక్క ప్రాజెక్టు అమలులో పెట్టలేదని చెప్పడానికి విచారంగా వుంది. 1, 2 ప్రాజెక్టులు తీసుకున్నా 10 సం: ల నుంచి పూర్తి చేయకపోవడము విచారకరము. విశాఖ జిల్లాలో వున్న అటువంటి వర్క్సుని త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాయి. సివిల్ సప్లయిస్‌కి సంబంధించి అన్ని జిల్లాల్లో వున్న ఒడుదుడుకులగురించి అనేకమంది మిత్రులు చెప్పారు. సమస్య తీరడము లేదు. ప్రభుత్వము రేషన్‌షాప్స్‌ని కొన్ని చోట్ల పెట్టారు. ఎందుకు పెట్టారో అర్థముకాదు. గ్రామములో 4వేల జనాభా వున్నా, 3వేల జనాభా వున్నా, 1000 జనాభావున్నా 2, 3 బస్తీలకు యివ్వడము జరుగుతున్నది. ప్రజలకు యిచ్చే రేషన్సు అందుతున్నావా లేదా చూసేది కన్పించడము లేదు. మనిషికి రెండు కిలోలు యివ్వాలంటారు. డీలర్లు గ్రామానికి సరుకు తీసుకు వెడుతున్నారా లేదా, మధ్య అమ్మకం చేస్తున్నారా అనేది ప్రభుత్వానికి తెలుసు. తెలిసినప్పటికి దానిగురించి శ్రద్ధ తీసుకొన్నట్లు కన్పించదు. ఎంక్వయిరీ చేయడం లేదు. గత సంవత్సరంలో గేట్స్ రద్దు చేస్తామన్నారు. కొన్ని జిల్లాలనుంచి ఫ్రీ మూవ్‌మెంటు జరుగుతున్నది. ప్రజల ఆందోళన తగ్గుతుంది అన్నారు. దానికి ప్రజలు సంతోషించారు. కాని మరల గేట్స్ వుండమువల్ల గ్రామమునుంచి గ్రామానికి పోవాలన్నా, తాలూకా నుంచి యింకొక తాలూకాకు 1. 2 బస్తాలు తీసుకుపోవాలన్నా తీసుకువెళ్ళే పరిస్థితి లేదు. ఎన్నో యిక్కట్లకు లోనవుతున్నారు. ఎన్నిసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా ఫలితం కన్పించడము లేదు. ఎరువుల పంపకము విషయములో ప్రభుత్వ దృష్టికి అనేకసార్లు తీసుకువస్తున్నాము. గత సంవత్సరము కార్డు సిస్టమ్ అని పెట్టారు. సక్రమముగా రైతుకు భూమి ఎంత వుందనేది కార్డులో నింపుతారు. సక్రమముగా పంపకమవుతాయి అని అనుకొన్నాము. ఏ గ్రామములో ఎంత విస్తీర్ణము వుంది. పల్లము ఎంత, మెట్టఎంత, ఎంతమంది రైతులు వున్నారు అనే వివరాలన్నీ తాలూకా లెవెల్‌లో వుంటాయి. గ్రామములో 4000 ఎకరాలు వుంటే 150 కార్డులు యిస్తున్నారు. మిగతా భూమికి కార్డులు కన్పించవు. అంటే భూమి వున్నట్లా లేనట్లా? వారికి యిస్తున్నారా లేదా అనేది ఆలోచించాలి. గత సంవత్సరము మా భీమునిపట్నం

ఏరియాలో రిగ్స్ యిచ్చారు. సమితి ఏరియాలో 120 గ్రామాలుంటాయి. 20, 25 గ్రామాలలో రిగ్స్ ఏర్పాటు చేశారు. ఎంతకాలము పనిచేసినవి, ఎంత కాలము ప్రజలకు నీటి సౌకర్యము ఏర్పడినది ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను. 2 మాసాలలో ఒక మాసము రిగ్స్ పనిచేయక పోవుటవల్ల నీరు లేక ప్రజలు యిబ్బంది పడిన పరిస్థితివుంది. గ్రామానికి 10 000 రూపాయలు ఖర్చు పెడుతున్నారు. వృధా అనిపిస్తున్నది. అందువల్ల శాశ్వతముగా నీటి ఎద్దడి లేకుండా ఏర్పాటు చేయాలనేది ఆలోచించి చేయాలని మనవి చేస్తున్నాను. గ్రామాలలో అక్కడక్కడ నూతులు తీస్తున్నారు. 30 అడుగులు తీస్తారు. వేసవి వచ్చేటప్పటికి భూమిలో నీరు లేక ఎండిపోతూ వుంటాయి. నూతికి 4, 5 వేలు ఖర్చు పెడుతూ వుంటారు. అలాంటి ప్రాంతాలలో రిగ్స్ వేసి నీరు సప్లయి చేస్తే బాగుంటుంది. రిగ్స్ వేయడానికి మార్గము లేనిచోట నూతుల ద్వారానో, మరొక మార్గముద్వారానో నీరు అందిస్తే తప్ప లేకపోతే ప్రజలు యిబ్బందులకు లోనుఅవుతున్నారని మనవి చేస్తున్నాను.

11.50. a.m. మాది సీషోర్ ప్రాంతం. మత్స్య పారిశ్రామికులు చాలామంది వున్నారు. వారు ట్రయిబల్స్ కంటె రిజర్వ్‌డ్ కమ్యూనిటీస్ కంటే వెనుకబడివున్నారు. వారికి యింతవరకు ఎట్టి ఫెసిలిటీస్ కలుగ చేయలేదు. ప్రభుత్వం వుదారంగా గ్రాంట్సు సాంక్షన్ చేసి వారికి హౌసింగు స్కీమ్సు పెట్టాలని కోరుతున్నాను. భీమునిపట్నం కోర్టు బిల్డింగు లేదు, మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టు పెట్టి పది సంవత్సరాలు అయింది, మొన్న ఆందోళనలో రెంటెడ్ బిల్డింగుకు నిప్పు పెట్టి తగలబెట్టారు. యింతవరకు భవన నిర్మాణం చేయలేదు. దానికొరకు స్థలం సేకరించి భవనం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. భూసంస్కరణల విషయం శ్రీనివాసులురెడ్డి గారు చెప్పారు, రైతులు స్వయంగా డిక్లరేషను యివ్వాలని వుంది. జమీందారీ విధానం రద్దు అయిపోయిన తరువాత 53 లో సర్వే సెటిల్‌మెంటు జరిగిన విషయం తమకు తెలుసు. 72 వ సంవత్సరములో భూములకు సంబంధించిన ల్యాండ్ రిజిస్టర్సు సీల్ చేయబడి ఆ రికార్డ్సు అన్ని ప్రభుత్వ స్వాధీనములో వున్నవి, గ్రామీణ రైతులకు నూటికి 80 మందికి చదువు రాదు. స్వయంగా వారి భూముల తాలూకు సర్వే నెంబర్సు డిక్లరేషను యివ్వాలంటే కష్టం. కనుక ప్రభుత్వమే నేరుగా ఏ రైతుకు ఎంత భూమి వుంది అనే విషయం తెలియపరిచి రైతులచేత డిక్లరేషన్ పుచ్చుకుంటే బాగుంటుంది. కొన్ని వందల సంవత్సరాల నుండి రైతులు యీ భూములు సంపాదించుకుంటే అది నేరమని తోస్తున్నది. భూములు సంపాదించుకుంటే చట్ట చివరకు వారు జరిమానాకు లోను కావడం అంటే హాస్యాస్పదమైన విషయం. కనుక డిక్లరేషనుకు సంబంధించిన వ్యవహారం ప్రభుత్వమే నడిపించాలి. 11 వ తేదీ అని పెట్టారు. 12 నుండి ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభం అవుతాయి, అందరు యీ కార్యక్రమాలలో నిమగ్నులు అయివుంటారు, అందుకని దీనిని ఏప్రిల్ నెలాఖరుకు పొడిగించాలి. నేరం చేసింది గాదు, రైతులు భూములు సంపాదించుకోవడం పొరపాటు అని నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదు. ప్రభుత్వం ఆలోచించి రైతుల తాలూకు బాధ్యతను ప్రభుత్వం గుర్తించి నిర్ణయం చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. ఓంకార్ :— అధ్యక్షా, రెండు నెలలపాటు సమావేశం జరిగింది. బడ్జెటు పాసు అయిన తరువాత గ్రామాలలోని ప్రజలకు ఏమి తీసుకు వెడుతున్నాము.

ఆహారధాన్యాల ధరలు తగ్గినవా ? కనీసం మంచినీళ్లు అయినా తీసుకుపోతున్నామా ? ఏమీ లేదు. పైగా ప్రభుత్వం మేము చెప్పినటువంటి సలహాలను పాటించకుండా చేసిన పని ఫలితంగా ధరలు పెరగడం, పన్నుల భారం పడడం తప్ప మరేమి లేదు. ప్రతి నిత్యం చూస్తున్నాం నానా రకాల దౌర్జన్యాలు భూస్వాములు పాలకవర్గం చేస్తున్నది. ప్రభుత్వములో పేరుకుపోయిన అవినీతి గురించి ఎన్నిసార్లు చెప్పినప్పటికీ చేస్తామని చెప్పడమేగాని కాంక్రీటుగా పరిశీలించి చేసింది ఏమీలేదు. రెండు వుదాహరణలు చెబుతాను, కనీసం వాటిమీద చర్యలు తీసుకుంటారనుకుంటాను. ఒకటి. సి. ఎస్. సుబ్బారావు అనే ఆయన యిదివరకు ఎస్ సి ఎ.ఆర్.టిలో ఫీల్డ్ ఆఫీసరుగా పనిచేశారు, వారిమీద మిస్‌ఎప్రోప్రియేషన్ చార్జెస్ చాలా వుండినవి. ఎంక్వయిరీకూడ జరిగింది. వారు తిన్న డబ్బును వసూలు చేయడం జరిగింది. కాని ఆ తరువాత వీరే మళ్లీ ఉస్మానియా యూనివర్శిటీలో డీన్ ఆఫ్ ఎడ్యుకేషన్‌గా ప్రమోట్ కావడం ఆ తరువాత కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషనుకు ప్రిన్సిపాల్ కావడం ఆ తరువాత పెద్ద ఎత్తున జన ఆందోళన జరిగిన తరువాత డీప్రమోట్ కావడం జరిగింది యీరోజు వరకు అన్ని వైపుల నుండి కంప్లేంట్సు వస్తున్నాయి పార్లమెంటు సభ్యులు ఎం.ఎల్.ఏలు కూడా కంప్లేంటు యిచ్చారు. ఏండ్లు గడచినప్పటికీ యి రోజు వరకు ఆయన తప్పు చేసినాడా నిర్దోషా అనేది తేల్చకుండా వున్నారు. అట్లాగే ఎం. వి రాజగోపాల్ వ్యవహారం. వాకాడు హాస్టల్సు వ్యవహార వేణుగోపాల్‌గారు అ మేనేజ్‌మెంటు చేసిన తప్పులు చెబితే వీరు పోయి ఆ చేసిన తప్పులు మేనేజ్‌మెంటువి ఏమీ లేవని వేణుగోపాల్ గారు పక్షపాతంగా వ్యవహరించినాడని అర్థం వచ్చే విధంగా వ్రాశాడు. బజార్లో పెడితే ఏ పిల్లవాడికి అయినా అర్థం అవుతుంది; మేనేజ్‌మెంటు వైపు వకాల్తా పుచ్చుకున్న ఏజంటు వ్రాసే వ్రాతలు తప్ప మరేమిగాదు. యం. నారాయణ వ్యక్తి కొన్ని సంవత్సరాల నుండి తనకు జరిగిన అన్యాయం చెప్పడమే గాకుండా విద్యా శాఖలో ఫున్న కుళ్లును అంతా బయట పెట్టాడు, దాని గురించి పది మంది ఎం ఎల్.ఏలు లెటర్సు వ్రాశారు, తప్పులు వున్నాయో లేవో తేల్చకుండా నానపెడుతున్నారు. గన్నవరం పంచాయతీ సమితిలో యిప్పటికే నిరాహార దీక్షలు ధర్నాలు జరుగుతున్నాయి. విద్యా సంవత్సరము మధ్య అడ్డగోలుగా ట్రాన్స్‌ఫర్లు జరుపకూడదు అని వుత్తర్వులు వున్నప్పటికీ వాటికి భిన్నంగా ట్రాన్స్‌ఫర్లు చేశారు, వారు పెట్టుకున్న విన్నపాలు మీ ద్వారా ప్రభుత్వానికి అందజేస్తున్నాను. వారు మంత్రులకు మెమొరాండమ్సు యిచ్చుకున్నారు. ఈరోజు వరకు పట్టించుకున్న నాథుడు లేడు. గుంటూరు జిల్లాలో పి. వెంకటపతిగారి నాయకత్వాన పొగాకు పత్తి రైతుల మహాసభలు జరిపి యాక్షన్ కమిటీ ఏర్పడి తీవ్రమైన ఆందోళనలు, ధర్నాలు జరుపుతున్నారు, వారి సమస్యలను నిర్దుష్టంగా పరిష్కరించడానికి ఏవిధమైన చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తూ అది చేస్తాం యిది చేస్తాం అని అంటున్నారు. పోతే సుమారు 85 కోట్లకు సంబంధించిన సప్లిమెంటరీ బడ్జెటును పెట్టారు, 85 కోట్లలో ఒక కోటి చార్జుడ్, 84 కోట్లు ఓటెడ్, మేము ఓటు వేసినా వేయకున్నా వారికి మెజారిటి వుంది నెగ్గుతుంది, కాని 85 కోట్లు అదనంగా ఖర్చుచేశారుగదా, తునికి ఆకు కూలీలకు వంద ఆకులు గల కట్టకు పదిపైసలు అదనంగా యివ్వమంటే యివ్వడంలేదు, మొత్తం సంవత్సరం అంతా యిచ్చినా ఒక కోటి రూపాయలకంటే ఎక్కువగాదు. ఇంతకుముందు ఒకకోటి రూపాయలు వచ్చే ఆదాయం 4 కోట్లకు

పెరిగింది, 4 కోట్ల నుంచి ఒకకోటి వ్యయమంటే పట్టించుకోవడం లేదు, కనీసం యిప్పుడైనా పెంచాలని మనవిచేస్తున్నాను. ఎస్టిమేట్సు కమిటీ చేసిన రికమండేషను వుంది, దానిని పాటించాలని వారికి పదిపైసలు పెంచాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్) :—అధ్యక్షా, మొత్తంమీద రాష్ట్రానికి సంబంధించిన 760 కోట్ల డబ్బును తిజోరిలో పెట్టి ఆర్థిక శాఖా మంత్రిగారికి యీ శాసనసభ అందజేస్తున్నది ఈ డిమాండ్సు సందర్భములో ఆయా శాఖల విషయాలలో ఏవైతే సభ్యులు తమ అభిప్రాయాలు వెలిబుచ్చారో అవి అన్ని కొంతమంది మంత్రులు అయినా జాగ్రత్తగా విని వుంటారనుకుంటున్నాను. ఏ శాఖలో చూచినా దుర్వినియోగం ఎక్కువగా జరిగింది, దానిని ఖండించే పరిస్థితిలో మంత్రులు లేరన్న సంగతి యీ శాసనసభకు స్పష్టం అయింది. అంతేగాక లంచగొండితనమును గూర్చి ఎంత చెప్పినా తక్కువగావుంది. దినదినానికి కరువు పరిస్థితులను బట్టి ఎట్లాగైతే వుద్యోగస్తులు టి.ఎ. డి.ఎ.లు అధికంగా యివ్వాలి అంటున్నారో అట్లాగే లంచం తీసుకునేవారు డబుల్ చేయాలి అంటున్నారు. ఇది బహిరంగంగా జరుగుతున్న వ్యవహారం. ఈ విషయములో ఎంతవరకు ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోదో అంతవరకు యీ ప్రభుత్వం అప్రతిష్టపాలు అవుతుంది; ఈ ప్రభుత్వం నీతి నిజాయితీతో నడిపించాలనే వుద్దేశం వుంది అనడానికి ఆస్కారం లేకుండా పోతుందనే మాట సుస్పష్టం. తగిన స్టెప్స్ తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వుంది, అలాంటి స్టెప్స్ తీసుకున్నప్పుడు ప్రజా ప్రతినిధులు మీ వెనుకాల వుండి తప్పకుండా మీకు సపోర్టు యిస్తారనే విషయం మరిచిపోకూడదు. ఇందులో దాదాపు అరవ భాగము విద్యపైన వెచ్చిస్తున్నాము. నిజంగా విచారముతో చెప్పవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రజల రక్తమాంసాలను పీల్చి పిప్పిచేసి వసూలు చేసినటువంటి యింత
12. Noon డబ్బు ఏమాత్రం సద్వినియోగం కాకుండా పోతుందని బాధపడవలసి వస్తున్నది. విద్యార్థులలో అసంతృప్తి, క్రమశిక్షణారాహిత్యము, ఉపాధ్యాయులలో అసంతృప్తి, క్రమశిక్షణారాహిత్యం పెంపొందడానికి యీ డబ్బు తోడ్పడుతుందే కాని సక్రమంగా విద్యకు మాత్రం తోడ్పడడంలేదు. అయిదారు సంవత్సరాలుగా విద్యారంగంలో ఉన్న విప్లవం ఇంకముందు కనుక ఉండీ ఉంటే మన రాష్ట్రంలో ఉన్న ఐ.ఏ.యస్. అధికారులు కాని, హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్సు కాని యీ రకమయిన మనుష్యులుగా ఉండలేకపోయే వారు. యీ విషయంలో యీ అసంతృప్తి, క్రమశిక్షణారాహిత్యం పోగొట్టడానికి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌నే కాకుండా విద్యావంతులను కూడా సమకూర్చి అవసరమయితే సమావేశాలు ఏర్పాటు చేసి ఉభయులను విద్యార్థులను. ఉపాధ్యాయులను అసంతృప్తి నుంచి దూరంచేసి విద్యార్థులకు సక్రమమయిన విద్య అందించే అవకాశం ఉంటే యీ డబ్బు సద్వినియోగం అవుతుందని నా అభిప్రాయం. అందుకు ప్రయత్నం చేయాలి. తరువాత విద్యుచ్ఛక్తి పయిన మనం ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నాము. కాని పవరు మాత్రం మనకు సక్రమంగా సప్లయి అవడంలేదు. ఎక్కడయితే గ్రామాలలో వ్యవసాయానికి పవరు అవసరం ఉందో, మంచినీటి సప్లయికి పంపుద్వారా నీరు సప్లయి చేయవలసిన చోట్లకు పవరు సప్లయి కావడంలేదు. మూడు నాలుగు గంటలు పవరు ఉండనందువలన మంచినీరు

కూడా ఉండడం లేదు. యీ విషయంలో ముఖ్యమంత్రిగారు పవరు మంత్రిగారు అవసరమయితే కొన్ని ఇండస్ట్రీస్‌కు పవరు ఆపుచేసి రైతులకు మంచినీటి సౌకర్యం కల్పించడానికి తప్పకుండా పవరు సప్లయి చేస్తామని వాగ్దానాలు చేశారు. కాని వారి వాగ్దానాలు అమలు జరగడంలేదు. యీ విషయంలో ప్రభుత్వం ఉదాసీనత చూపకుండా వారిచ్చిన హామీలు అమలుచేసేట్లుగా చూడాలి. మూడవశాఖ ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నది ప్రజారోగ్య శాఖ యీ శాఖ గురించి సభ్యులు చెప్పారు. యీ శాఖ చాలా అధ్వాన్న స్థితిలో ఉందని సభ్యులు అంటే సమగ్రంగా చేస్తామని అంటున్నారు. కాని యీ ప్రభుత్వం వచ్చిన తరువాత వేరే మార్గాలు అవలంభిస్తున్నారు కాని సమగ్రమయిన మార్పులు మాత్రం రాలేదు. ఇలాగయితే ప్రజలు ఇబ్బందులు పడడం, నాగరికత రోజులలో ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటూ యీ ప్రభుత్వం చెప్పే మాటలకు ఎంత విలువ ఉంటుందో ప్రజలు ఏమనుకుంటారో ఆలోచించాలి. తరువాత మనకు ఇప్పుడు కార్పొరేషను ఉంది. ఇందులో 311 తరగతుల ఉద్యోగాలున్నాయి. యీ ఉద్యోగస్థుల గోడు ఎవరూ పట్టించుకోవడం లేదు. మంత్రిగారయిన చల్లా సుబ్బారాయుడుగారికి ఈ శాఖ అప్పగించారు. వారు ఎలుగెత్తి చెబుతారు. సభ్యులకంటె రెట్టింపు గొంతులో అరుస్తూ అసత్య విషయాలు చెబుతున్నారు. వారు సత్యదూరమయిన విషయాలు చెబుతున్నారేకాని సాధకబాధకాలు అర్థం చేసుకుని ఏమీ చెప్పడంలేదు. వారు చెబుతున్న వాటిలో అయిదు శాతం కూడా అమలు చేయడంలేదు సివిల్ సప్లయిస్‌లో అన్నం పెట్టమంటె అన్నం బదులు సున్నం పెడుతున్నారు. రెండు మాసాలె కదా వారు ఏదో ఎలుగెత్తి చెబుతారని ముఖ్యమంత్రిగారు వారికి యీ శాఖ అప్పగించారు వారు ఏదో చెబుతారు గత బడ్జటు సమావేశంలో యన్. జి. వో.స్ హోం మెట్ల గురించి కాల్ ఎటెన్షను ఇచ్చాము. చర్చ కూడా జరిగింది. అది పరిశీలిస్తున్నామన్నారు. వెంటనే తప్పకుండా గడబిడ లేకుండా చేస్తామన్నారు కాని ఎక్కడివక్కడె ఇటుకలు ఉన్నచోటే ఉన్నాయి మట్టి ఉన్నచోటే ఉంది. ఉద్యోగులు బాధగా ఉన్నారు. దేశంలో ఉన్న 35 కార్పొరేషన్నులో లేని పరిస్థితి యీ కార్పొరేషనులో ఉంది ఇలాగే పరిస్థితి ఉంటె ఉద్యోగస్థులు రెచ్చిపోయి తిరుగుబాటు చేసే పరిస్థితి వస్తూంది, అధికారులు కాని మంత్రిగారు కాని అర్థం చేసుకుంటున్నట్లుగా లేదు, కాబట్టి వెంటనే ఉద్యోగస్థులను రప్పించి వారి ఇబ్బందులు తెలుసుకుని యీ సమస్య పరిష్కారం చేయాలి. తరువాత మా మహబూబ్‌నగరు జిల్లాలో జడ్‌చెర్ల తెలంగాణా మార్కెట్సులో తృతీయ స్థానం వహించినది. ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల వ్యాపారం అక్కడ జరుగుతుంది. మార్కటు ఏరియాలో గ్రామ పంచాయితీ స్థలం ఉంటే ఆది గ్రామ పంచాయితీవారు అక్షన్ చేశారు. అయిదు ప్లాట్స్‌కు అయిదు లక్షల రూ.లు డబ్బు వచ్చింది. మార్కటు కమిటీ తీర్మానం చేసి యీ మార్కటు మరొకచోట పెట్టాలని తీర్మానం చేశారు. రాజకీయాల మూలంగా కోట్ల రూపాయల వ్యాపారం చేసే మార్కటు స్థలాన్ని మార్చి అడవిలో మార్కటు పెట్టాలనడం ఘోరం. కొంతమంది సభ్యులు యీ తీర్మానాన్ని వ్యతిరేకించారు. మార్కటు మారిస్తే హర్తాళ్ కూడా చేశారు. నలగొండ జిల్లా రైతులు ఇప్పటికి మాల్ తెచ్చి అమ్ముకుంటున్నారు. ఇది ప్రజల సమస , ప్రజలను నిర్లక్ష్యం చేసి కమిటీలో అయిదు పది మంది మాట నెగ్గలేదని

హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా వ్యవహరిసూ ఇక్కడ మంత్రులచుట్టూ తిరుగుతూ అవకతవకలు చేస్తున్నారు. అలాగ మార్కెటు మారిస్తే విప్లవం ప్రభుత్వం తనకు తానే తెచ్చుకున్నట్లుగా అవుతుందని అలాంటి మార్పులు తేవద్దని ముఖ్యమంత్రి గారికి కమిటి సభ్యులు ఇచ్చిన మెమొరాండము వారికి ఇస్తున్నాను. ఇంతకుముందు శ్రీనివాసుల రెడ్డిగారు చెప్పినట్లుగా పీనల్ ఇంటరెస్టు విషయం యీ హవుస్‌లో చర్చించారు. అయితే ఇంకా కొంత టైము ఉందని ఇప్పుడే చెప్పడం ఎందుకని ముఖ్యమంత్రిగారు రెవిన్యూ మంత్రిగారు అనుకుంటున్నారేమో, యీ టైము జూను ఆఖరు వరకూ పొడిగిస్తే ఏమయినా అమ్ముకుని అప్పులు చెల్లించుకుంటారు కాబట్టి యీ గడువు 75 జూను ఆఖరువరకూ పొడిగించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

12-10 p. m.

శ్రీ ఎన్. వెంకటరత్నం:—అధ్యక్షా, ఈ పద్దుమీద గౌరవనీయులైన మంత్రి గారు వహిస్తున్నటువంటి బాధ్యత చాలా కష్టతరమైనటువంటిది. ఇతరులు ఎవరో చేసినటువంటి తప్పులకు సమాధానం చెప్పవలసినటువంటి బాధ్యత మన రంగారెడ్డి గారికి ఇచ్చారు. ఇది కష్టమైన విషయం. డబ్బు పెత్తనం వారి చేతులలో పెట్టుకున్నారు కాబట్టి వారే ఆ బాధ్యత తీసుకోవాలి. మన రంగారెడ్డిగారు ఇంత బాధ్యత పెట్టుకోకుండా కొంత సుఖపడే మార్గం నేను సూచిస్తాను ఈ ఫైనాన్సు డిపార్టుమెంటు బడ్జెటు ప్రిపేర్ చేసేటప్పుడే ఏ డిపార్టుమెంటుకు ఎంత ఇవ్వాలనేది నిర్ణయం చేస్తుంది. దానిని మన హౌసు పాస్‌చేసిన తరువాత మళ్లీ ప్రతీదానికి ఫైనాన్సు డిపార్టుమెంటుకు రిఫర్ చేయడం జరుగుతున్నది. అక్కడ మనకు కష్టం జరుగుతున్నది. కాబట్టి అలాగ కాకుండా ఫైనాన్సు అలాట్‌మెంటు డీసెంట్రలైజు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను డిపార్టుమెంటుకు మనం ఎలాట్ చేసిన తరువాత దానిని ఖర్చుచేసే అధికారం ఆ డిపార్టుమెంటుకు ఇచ్చి మాటి మాటికి ఫైనాన్సు డిపార్టుమెంటుకు రిఫర్‌చేసే అవకాశం లేకుండా ఉంటే రంగారెడ్డి గారు కొంచెము సుఖపడడానికి అవకాశం ఉంటుంది. ఫైనాన్సు డిపార్టుమెంటుకు రిఫర్‌చేసిన తరువాత అక్కడ చాలా ఆలస్యం జరుగుతున్నది. ఒక్కొక్కసారి మార్చి మొదటివారంలో డిస్‌పోజుచేసూ ఉంటాడు. దానివల్ల లాప్సు అయ్యే ప్రమాదం ఉంది. అది రాష్ట్రానికి చాలానష్టం. కాబట్టి ఈ ఫండ్సు ఎలాట్‌మెంటు డీసెంట్రలైజు చేయాలని మనవిచేస్తున్నాను. 760.29 కోట్లు రంగారెడ్డిగారికి స్వాధీనం చేస్తున్నాము కాబట్టి కొన్ని సూచనలు చేయవలసిన బాధ్యత మనకు ఉంటుంది. ఈ డిపార్టుమెంటులో జరిగేటటువంటి దుర్వినియోగాన్ని ఆపవలసిన అవసరం ఉంది. ఎవరోచేసిన తప్పులకు నేను ఏమి చేయగలనని ఫైనాన్సు మినిస్టరుగారు అనవచ్చును. ఏ డిపార్టుమెంటులో అయితే గవర్నమెంటు పాలసీకి వ్యతిరేకంగా దుర్వినియోగం జరుగుతున్నదో ఆ డిపార్టుమెంటుకు అలాట్‌మెంట్ ఇవ్వను అనే కంట్రోలు ఫైనాన్సు డిపార్టుమెంటుకు ఉండడం చాలా అవసరమని మనవిచేస్తున్నాను. ఎడ్యుకేషను ఉందనుకోండి. దాదాపుగా 115 కోట్లు ఎడ్యుకేషనుకు ఇచ్చాము. ఆ డిపార్టుమెంటులో ఎంతో దుబారా జరుగుతున్నది. ఇప్పుడు 50% అదనంగా మునిసిపాలిటీలకు కూడా ఇస్తున్నాము. వారు సక్రమంగా చేయకపోతే కష్టం. ఎవరైనా మిస్ బిహేవ్ చేస్తే నేను మీకు కోతపెడతాను అనే అధికారం ఫైనాన్సు మినిస్టరుగారి

ఉండాలి. ఇండస్ట్రీసులో మేనేజిమెంట్ వర్కర్సుమీద దాడులు చేస్తున్నారు. శ్రీ అంజయ్యగారు ఏమీ చేయలేకుండా ఉన్నారు. ప్రభుత్వం ఏమీ చేయలేని పరిస్థితులలో ఉన్నది. వారికి ఇచ్చే అలాట్‌మెంట్సు తగ్గించే పవరు మినిస్టరుగారు ఉంచుకోవాలి. ఇప్పుడు మునిసిపాలిటీలలో జరిగేటటువంటివి ఫైనాన్సు మినిస్టరుగారి దృష్టికి తీసుకొని రావడానికి వీలులేదు. వారి ప్రవర్తన బాగుండకపోతే అలాట్‌మెంటులో కోతపెట్టే అవకాశం ఫైనాన్సు మినిస్టరుగారికి ఉండాలి. ఇప్పుడు మునిసిపల్ మినిస్టరుగా శ్రీ సుబ్బారాయుడుగారు వచ్చిన తరువాత గుంటూరులో వారి బంధువులను కమీషనరుగా తీసుకొని వచ్చారు. వారు దాదాపు 25, 26 మందిని తమ కులానికి చెందినవారిని ట్రాన్స్‌ఫర్ చేసారు. చెప్పుకొనడానికి దిక్కులేదు. గుంటూరులో ఒక మార్కెట్ కావాలని ప్రజలందరూ ఒక పిటిషను పెడితే ఆ స్థలం వారి కులానికి సంబంధించినటువంటి మనిషిది కావడంచేత ఆ ప్రపోజలు డ్రాప్‌చేసారు. ఇటువంటివి ఎన్నో ఫైనాన్సు మినిస్టరుగారి దృష్టికి తేవచ్చు. కాబట్టి ఈ విషయం ఆలోచించాలని మనవిచేస్తున్నాను. కొన్ని విషయాలలో చాలా వేస్టుజరుగుతున్నది. దేశంలో నేరాలు జరిగితే మొత్తం ప్రభుత్వ యంత్రాంగాన్ని మనం వినియోగిస్తున్నాము. చిన్న దొంగతనం జరిగితే పోలీసు దగ్గరనుంచి హైకోర్టు జడ్జివరకు వినియోగిస్తున్నాము. ఎంతో ఖర్చు చేస్తున్నాము. ఎంతో ఖర్చుచేసి చివరిక్షణంలో విత్‌డ్రా చేస్తే ఇదంతా దుర్వినియోగం క్రిందకు వస్తుంది. మన సభలో కొన్ని విషయాలు చెప్పుకున్నాము. ఒక ఫోర్జరీ కేసులో కొంత విచారణ జరిగినతరువాత కేసు విత్‌డ్రా చేసుకున్నాము. ఖమ్మంలో ఒక మర్డరు కేసులో నలుగురికి శిక్షలు పడితే 2 మాసాలు జైలులో ఉండకుండానే బయటకు తీసుకొని వచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో జరిగినటువంటి ఒక కేసును మనవిచేస్తాను. 4, 5 గురు మీద రేప్, కిడ్నాపింగు—వీటన్నింటిమీద కేసుపెట్టి అసిస్టెంటు సెషను కమిట్ కాబడి 4, 5 రోజులు ట్రయల్ జరిగినతరువాత ఆల్ ఆఫ్ ఎ సడన్‌గా ఇక్కడనుంచి వైర్‌లెస్ మెసేజ్‌మీద కేసు విత్‌డ్రా చేసారు. ఇటువంటి వాటిలో రిపోర్టుచేసింది మొదలు కోర్టు విచారణకు వచ్చేప్పటికి ఎన్నోవేలు ప్రభుత్వానికి ఖర్చు అవుతుంది. దీనివల్ల చాలా దుబారా జరుగుతున్నది. కాబట్టి ఇలాగ జరుగకుండా చూడవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. సివిల్ కేసులలో కూడా ఈ కష్టం ఉంది. ఎవరో వారిమీదఉన్నటువంటి కక్షలమీద తప్పుడు ఆర్డర్సు పాస్‌చేస్తారు. తరువాత వారు కోర్టుకు వెళతారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో జడ్జిమెంట్సు వస్తున్నాయి. ప్రభుత్వోద్యోగి చేసిన పొరపాటుకు ప్రభుత్వం కొన్ని వేల రూపాయలు డామేజ్ క్రింద ఖర్చు చేయవలసి వస్తున్నది. ఈ రకమైనటువంటి దుబారాను ఆపాలి. ఈనాడు ప్రజా ప్రతినిధులైనటువంటి మంత్రులు చేసేటటువంటి పర్యటనలలో కూడా చాలా దుబారా జరుగుతున్నది. అది కూడా చూడాలి. అవసరమైనప్పుడు తప్ప మంత్రులు ఎక్కడా పర్యటన చేయరని ముఖ్యమంత్రిగారు అన్నారు. మంత్రులు చేసేటటువంటి పర్యటనలు మనం చూస్తే వాటిలో నూటికి 99 అనవసరమైన పర్యటనలుగా కనపిస్తున్నాయి. కాబట్టి ఇది కూడా ఫైనాన్సు మినిస్టరుగారి కంట్రోలులో పెట్టుకొని అవసరమైన పర్యటనలను మాత్రమే అప్రూవ్ చేసేటటువంటి పద్ధతి పెడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. దీనివల్ల టైము కూడా వేస్టు అవుతున్నది.

మంత్రిగారి దగ్గరకు వెళ్లిన ఫైల్సు తొందరగా రావు. ఈనాడు పన్నులు ఏ రకంగా వసూలు చేస్తున్నామో ఆలోచించండి. ప్రజలు చాలా ఇబ్బందులు పడి కడుతున్నారు. ఈ డబ్బును ప్రజలకు ఉపయోగపడే వాటికి ఖర్చు పెట్టాలి అడంబరాలకు ఉపయోగించేటటువంటి ట్రెండు ఈనాడు మన ప్రభుత్వంలో కనిపిస్తున్నది. అది తగ్గించుకొని అవసరమైన పనులకు వినియోగించడం మంచిది. కాబట్టి ఇది ఆలోచించాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. సూర్యనారాయణ (పాయకరావుపేట-ఎస్.సి.) :—అధ్యక్షా, గౌ. ఆర్థిక మంత్రిగారు ప్రవేశ పెట్టిన ఎప్రోప్రియేషన్ బిల్లును బలపరుస్తున్నాను. మన రాష్ట్రంలోని గ్రామాధికారుల సమస్యలు తమకు తెలియనివి కావు. వారు గ్రామ లెవెల్‌లో ఎంతో కాయ కష్టం పడాలి. వారికి అన్ని డిపార్టుమెంట్స్‌తో సంబంధం ఉంది. వారికి దినమంతా కార్యకలాపాలు ఉంటాయి విలేజ్ పోలీసుకు తక్కువ జీతం ఉన్నది, వారు కుటుంబముతో పిల్లలతో ఉంటూఉంటారు. వారికి నెలకు 45, 50 రు.లు జీతం ఇస్తున్నారు. వారికి యీ కరువు పరిస్థితితో 50 రు.లు చాలవు. ఆర్థిక మంత్రిగారు వారి కుటుంబము జీవనోపాధికి ఎక్కువగా సాలరీస్ ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. వారసత్వపు హక్కు మన ప్రభుత్వం తీసి వేసింది. తరతరాలబట్టి యీ వారసత్వపు హక్కు ఉంటూఉన్నది. వారికి రెండవ జీవనోపాధి లేదు. నేను చనిపోయిన తర్వాత, నా పిల్లలకు ఆ ఉద్యోగం రావాలి. ఆ కుటుంబం దానిమీద జీవించాలి. కాబట్టి వారసత్వపు హక్కు ఉండేట్లు చేయాలని కోరుతున్నాను. నేను విలేజ్ పోలీసు, వి. ఎం గా కూడా పనిచేశాను కాబట్టి గ్రామ లెవల్‌లో ఉన్న సాధక బాధకాలు నాకు తెలియును. కాబట్టి యీ సమస్య త్వరలో పరిష్కారం చేయాలని కోరుతున్నాను. మనం ఎక్కడనుండో పోలీసు జవాన్లను తీసుకువచ్చి—యీ అసెంబ్లీ ప్రాంతంలో పెడుతున్నాము. బయట నుండి వచ్చిన జవాన్లకు బత్తాలు ఇస్తున్నాము. అలాగా యీ అసెంబ్లీ జరిగే కాలంలో, ఇక్కడ పనిచేసే ప్రతి పోలీసు జవానుకు దినానికీ అదనంగా, 3 రు. 5 రు ఇస్తే వారు కష్ట పడకుండా పనిచేస్తారు. మైనర్ ఇరిగేషన్ వర్క్సు ఎక్కువ తీసుకొని చేయాలి. దేశంలో ఆహార ధాన్యాలు ఎక్కువగా పండించటానికి వ్యవసాయం ఎక్కువ కావటానికి మైనర్ ఇరిగేషన్ చాలా అవసరము. దీనికి తక్కువ మొత్తం కేటాయించారు. ఇందుకు ఎక్కువ కేటాయించి దేశంలో ఇరిగేషన్ వర్క్సు ఎక్కువ అమలు జరిపితే గాని యీ దేశం అభివృద్ధి కాదు. ఇవాళ దేశంలో కరువు కాటకాలతో బాధపడుతున్నాము. అనవసరంగా నీరు పోకుండా—చిన్నచిన్న ఇరిగేషన్ స్కీమ్సు తీసుకొని, ఎక్కడికక్కడ చిన్న చిన్న మొత్తాలతో కట్టలు కట్టి అక్కడ ఉన్న పొలాలకు నీరు మళ్లించటానికి డబ్బు కేటాయించి చేయిస్తే బాగుంటుంది. రోడ్స్ లేక పోయినా, ఎట్లాగో అట్లా కాలి బాటల మీద పోతాము. తిండి లేకపోతే బాధపడతాము. రోడ్స్ మొదలైన కార్యక్రమాలకు బదులు—ముందు ఇరిగేషన్ కార్యక్రమాలకు ఎక్కువ డబ్బు ఇచ్చి కరువు కాటకాలు లేకుండా చేయాలని కోరుతున్నాను. శిల్పకారులు ఉన్నారు. వీరు కొన్ని వందల కుటుంబాలు ఉన్నవి. ఈ శిల్పకారులు బహుకాలం నుండి చిత్రాలు చిత్రించేవారు. శిల్పాలు చెక్కేవారు. మన రాష్ట్రంలో ఉన్న శిల్పకారులను ప్రభుత్వం పోషించి వారికి కోపరేటివ్ బేసిస్‌మీద జీవనోపాధి కల్పించాలి.

గోరుతున్నాను. మన ఆర్థికమంత్రి గారు కళాకారులను చాలా ఆప్యాయతగా చూస్తుంటారు. ఈ కళాకారులు కొన్ని వేల కుటుంబాల వారు ఉన్నారు. తోలుబొమ్మలాటలు ఆడించేవారు, వీధి నాటకాలు ఆడేవారు ఉన్నారు. సురభి కంపెనీ ఉన్నది. నేను సురభి కంపెనీలో 5 సం.లు యాక్టు చేశాను. 1935 లో వారు నాటకం ఆడితే రు. 0-4-0 టికెట్ పెడితే అపుడు 500, 600 రు.లు ఆదాయం వచ్చేది అప్పుడు బియ్యం బస్తా 8, 9 రు.లు ఉండేది. ఇప్పుడు బియ్యం బస్తా 300 రు.లు అయినది. వారికి డ్రామాలు ప్రతిరోజూ ఉండవు. వారు జీవనోపాధి లేక చాలా బాధపడుతున్నారు. వారికి కోఆపరేటివ్ బేసిస్‌మీద స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఏర్పాటుచేస్తే బాగుంటుంది. విజయనగరంలో యీ డ్రామా కుటుంబాల వారు 100 కుటుంబాలు ఉన్నవి. వారు విధిగా నాటకాలు ఆడేవారు ఉన్నారు. ఇవాళ ఆ 100 కుటుంబాలు చాలా బీదస్థితిలో ఉన్నారు. వారికి రోజూ తిండి ఎవరు పెడతారు? ఆకెళ్ల అప్పారావు—ఆయన పెద్ద యాక్టర్. ఆయన సినిమాలో కూడ యాక్టు చేశాడు. ఆయన చివరి రోజులలో తిండి లేకుండా, పస్తులు ఉండి హైరోడ్ మీద చనిపోతే ఆయనను మోసుకువెళ్ళే వారు లేకపోయారు. ఆయన బాగా నటించేటపుడు దేశంలో అందరూ ఆయనను చాలా గాంభీర్యంగా చూసేవారు. ఆయన నటనను మెచ్చుకొని ఆనందించేవారు. ఆయన దగ్గర డబ్బు లేక—బాధపడి చనిపోయినపుడు—ఎవరు దగ్గరకు వెళ్ళలేకపోయారు. కాబట్టి యీ కళాకారుల కుటుంబాల వారికి కోఆపరేటివ్ బేసిస్ మీద వారికి డ్రామాలు లేనప్పుడు జీవనోపాధి కల్పించటానికై స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయటానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. సోషల్ వెల్‌ఫేర్ అడ్వయిజరీ కమిటీ, సోషల్ వెల్‌ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉన్నవి. మా జిల్లాలో ఇద్దరు హరిజనులు, ముగ్గురు బాక్‌వర్డు క్లాసెస్‌వారు ఉన్నారు. ఆ కమిటీ మెంబర్స్‌లో ఒక మెంబర్‌పైన సి.ఐ.డి. ఎంక్వయిరీ ఉంది. అటువంటి వారిని యీ కమిటీలో వేస్తే—అది ఎట్లా సక్రమంగా ఫంక్షన్ అవుతుంది? ఆర్థికమంత్రి గారు ముఖ్యమంత్రి గారికి చెప్పి ఆ లిస్టు మార్చి అక్కడ ప్రజలు గుర్తించిన హరిజన మెంబర్స్‌ను ఆ కమిటీలో వేస్తే బాగుంటుంది. కమిటీలో ఉండే సభ్యులు ఆ సమస్యలు అర్థం చేసుకొన్న వారై ఉండాలి. ఆ లిస్టును మార్పుచేసి, సరైన కమిటీ ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను.

شری سید حسن (چارمینار)— جناب ڈپٹی اسپیکرصاحب ۔ یہ وینگل راؤ وزارت کی بجٹ کی پیش کشی اور منظوری کا دوسرا موقع ہے اور ابھی چند منٹ میں یہ بجٹ منظور بھی ہوجائیگا ۔ میں چاھتا تھا کہ اس موقع پر چیف منسٹر صاحب کو مبارکباد دوں لیکن وہ بھوکے عوام ۔ وہ ننگے عوام اور وہ عوام جو بیروزگاری سے پریشان حال ھیں میرے سامنے ھیں ۔ جنہیں کل تک کھانے کو ملنا تھا آج وہ دانے دانے کو ترس رہے ھیں ۔ وہ جنہیں کل تک ایک روپیہ دس پیسہ فی کیلو چاول ملتا تھا آج انہیں دو روپیہ اور ڈھائی روپیہ فی کیلو قیمت ادا کرنی بڑرھی ہے ۔ وہ تڑپ رہے ھیں کہ آخر کھائیں تو کیا کھائیں ۔ قیمتیں اتنی بڑھ گئی ھیں ۔ مہنگائی کا یہ عالم ہے کہ وہ بھوکے رہ کر گذار رہے ھیں ۔ اسکے ساتھ ساتھ وہ اپنے جسم کو ڈھانکنے کی کوشش کررہے ھیں ۔ کپڑا حاصل کرنے کی کوشش

کرتے ھیں - لیکن کپڑا کس کو ملتا ھے - جھنگوسل اگروال کو کپڑا ملتا ھے کانفسکیٹڈ گڈس ( Confiscated goods ) کس کو ملتے ھیں جھنگوسل اگروال کو ملتے ھیں - یہ اگر آپ کی حکومت کا انداز ھے پر یہ آپکا روپیہ ھے تو میں عوام کو کیا جواب دوں اور آپکو کیسے مبارکباد دوں - اس مسئلہ پر غور کرنا ھے -

بیروزگار عوام روزگار کی تلاش میں پھرتے ھیں - مثال کے طور پر سمنٹ مہنگی ھوگئی ھے اسلئے مکانات تعمیر کرنے والوں کے لئے کوئی موقع نہیں ھے کہ وہ اپنے کار و بار میں لگے رھیں لہذا وہ بے روزگار ھیں اور اسکے ساتھ ھی جو الائیڈ ورکس کرنے والے ھیں کاریگر اور مزدور ھیں انہیں بھی روزگار نہیں ملتا چھوٹے چھوٹے کام کرنے والے ھیں انہیں بھی کوئی کام نہیں ملتا - ایسے لوگوں کی مدد کرنے کے لئے کوئی تیار نہیں ھے - انہوں نے بھی مجھے ووٹ دیا ھے اور مجھے یہ سوچنا پڑتا ھے کہ میں انہیں کیا کہوں جبکہ انکے مسئلہ کا کوئی حل نہیں نکل سکتا - پھر میں آپکو یا آپکی حکومت کو کیسے مبارکباد دوں -

اسکے ساتھ ساتھ پاور فیلیور کا مسئلہ ھے - یہ ایک عجیب و غریب قصہ ھے پاور فیلیور کی وجہ سے لوگ اندھیرے میں گذار لیں تو ٹھیک ھے حالات کے لحاظ سے وہ اڈجسٹ کرسکتے ھیں - لیکن چھوٹے چھوٹے کار و بار ھیں جنکا دار و مدار پاور پر ھے - فلور ملز ھیں - یہ انکے روزگار کا ذریعہ ھے اور وہ اس سے کچھ پیسہ کما لیتے ھیں - وہ بڑے لوگوں کے لئے گیھوں اور دیگر اجناس پیستے ھیں اور غریبوں کے لئے جوار پیستے ھیں - مگر جہاں وہ دس پیسہ فی کیلو پیستے ھیں انکو بعض اوقات آٹھ آنے جرمانہ لگاتے ھیں اور ایک وقت ایسا آتا ھے کہ وارننگ کے بعد اگر انکا کنزمپشن زیادہ ھوجائے تو انکے میٹر کو ڈس کنکٹ کردیتے ھیں - وہ مجھسے پوچھتے ھیں کہ آپ کسطریقے سے حکومت کو مبارکباد دینگے جبکہ وہ ھمارے کسی مسئلہ کو سالو نہیں کررھی ھے -

اسیطرح ایجوکیشنل انسٹیٹیوشنس ھیں - ریلیجیس انسٹیٹیوشنس ھیں - چاریٹیبل انسٹیٹیوشنس ھیں - گورنمنٹ کو چاھئے تھا کہ انھیں کنسیشن ریٹس پر یا کم از کم ڈومسٹک کنزمپشن ریٹس پر پاور سپلائی کرتی - مگر ایسا نہیں ھوتا بلکہ انھیں بھی کمرشیل ریٹ چارج کیا جاتا ھے - ان حالات میں بھی وہ اپنے کار و بار کو اپنے ایجوکیشنل انسٹیٹیوشنس کو اپنے ریلیجیس انسٹیٹیوشنس کو باقی رکھنا چاھتے ھیں مگر وھاں بھی جرمانے لگائے جاتے ھیں اور ذرا بھی کنزمپشن بڑھ جائے تو ڈس کنکٹ کردیاجاتا ھے - لوگ مجھسے پوچھینگے کہ آخر کس بات پر آپ حکومت کو مبارکباد دیتے ھیں اگر میں مبارکباد دوں -

اسکے بعد پرانے شہر کے لوگ ھیں جو اجڑی ھوئی اندھیری گلیوں میں رھتے ھیں - نہ انکے پاس پینے کا پانی ھے اور نہ انکے پاس ڈرینیج کا کوئی تصور ھے - مگر یہ ضرور ھے کہ منی لینڈرس - پٹھانوں اور مارواڑیوں کی طرح بلدیہ کے لوگ

جا کر ٹیکس وصول کرنے کی کوشش کرتے ہیں۔ یہ بلدیہ کے لوگ انکے گھروں کو اجاڑ دیتے ہیں۔ انکا سامان باہر پھینک دیتے ہیں۔ جب مارچ کا مہینہ ختم ہوتا ہے آپ پرانے شہر میں جا کر دیکھئے کس کس کے گھر اجڑے ہوئے ہیں۔ کتنوں کے گھروں کا سامان باہر پڑا ہوا ہے اور کس کو یہ پریشانی لگی ہوئی ہے کہ بلدیہ کے لوگ اب بازو کے گھر پر ہیں اب ہمارے گھر کی کیا حالت ہوگی۔ ان حالات میں منسٹر صاحب بتلائیے کہ میں آپکو کسطرح مبارکباد دوں۔

اسکے بعد وہ بدنصیب مسلمان ہیں جو اس دور میں ہمیشہ کسی نہ کسیطرح مصائب اور پریشانیوں کا شکار رہے ہیں۔ وہ بدنصیب مسلمان جنکی اوقافی جائیدادیں ہیں اور ایک نکمے منسٹر کا ساتھ ہے جو کئی برس سے منسٹری کرتے چلے آرہے ہیں۔ مسلمانوں کی جائیداد کو تباہ و برباد کرنے میں ان نکمے منسٹر صاحب کا سب سے زیادہ تعلق ہے۔ جب وینگل راؤ صاحب چیف منسٹر ہوئے تو انہوں نے مجھ سے وعدہ کیا انہوں نے مجھے لکھکر بھیجا کہ سی آئی ڈی کے ذریعہ تحقیقات کروائینگے۔ مگر آج تک سی آئی ڈی کے ذریعہ کوئی تحقیقات نہیں کروائی گئی۔ اسلئے کم از کم انہیں ان اوقاف کی جائیدادوں سے بےتعلق کردیتے۔ لیکن آج بھی وہ منسٹری کی گدی پر بیٹھے ہوئے ہیں اور جب تک اوقافی جائیداد تباہ نہ ہوجائیگی وہ اس مسلمان منسٹر کے ذریعہ یہ حکومت اسکو تباہ کرواتی رہیگی۔ مسلمان مجھسے پوچھینگے کہ آخر تم کس بناء پر اس حکومت کو بجٹ کی پیشکشی یا منظوری پر مبارکباد دینا چاہتے ہو تو میں کیا جواب دوں منسٹر صاحب۔

اسکے ساتھ ساتھ یہ عجیب بات ہے کہ کل تک جو لوگ جھونپڑیوں میں رہتے تھے۔ کل تک جنکا کوئی پرسان حال نہیں تھا آج منسٹر ہوگئے۔ یہ ہیلتھ منسٹر صاحب ہیں جنکے کانوں کو اذان کی آواز سے تکلیف پہنچتی ہے۔ انہوں نے پولیس کو لکھکر بھیجا کہ اذان دینا بند کردیا جائے۔ منسٹر صاحب میں آپکی معلومات کے لئے یہ کہنا چاہتا ہوں کہ دن بھر میں پانچ وقت نماز پڑھی جاتی ہے اور پانچ ہی دفعہ اذان دی جاتی ہے۔ ہر دفعہ ایک منٹ کے لئے اذان ہوتی ہے اور یہ کل تک کے جھونپڑیوں میں رہنےوالے جو آج منسٹر ہوگئے ہیں مسلمانوں کی دل آزاری کرنے کے لئے حکومت میں آکر ہیلتھ منسٹر صاحب یہ کہتے ہیں کہ اذان سے انکے کانوں کو تکلیف پہنچتی ہے۔ انکی دل آزاری ہوتی ہے۔ ان میں یہ برداشت نہیں ہے کہ وہ اذان کی آواز سنیں۔ اسلئے انکی خاطر لاؤڈ اسپیکر سے اذان دینا بند کردیا جائے۔ جہاں آپ مائناریٹی کے ووٹس لیتے ہیں اور جہاں پرائم منسٹر کو ہر وقت مائناریٹیز کی فکر لاحق رہتی ہے اور مائناریٹی کے ووٹس پر آنے کی ہمیشہ انکی آرزو رہتی ہے وہاں ان منسٹرصاحب کی خاطر لاؤڈ اسپیکر پر اذان دینا بند کردیا جائے۔ اگر یہ آپکی حکومت کا طریقہ ہے تو بتلائیے کہ کسطرح سے میں آپکا شکر گذار رہوں اور آپکو مبارکباد پیش کروں۔

مسلمانوں کے تعلق سے ایک اور بات — بی وی نرسمہا راؤ نے اپنی جلد بازی یا اپنے تعصب یا اور کوئی وجہ سے اے پی سیلنگ ایگریکلچرل ہولڈنگ کے نام سے ایک ایکٹ پاس کیا۔ اسمیں ایک عجیب بات یہ ہے کہ یہ ایکٹ کسی بھی کمیونیٹی کو نقصان پہنچانے کے لئے استعمال کیاجاسکتا ہے حالانکہ اسکا مقصد ڈسٹری بیوٹیلائزیشن آف لینڈ ایڈیٹر کنٹیویشن ہے۔ لیکن انکا تعصب یہاں بھی کارفرما رہا۔ انہوں نے اس بات کو پسند نہیں کیا کہ مسلمانوں کے جائزحقوق انہیں ملیں۔ انہوں نے مسلسل کوشش کی اور وہ اپنی کوشش میں کامیاب بھی ہوئے اور وہ ایکٹ پاس ہو گیا۔ مسلم اڈلٹس اور مسلم گرون اپس (                    ) کو اس سے نقصان پہنچتا ہے۔ میں آپکو مثال دیکر بتلاؤں۔ میں نے آئیڈنٹیکل ایک سوال بھی بھیجا ہے۔ فرض کیجئیے کہ سید حسن کی ایک سو ایکر زمین ہے اور انکے پانچ اڈلٹ بچے ہیں۔ اسیطرح رنگاریڈی صاحب کے پاس بھی ایک سو ایکر زمین ہے اور انکے بھی پانچ اڈلٹ بچے ہیں۔ سید حسن کا ایک یونٹ لینے کے بعد باقی پچاس ایکر زمین یا جو بھی باقی بچ جائیگی وہ ساری کی ساری سرینڈر کرنا پڑیگا اور رنگاریڈی صاحب کے پانچ بچوں میں تقسیم ہونے کے بعد ایک سنٹ زمین بھی نہیں بچے گی۔ کیا یہ انصاف ہے اور کیا ایسی صورت میں آپ اپنے کو غیر مذھبی حکومت کہلانے کے اب بھی مستحق سمجھتے ہیں۔ وینگل راؤ صاحب چیف منسٹر سے مسلسل، خانگی طور پر، اس اسمبلی میں اور دیگر طریقوں سے یہ بات کہی گئی۔ وینگل راؤ صاحب وعدہ ضرور کرتے ہیں۔ وہ یہ کہتے ہیں کہ یہ غلط چیز کی گئی۔ کہیں کہتے ہیں کہ ہم دوسرے اسٹیٹس میں کیا عمل ہورہا ہے معلوم کرینگے۔ کبھی کہتے ہیں ہم ضرور اس کو درست کرینگے۔ کبھی کہتے ہیں آپ سے خانگی میں بات کروں گا۔ اسکے بعد اسکو ٹھیک کردینگے۔ مگر وہ ٹھیک کرنے کی نوبت ابھی نہیں آئی اور میں سمجھتا ہوں کہ نہیں آئیگی۔ میں سمجھتا ہوں کہ پی۔ وی نرسمہا راؤ کا عمل زیادہ بہتر تھا بہ نسبت وینگل راؤصاحب کے کیونکہ وینگل راؤصاحب میٹھی باتیں کرکے ہمیں دھوکہ میں رکھنا چاہتے ہیں۔

اسکے ساتھ ایک اور بات کیونکہ مسلمانوں کا ذکر آیا ہے۔ دارالسلام مسلمانوں کی جائیداد برسوں حکومت کے قبضہ میں رہی اور اسکا کرایہ حکومت سے واجب الادا ہے۔ جب سے دارالسلام واپس ہوا اور جب سے وینگل راؤصاحب چیف منسٹر ہیں مسلسل ان سے کہا جارہا ہے۔ انکا خط میرے پاس موجود ہے۔ انہوں نے لکھا ہے کہ میں فوراً تصفیہ کروادیتا ہوں۔ وہ کہتے ہیں:

"Let the Assembly come. During the Assembly Session we will sit together. We will sit across the table and take a decision."

مگر کوئی تصفیہ نہیں ہوا۔ کوئی ڈسیشن نہیں ہوا اور وہ اسیطرح کولڈ اسٹوریج میں پڑا ہوا ہے۔ اگر مسلمانوں کے ساتھ یہ حالات ہیں تو بتلائیے کہ آپکا کسطرح سے

شکریہ ادا کیا جائے یا کسطریقہ سے آپکو مبارکباد دی جائے۔

آپ اردو کے تعلق سےباتیں بڑی بڑی کرنے ہیں کہ اردو کو ہم یہ مقام دینگے اور وہ مقام دینگے اور بات چلتے چلتے یہاں تک پہنچی کہ ایک ورلڈ اردو کانفرنس کی بات سوچ رہے ہیں ۔ آپ ورلڈ اردو کانفرنس کرینگے تاکہ ساری دنیا کو یہ دھوکہ دیا جائے کہ اردو کے ساتھ بھی ہمارا وہی رویہ ہے جو دوسری ریاستوں کےساتھ ہے۔ اگر آپ اردو ورلڈ کانفرنس کرینگے تاکہ آنے والے الکشن میں لوگوں کے ووٹ لیں اور لوگوں کو دھوکہ دیں لیکن لوگ اسکےلئے تیار نہیں ہیں ۔ لوگوں کو آپ نے اتنا جھنجھوڑا اور اتنا پریشان کیا ہے کہ لوگ اس بات کو قبول کرنے کے لئے بھی تیار نہیں ہیں کہ آپ اردو کے تعلق سے صرف زبانی وعدے کرتے جائیں اور حقیقت میں لوگوں کو اردو سے محروم کرتے جائیں۔ آٹھ مہینے پہلے آپکے ایجوکیشن منسٹر نے وعدہ کیا تھا اسکے بعد اردو جاننے والوں اور لیجسلیٹرس کی دو تین میٹنگس بلائیں اور اسمیں بعض پوائنٹس کو طئے کیا گیا لیکن آج تک اسکا امپلیمنٹیشن نہیں ہوا ۔ تو کیا آپ سے پھر یہ توقع کی جائے کہ آپ ہمارے مسائل کو طئے کرینگے ۔ آپ ہمارے مسائل کو حل کرینگے۔ ہم بھی اس سطح پر سوچنے لگے ہیں کہ......... (گھنٹی بجائی گئی) ۔

میں اسپیکر صاحب سے اجازت لے لیا ہوں میں اور بولنا چاھتا ہوں ۔

مسٹر ڈپٹی اسپیکر ۔ اجازت کا مطلب یہ تو نہیں ہے کہ آپ ایک گھنٹہ بولینگے۔

شری سید حسن ۔ آپ بولتے ہیں تو میں بیٹھ جاتا ہوں ۔ یہ کوئی بات نہیں ہے۔ آپ بتائیے ۔

مسٹر ڈپٹی اسپیکر ۔ پانچ منٹ آپکو اور دئے جارہے ہیں۔

شری سید حسن ۔ مجھے یقین ہے کہ اردو کے مسئلہ سے کسی اور کو نہیں تو رنگاریڈی صاحب کو ضرور دلچسپی ہے۔کم از کم وہ اپنے شخصی اثرات کو کام میں لاتے ہوئے اس مسئلہ کا حل نکالنے کی کوشش کرینگے ۔ اسکی مجھے توقع ہے ورلڈ کانفرنس مسئلہ کا حل نہیں ہے ۔

جہاں تک ایجوکیشن کا تعلق ہے یہ بات مانی ہوئی ہے اور اس بات سے کوئی انکار نہیں کرسکتا کہ موجودہ ایجوکیشن سکریٹری کئی کرپشن کیسس میں انوالو ہیں۔ میں صاف بات یہ کہنا چاھتا ہوں کہ ومنائزنگ ( ) کا ان پر الزام ہے۔ اولڈ ایم ۔ ایل ۔ اے۔کوارٹرس کے پاس انکی موٹر کو روک کر ان کی گردن پکڑ کر نکال دیا گیا تھا ۔ انکو مارا گیا ۔ پیٹا گیا ۔ انکو اور انکے ساتھی کو۔ وہ دوسروں کی لڑکیوں اور دوسروں کی عورتوں سے آزادی کرتے ہیں اس کے بعد ۔ پھر ان کو ایسا ڈپارٹمنٹ دیا گیا اور اس لئے یہاں لایا گیا کہ یہاں ٹیچرس ہیں۔ یہاں لوگوں کی مائیں اور بہنیں ٹیچرس اور لکچررس کا کام کرتی ہیں۔ ایسی جگہ پر ان کو لایا گیا اس لئے آپ کو مبارکباد دیں اور شکر گزار ہوں ۔

ایک اور بات جناب ۔ مڈیکل ڈپارٹمنٹ کی طرف سے ہر پیشنٹ سے کم از کم چار آنہ لئے جائینگے اور ان پیشنٹس کو بھی چارجس لگائے جائینگے۔ یہ ان لوگوں کے لئے ھے جنہیں آپ ایک بلانکٹ یا ایک کمبل بھی نہیں دےسکتے ۔ ان کے پاس بڈ شیٹ تک نہیں ھے۔ انہیں ھاسٹل میں منمم رکوائرمنٹس بھی نہیں دئے جاتے اور ان پر آپ چارجس لگاناچاھتے ھیں ۔کیا اس بات کے لئے ھم آپ کے شکر گزار ھوں اس کے علاوہ وہ ڈاکٹرس بھی میری نظر میں ھیں جو اسپشالٹی کورس ختم کر کے آئے ھیں۔ وہ ھائی کوالیفائیڈ ھیں۔ انہوں نے اسپشلائزیشن کیا ھے مگر انکو ڈائرکٹر آف مڈیکل سرویسس اور منسٹر کی وجہ سے ان کی ھٹ دھرمی اور ان کی ظلم و زیادتی کی وجہ سے وہ لوگ اپنے جائز حق کو حاصل کرنے سے محروم ھیں ۔ کیا اس کے لئے میں آپ کو مبارکباد دوں ۔

آخر میں میں پولیس کے تعلق سے آپکو کچھ باتیں بتلانا چاھتا ھوں ۔ حیدرآباد میں پولس کے ظلم کے تعلق سے کسی کو کوئی انکار نہیں ھو سکتا ۔ تعلیم یافتہ بیروزگار لوگ نیسسری کوالیفکشن اور ٹریننگ حاصل کرنے کے بعد تلاش روزگار میں سڑک پر نکلتے ھیں تو ان کو پریشان (            ) کیا جاتا ھے ۔ انکو راستہ پر روکا جاتا ھے اور انہیں پریشان کیا جاتا ھے۔ چیف منسٹر صاحب نے اپنی منسٹری کے شروع دور میں وعدہ کیا تھا کہ وہ سائنر آفنسس کو ختم کردینگے لیکن وہ آج تک بھی ختم نہیں کئے گئے ۔ اسیطرح سیکل رکشا والے اپنی جان اور اپنی صحت کو خطرہ میں ڈال کر اپنے روزگار کے لئے نکلتے ھیں تو ان کو یہ لوگ پریشان کرتے ھیں۔ اس کے علاوہ کسی سے ریونج (            ) لینا ھو تو آٹھ آٹھ دن تک لوگوں کو پولیس اپنی کسٹڈی میں رکھتی ھے اور ان کا ھر طریقہ سے ٹارچر (            ) کرتے ھیں ۔ ٹارچر کے ایسے گرے ھوئے اور مذموم طریقے اختیار کئے جاتے ھیں جو شاید باربیرین (            ) انکوائر یا انٹراگیٹ میں بھی اختیار نہ کئے جاتے ھوں ۔ جب پولیس کسی کے خلاف انویسٹیگٹ کرنا چاھتی ھے تو اس شخص کو دو تین دن تک بھوکا رکھا جاتا ھے۔ جب وہ بھوک سے بلکتا ھے۔ تڑپتا ھے اور سخت پریشان ھوتا ھے تو یورین (پیشاب) کو ایک برتن میں ڈالتے ھیں اور اس میں روٹی کا ایک ٹکڑا (سلائس آف بریڈ) ڈالتے ھیں اور اوس شخص سے کہتے ھیں کہ یہ تم کھاتے ھو یا نہیں اور پھر زبردستی اس کو کھلاتے ھیں۔ پولیس کی یہ اٹراسٹیز ھیں ۔ چیف منسٹر صاحب سے کوئی بات بھی بولئے ۔ کچھ بھی بولئے وہ اس کو برداشت کرلینگے ۔ میں سمجھتا ھوں کہ ان کے خلاف روڈسٹ ورڈس (            ) بھی استعمال کریں وہ برداشت کرلینگے مگر چیف منسٹر صاحب کو کبھی یہ برداشت یا گوارہ نہیں کہ پولیس کے خلاف کوئی کچھ کہے ۔ اگر پولیس کی یہ حالت ھے تو ایک رولیوشن ھی اس کا حل نکال سکے گا اور امن و امان کو برقرار رکھ سکے گا ۔ کیا

اس کے باوجود میں آپ کا شکر گزار ہوں اور بجٹ کی مبارکباد دوں آپکو اور آپکی حکومت کو —

اب ایک اور مسئلہ ہے۔ اسکے بعد میں ختم کرتا ہوں۔ چیف انسپکٹر آف فیکٹریز کے تعلق سے کرپشن کے لئے بے انتہا الزامات ہیں۔ اسکے باوجود ان کے خلاف کیا کیا گیا۔

ابھی چیف منسٹر صاحب نے کہا کہ وہ لوگ جنکی عمر پچاس سال کی ہوجائے یا وہ لوگ جنکی سروس پچیس سال کی ہوجائے ان کے بارے میں گورنمنٹ کو اختیار ہے کہ انکا ریکارڈ خراب ہو یا بدعنوانیاں ہوں تو انکو نکال دیا جاسکتا ہے۔ کیوں آپ اس اختیار کو انکے خلاف انوک (         ) کرتے۔ اس لئے کہ وہ زیادہ اثرات والے ہیں۔ آپ اپنے اختیارات کو کس کے خلاف استعمال میں لائینگے چپراسیوں کے خلاف۔ ان بڑے لوگوں کو شاید کسی کو کبھی بھی ہاتھ لگانے کی جرأت نہیں کرینگے۔ ابھی حال ہی کا واقعہ ہے کہ وزیر سلطان ٹوباکو میں اپنے اثرات سے ایک دوست پر اپنے بیٹے کو نوکر رکھوائے ہیں۔ وہاں ایک حادثہ ہوگیا۔ ایک مزدور مر گیا۔ آج تک اسکے خلاف کوئی ایکشن نہیں لیا گیا۔ چیف انسپکٹر آف فیکٹریز کی طرف سے اسکے بعد بھی آپ ان کو رکھنا چاہتے ہیں۔ ہمارے سروں پر ان کو بٹھانا چاہتے ہیں مزدوروں کو کچلنے کیلئے انکو وہاں رکھنا چاہتے ہیں۔ کیا یہ سب چیزیں ایسی ہیں جنکے لئے میں آپ کو مبارکباد دوں۔ جمہوریت کے اس دور میں ستایرہ لوگ میرے سامنے آئے وہ مجھ سے پوچھ رہے تھے کہ کیا ان حالات میں تم مبارکباد دوگے؟ لیکن ان کے ساتھ ساتھ وہ لوگ بھی میری نظر میں تھے جو گڑمبہ خانے اور براتھل ہاؤز چلاتے ہیں اور ناجائز شراب کا دھندا کرتے ہیں۔ گیمبلنگ ڈنس چلاتے ہیں۔ یہ لوگ میری نظروں کے سامنے آئے اور بولے کہ ہماری خاطر آپ حکومت کو مبارکباد دیں کیونکہ حکومت کی مہربانی سے ہم گیمبلنگ ڈنس چلارہے ہیں۔ حکومت کی مہربانی سے شراب خانے آج تک باقی ہیں پولیس پر وینگل راؤ صاحب کی مہربانی ہے اور پولیس کی مہربانی ہم پر۔ اس لئے ہم اپنے کاروبار کو عمدگی سے چلارہے ہیں۔ اس لئے آپ ہماری طرف سے حکومت کو مبارکباد دیں مگر آپ بتائے کہ میں کیا کروں۔ ان غریب عوام کا خیال کروں جنھوں نے مجھے ووٹ دیکر یہاں بھیجا ہے یا ان گیمبلنگ ڈنس چلانے والے اور ناجائز کاروبار کرنے والوں کی طرف سے آپ کو مبارکباد دوں۔ منسٹر صاحب آپ کو اس کا جواب دینا چاہئے۔

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—స్పీకర్, సర్. ముఖ్యంగా, యీ నాడు ఈ 12-40 p
దేశంలో ఉండే ప్రజలకు కావలసినది అన్నం, బట్ట, వుండడానికి ఇల్లు, ఈ మూడూ ప్రజలకు అవసరం. కాని, ఈ ప్రభుత్వం ప్రజలకు ఈ మూడూ యిచ్చేట్లు లేదు.

ఈ నాడు బియ్యం, గోధుమలు, పప్పుదినుసులు, నూనెలు దొరకక ప్రజలు బాధ పడుతున్నారు. మేము చౌక డిపోలు పెట్టాము అని ఇక్కడ చెబుతూ వుంటారు. ఏ డిపోలో బియ్యం దొరుకుతున్నవి ? రు. 2–50, 3-00 లు పెడితేగాని బియ్యం దొరకడం లేదు. రెండు వైపుల నుంచి సభ్యులు ఈ హౌస్‌లో ఈ విషయం చెబుతూనే వున్నారు. ప్రతి దినం. కాని ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడ లేదు, ఈ నాడు మీ చేతుల్లో 640 రు.లు పెడుతున్నాం, మిమ్మల్ని ఎట్లా నమ్మాలి ? ఇన్ని కోట్ల రు.లు ప్రతి సంవత్సరం ప్రభుత్వం చేతిలో పెడుతున్నప్పటికి, ప్రజలకు అవసరమైన తిండి, బట్ట, ఇల్లు ఇవ్వలేకపోతున్నది యీ ప్రభుత్వం. జిల్లాలలో ఫెయిర్‌ప్రైస్ షాప్స్ పెడుతున్నామంటారు. అక్కడ బియ్యం వుండవు, చక్కెర వుండదు. కిరోసిన్‌కు పెద్ద క్యూ వుంటుంది. సైకిలిస్టులకు పెద్ద ప్రాబ్లెంగా ఉన్నది. ప్రొద్దున డ్యూటీలోకి పోవాలంటే ఎట్లా పోవాలి ? క్యూలో వుండి, యివి తీసుకోవాలంటే ఎంతో టైము పడుతుంది. విలేజెస్‌లో ఒక సంచి చక్కెర యిస్తారు. దానితో ఏమి చెయ్యాలి ? ఇదంతా బ్లాకులోకి పోతుంది. ఇటువంటి అన్యాయాలు జరుగుతున్నవి. ఏ విధంగా ముఖ్యమంత్రి గారికి థాంక్స్ చెప్పాలో తెలియడం లేదు. విలేజెస్‌తో ఒక రోడ్డులేదు. ఎలక్ట్రిసిటీ లేదు, ఎలక్ట్రిసిటీ మినిస్టర్‌గారు ప్రతిదినం కొత్తగా ఎన్నో గ్రామాలకు కరెంట్ యిస్తున్నట్లుగా చెబుతూవుంటారు, ఈ విషయం గురించి తీవ్రంగా ఆలోచించాలి. జిల్లాలలో పంటలు పండించేవారు
2-50 p m. మోటారు పంప్‌సెట్స్ పెట్టుకుంటారు. కానీ, నీరులేదు. ఇప్పుడు ఎండాకాలం వచ్చింది. త్రాగడానికి కూడా నీరులేకుండా బావులు ఎండిపోయాయి. డబ్బువున్నవారు పదిరూపాయలకు ఇరవై రూపాయలైనా ఖర్చు చేసుకోగలరు కానీ 5 రూపాయలు కూడా ఖర్చుపెట్టలేని పేదవారిని గురించి ప్రభుత్వం ఆలోచించాలి. పీనల్ ఇంటరెస్టు వసూళ్ల విషయంలో జూన్ వరకైనా టైము యివ్వాలని మేము సావధాన తీర్మాణం వచ్చినప్పుడు కూడా చెప్పాము. రైతులే లేకపోతే మంత్రు లేమిచేస్తారు, దేశం ఏమిచేస్తుంది? కాబట్టి రైతుల విషయంలో పెద్ద హృదయంతో చూచి, వారిని ఆదుకోవాలని కోరుతున్నాను నా తాలూకాలోని వెట్ ఎసెస్మెంటు గురించి చెబుతాను. ప్రాజెక్టులు, డాములు వున్నచోట ఎక్కువ పన్నువేసినా ఫరవాలేదు కానీ చెరువులు, కుంటలు వున్నచోట అధికపన్నులు మోయలేరు. వీరికి జోనల్ సిస్టములో నీరు యిస్తున్నారు. వీరికి ఆ డబ్బుకూడా రిటరన్ యివ్వాలని కోరుతున్నాను. మనకు తెలంగాణా, రాయలసీమ, ఆంధ్ర అని మూడు రీజియన్సు వున్నాయి. ఈ మూడు రీజియనులకూ ఏవిధంగా డబ్బు ఎలాటుచేస్తున్నారో ఆవిధంగానే ఖర్చుకూడా చేస్తే బాగుంటుంది. ఒక రీజియనులోని డబ్బు యింకొక రీజియనులో ఖర్చుచేయడం ఘోరమైన విషయం. వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కువ డబ్బు కేటాయించాలి. తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలు వెనుకబడినవి కాబట్టి ఎక్కువడబ్బు కేటాయించి అవసరాలు తీర్చాలని కోరుతున్నాను. బంజరుభూముల పంపకం విషయం ప్రతి సారీ ప్రశ్నల రూపంలోనో మరొక రూపంలోనో యిక్కడ వస్తూనే వున్నది. బంజరుభూములు పెద్ద భూస్వాముల చేతులలో వున్నాయి. వారిని తొలగించే ధైర్యం ప్రభుత్వానికి లేదు. ప్రభుత్వంవారు పెద్ద భూస్వాములకే సహాయం చేస్తారు. పేదవారు,

అన్ని పనులూ చేయాలి కానీ ప్రభుత్వం మాత్రం పెద్దవారికే సహాయంచేస్తుంది. షెడ్యూల్డు కాస్టులవారికి లాండ్సు యిస్తాము యిళ్లు కట్టియిస్తాము, చేరీలు కడతాము, ఎలక్ట్రిసిటీ యిస్తాము, రోడ్సు వేస్తాము—ఇన్ని చెబుతారు కానీ 22 జిల్లాలలో ఒక్క తాలూకాలో అయినా నిజంగా యిట్లా చేసినది వున్నదా ? ఎందుకు యీ సభలో యీ అబద్ధం మాటలు చెప్పాలి ? షెడ్యూల్డు కాస్టులవారిపైన ఎట్రాసిటీస్ చేస్తారు చిన్న దొంగతనంచేస్తే అతనిని పట్టుకు కట్టాలి, కొట్టాలి, తగులబెట్టాలి. చంపేయాలి— యిన్ని చేయాలి వైజాగు జిల్లాలో 1960 వ సంవత్సరం నుంచీ 2 కోట్ల రూపాయిలు 15 పర్సెంటు, 3 పర్సెంటు లెక్క ప్రకారం యిచ్చేది దిగమింగేశారు. వారిని ఎందుకు కొట్టరు, ఎందుకు చంపరు ? ప్రభుత్వానికి ఆ దమ్ములు లేవా ? పేదవారికి పనిచేసుకోవాలంటే కూలి దొరకదు, కూడు దొరకదు. పేదవారి డబ్బు భూస్వాములు ఎందుకు తీసుకోవాలి? పోలీసులేదా ? లా అండ్ ఆర్డరు లేదా ? ప్రభుత్వం చూస్తూ ఎందుకు ఊరుకుంటుంది ? పెద్ద భూస్వాములనూ, బ్లాక్ మార్కెటీర్సునూ ప్రభుత్వం ఎంకరేజీ చేస్తున్నదని చెబుతున్నాను. ఈ రెండు కోట్ల రూపాయలూ రావాలి. లేకపోతే ఆ జిల్లా పరిషత్తులో అతను ఎంత పెద్ద మనిషి అయినా వదలకూడదు షెడ్యూలుకాస్టు డిమాండు వచ్చినప్పుడు యీ అత్యాచారాలకు సంబంధించి ముఖ్యమంత్రిగారు ఒక కమిటీ వేస్తారన్నారు. ఆడవారి పైన కూడా—ప్రతిదినమూ నాకు పది, పన్నెండు ఉదంతాలు నా దృష్టికి వస్తాయి. స్వాతంత్ర్యం వచ్చి 27 సంవత్సరాలైనా యింకా మన గుణాలు మారకపోతే ఎట్లా ? డిన్నర్సు, లంచస్—ఫంక్షన్సులో పనికివస్తారు కానీ అన్నిచోట్లా పనికిరారు. ఈనాడు దేశం ఎటుపోతున్నది ? దేశంలో బ్లాక్‌మార్కెటింగు తప్ప, అవినీతి పనులు తప్ప యింకేమీ కనిపించడంలేదు. ప్రతి డిపార్టుమెంటులోనూ ఒక శాతం ఆఫీసర్సును పెట్టుకున్నంతమాత్రాన డిపార్టుమెంటు అంతా బాగుందని కాదు. ఇవన్నీ చూడాలి. ఈనాడు అన్‌టచ్‌బిలిటీకి సంబంధించిన యాక్టు వున్నది దానిని అమలు చేస్తున్నారా ? యాక్షను తీసుకొంటున్నారా ? నిజామాబాదు జిల్లాలో మంత్రి రాజారాం గారి ఊరిలో హోటల్ లోపలకు షెడ్యూలు కాస్టువారిని రానివ్వరు. వీరు ఇంజనీర్సు, డాక్టర్సు అయినా లోపలికి రానివ్వరు. ఈ ప్రభుత్వానికి సిగ్గులేదు. ఈక్వాలిటీ వున్నది. జాతిభేదం లేదంటారు కానీ యీనాడుకూడా వీరిని లోపలకు రానివ్వడం లేదు. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలలో దుర్మార్గం నడుస్తూ వుంటుంది. డబ్బు లేకపోతే 62లో రిజిస్టరు చేసుకున్నాసరే అట్లాగే పెట్టేస్తాడు. డబ్బు యిస్తే పనులు జరుగుతాయి. ఈ మినిస్టర్సు గురించి, యీ డిపార్టుమెంటుల గురించి ఏమి చెప్పాలో అర్థం కాకుండా వుంది షెడ్యూలుకాస్టుల వారికి సెపరేట్ ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి, సెపరేట్ సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు వుంటే బాగుంటుంది. మినిస్టర్సు సంఖ్య పెరుగుతూ వుంటుంది కానీ, వీరికేమీ పనిలేదు. ఒక్కొక్క మినిస్టరుకూ బంగళా, కారు, బాడీ గార్డు, శాలరీస్ కావాలి. ఈ ఖర్చు ఎందుకు ? సోఫాసెట్సు రూముకు రెండుమూడు వుండాలి. ప్రతి రూములోనూ ఎలక్ట్రిసిటీ వుండాలి, కాంపౌండులో లాన్సు ధగధగ మెరుస్తూ వుండాలి. ఎందుకు యిదంతా ? మినిస్టర్సును తక్కువ చేయాలి. మనకు 26 మంది మినిస్టర్సు అనవసరం లంచగొండితనం, అవినీతి— యింతకుమించి ఏమీలేదు. ఎక్కడకుపోయినా ఇండియా యీజ్ ఎ కరప్టు ప్లేస్ అని చెబుతూ

వుంటారు. మనకు బెగ్గరు ప్రాబ్లెం అట్లాగే వున్నది. ఫారినర్సు వచ్చినా బెగ్గర్సు వాళ్ల కాళ్లు, చేతులూ పట్టుకుంటారు. ఇండియాలో అంతా బెగ్గర్సే అనుకుంటారు వారు. పనిచేసుకునేవారు వుంటారు. వారికోసం యిండస్ట్రీస్ పెట్టాలి. హౌస్ టాక్సు, మున్నగు టాక్సులు కట్టాలి. ఇతర దేశాలలో కారులు, బంగళాలు పెట్టుకొని లైఫ్ ఎంజాయి చేస్తారు. ఈ దేశంలో చదువుకున్నవారికి నౌకరీ దొరకదు. సూసైడు కేసులు ఎక్కువ వుంటున్నాయి. భార్యా బిడ్డలతో సహా పని దొరకడం లేదని సూసైడ్ చేసుకొంటున్నారు. భూసంస్కరణలని చెబుతున్నారేకాని ఏమి సంస్కరణలు చేస్తారు? బూర్గుల రామకృష్ణారావు జమానా నుంచి వస్తున్న మాట ఇది. ప్రభుత్వమే కేపిటలిస్టుల చేతులలో ఉన్నప్పుడు ఏమి భూసంస్కరణలు తీసుకురాగలరు ? వారంటేనే కదా ప్రభుత్వ పార్టీ కూడా బ్రతికేది. వారికి కావలసింది పేదవారి వోట్లు, కేపిటలిస్టుల డబ్బు. తాతా బిర్లాలను ప్రోత్సహిస్తూ వారి చేతులలో కీలుబొమ్మలుగా ఉంటున్నారు. ఈ విషయం మరచిపోకూడదు. లాండ్ సీలింగ్స్ అమలు చేయడానికి ఎంతకాలం తీసుకుంటారు ? ఎక్కడైనా భూమి అసలు మిగులుతుందా ? ఎప్పటికి ఎనౌన్స్ చేయగలరు ? నిరుద్యోగం చాలా ఎక్కువగా ఉంది. ఎంతగా చదువుకున్నా, ఇంజనీర్లు ఐనా డాక్టర్లు ఐనా టీచర్లు ఐనా అన్ని కేటగరీలలోను నిరుద్యోగం హెచ్చుగా ఉంది. విద్యార్థులలో ఉన్న అశాంతి గురించి రూలు 341 క్రింద కూడా వచ్చాయి. వారిని అదుపులో పెట్టాలని అంటారు. పోలీసుల ఎట్రాసిటీస్ చాలా ఎక్కువగా ఉన్నాయి. చెప్పడానికి చాలా ఉన్నాయి కాని సమయం లేదు కనుక సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :—అధ్యక్షా, బడ్జెటు చర్చలకు సంబంధించి తుదిరూపానికి వచ్చాము. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ చట్టాన్ని ఆమోదిస్తున్నాం. ప్రభుత్వానికి కావలసిన బలం ఉంది. కనుక సునాయాసంగా ఆమోదింప చేసుకోగలదని చెప్పడానికి సంశయం లేదు ఐనప్పటికి అంతటితో పని ఐపోయిందా అంటే అధికార వర్గం అంతటితో ఐపోయింది అనుకుంటుంది. చర్చలు మాత్రం తప్పవు. ఇన్ ఏ స్కేపబుల్ థింగ్స్ అనే ధోరణిలో వీటిని భరిస్తున్నారేమో అనుకుంటాను. సుమారు 52 డిమాండ్ల క్రింద 642 కోట్ల రూపాయిలను ఆమోదింప చేసుకుంటున్నారు. 118 కోట్ల రూపాయిలు కన్సాలిడేటెడ్ ఫండుకు ఛార్జ్‌డ్ ఐటెమ్స్ క్రింద వస్తుంది. అంటే మొత్తం 760 కోట్ల రూపాయిలు ప్రభుత్వం అతి సునాయాసంగా సంపాదించుకోడానికి ప్రయత్నం చేస్తున్నది. కొన్ని కార్యక్రమాలకు డబ్బు వెచ్చిస్తున్నప్పటికి గుండె మీద చేయి వేసుకుని చెప్పాలని హెచ్చరిస్తున్నాను. ప్రజల నుంచి ఇన్ని కోట్ల రూపాయిలు వస్తున్నాయి కదా. ప్రజల స్థితిగతులు అవగాహన చేసుకున్నారా అని అడుగుతున్నాను. తిండి, పనులు లేని ప్రజల నుంచి ఈ సొత్తు ఉద్భవిస్తున్నది కనుక ప్రజల మేలు గురించి ఖర్చు చేస్తున్నాం అన్నప్పటికి ప్రజల భవిష్యత్తు ఆశాజనకంగా ఉందా, అంధకారంగా ఉందా అంటే అంధకారంగా ఉందని చెప్పవలసి ఉంది. దీనిపై శాసన సభలో ప్రతి ఒక్క మనిషికి బాధ్యత ఉందని చెబుతున్నాను. ప్రభుత్వం అధికారం ప్రధానంగా పెట్టుకున్నదే కానీ సామాన్య పౌరుని జీవితం

బాగుచేయాలనే ధోరణి లేదు. ఎన్నుకున్న మనుష్యులు ఇక్కడ కూర్చుని చర్చలో పాల్గొనక్కరలేదా అని అడుగుతున్నాను. బలంద్వారా వ్యవహారం చేసుకుంటున్నాం. ఇక్కడ చేతులు ఎత్తే మనుష్యులున్నారు, బైట సాయుధ బలం ఉంది. మనకు ఎదురేమి అనే దృక్పధం కనిపిస్తున్నది. ఒకసారి వెనుకకు చూడవలసి ఉందని చెబుతున్నాను. 1968 నుంచి 1975 వరకు బడ్జెటును చూస్తే రివెన్యూ ఖాతా క్రింద పది సంవత్సరాల క్రితం 136 కోట్లు ఇస్తే ఇప్పుడు 505 కోట్లు పైగా ఇస్తున్నారు. ఈ సొత్తు ప్రజల నుంచి వస్తున్నది. ఖర్చులు పెరిగిపోయాయి. అంతేకాక ప్రజల పేరుతో అనేక అప్పులు చేస్తున్నాం. శాసన సభ్యుల స్థాయిలో కాని మంత్రుల స్థాయిలో కాని నిర్లక్ష్యంతో కూడుకుని ఉన్నదంటే చాలా విచారకరమైన విషయం. శాసన సభ్యులకు సంబంధించి సోషలిజం వచ్చింది. వారిలో జీతాలలోను టి.ఏ., డి.ఏ. లలోను భేదాలు లేవు. పాత కాలంలో తల్లిదండ్రులు సంపాదించి ఇస్తే ఉన్న తేడాలు తప్ప ఇంకేమీ లేవు. ఎమ్.ఎల్.ఏ. హాస్టలులో త్రాగుడు, ముండలు, పేకాటలు బాగా ఉన్నాయి. ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చాం. ఆయన బలహీనుడా అని అడుగుతున్నాను. దీనిని అరికడతాను అని చెప్పలేడా అంటున్నాను. దీనిని సరిదిద్దలేని పరిస్థితులలో దేశాన్ని ఏ విధంగా రక్షించాలి? దేశంలో తీవ్రమైన విప్లవం మినహ మార్గం లేదనే ధోరణి వచ్చిందంటే ప్రజల సొత్తును మనం ఖర్చు చేసేటప్పుడు ఈనాడు శాసన సభ్యుడు ప్రజల యోగక్షేమం గురించి ప్రమాణికంగా పని చేయవలసిన బాధ్యత ఉందా లేదా అని అడుగుతున్నాను. ప్రచారానికి సంబంధించిన వ్యవహారం మాత్రం కానేకాదు. తినడానికి తిండి లేక ప్రజలు మలమల మాడుతుంటే అవినీతితో వ్యవహరించేటప్పుడు కొద్దిమంది సౌఖ్యం, పదవులు గురించి వ్యవహారాలు సాగిపోతున్నాయి. దేశంలో విప్లవం వచ్చే స్థితిలో పాలకవర్గం ఫాసిజం అమలులో పెడుతున్నది. మంత్రులు, శాసన సభ్యులు తమ బాధ్యతలను నెరవేర్చకపోతే చరిత్రలో చరిత్రహీనుల క్రింద తయారవుతామని హెచ్చరిస్తూ ప్రభుత్వం కళ్లు తెరుచుకోవాలని హెచ్చరిస్తున్నాను. లేకపోతే ఈ ప్రవాహంలో కొట్టుకుపోతారని చెబుతున్నాను. ప్రజలకు తిండి, పనులు చూపించి ధర్మం దేశంలో స్థానాన్ని ఆక్రమించుకొన్ననాడే మనం జీవిస్తున్న కాలం గౌరవించడానికి వీలవుతుంది. లేనప్పుడు కీలుబొమ్మల క్రింద తయారై దేశానికి ద్రోహం చేసినట్లు అవుతుందని హెచ్చరిస్తూ ముగిస్తున్నాను.

Sri Ch. Parusurama Naidu:—Sir, we are entrusting to-day Rs. 760 crores for the good and better administration, of the State. We all wish that it is well-spent. There cannot be absolutely any diffrence between all sections of the House. While it is the wish that it shall be well spent it shall also contribute to the prosperity of the State.

1-10 p.m.

I know you have heard the galloping attacks of Mr. Srinivasul Reddy, you heard the thundering speeches of Mr. Rangadass, you have heard the pesuasive speeches of Mr. Sreeramulu, you have heard the rugged attacks of Mr. C. V. K. Rao, you have heard the lengthy expositions of the leaders of the opposition and the thunders behind Mr. Venka Satyanarayana and Mr. Nagireddy. I am sure you will not misunderstand us if there is anything which you may not like about what we have said, but Sir, you take the good and better side of it and please be benefitted out of it. You please make

for the good administration of the State. I know, I have heard of Mr. Sreeramulu delivering one of the well-prepared and excellent speeches and although I am not able to agree with him, totally but he spoke with all the force and they are there. They require to be understood by remedying the situation. I can only say that we wish for a good Government. A good Government is one which has to be measured by the response it gives to the pepole, by the responsive Government which you provide to us. Then I have said at the out set in the House one thing i.e. we raise questions. We find a sort of indefensibic attitude on the part of some of the ministers; They think that it is an illustration of Mr. Subbaraidu. He thinks that it is his missionary duty to defend everything that the bureaucracy has done. He does not even learn from his Chief Minister who comes forward and say 'well, this is wrong, we agree; well, we don't agree with you'. But some of these gentlemen take it as a matter of duty always to defend and defend. If an officer who is asked to do a certain thing and if he violates law, where is the necessity for you to defend? Therefore, it is necessary that you shall give us a responsive Government to the extent that every inch this Government shall be responsible and responsive and to the extent when you discharge this part of duty you will be really rendering justice to the Rs. 760 crores that has been entrusted to yo. I congragulate this Government on the bold decision to abolish the Board of Revenue. During the Indepence movement this had become the slogan.

Sri C.V.K. Rao:—This is only a promise and like all promises which fell down..This is only a promise. Sir,

Sri Ch, Parasurama Naidu :—I am sure that this promise if it is not implemented my friend Mr. C.V.K. Rao and we all join together and see that it is implimented and it bound to be implemented. I have heard yesterday that it is going to be implemented. This is the demand of the entire nation even during the days of independence movement and 25 years of independence has passed by and today we do see that it is a bold step and this boldness will have to be brought forward to the other problems of the State administration. There are several problems and I am going to discuss them. I am not going to discuss this lapse or that lapse, Lapses are bound to be there. but they are to be remedied and located and faught with. To the extent you apply your mind, boldness, courage, determination and your conviction and tackle these problems you will be applauped and to that extent you will find recognition from the public. The Revenue administration which is the motion of all the department and which is the leader of all the administration has to be overhauled and revolutionised. One of the measures of revolution which I suggest is that there is absolutely no necessity for the Sub Collector as a via-media between the Collector and the Tahsildar. He is a third wheel, he is a clog in the administration. It is unnecessary and he simply delays the file. The quick running of the file is one of the factors for the elimination of corruption. Corruption is one problem with which we are faced with every day in the House. It is not as though you don't know. You are aware of it. Hon. Ministers are also admitting it and everybody is conscious of it. Sometimes this problem is evading, It is eating the vitals of the administration and the society as such, It is this problem that has to be tackled with bold measures. On

of the first thing is the running of the file. If the file runs quickly there will be no time to pause and ask for and so quick running of the file is the first thing that I recommend. The second thing is, elimination of corruption. After all there is corruption at the low level. There is smaller corruption. I am not very much concerned with that. I know of the walls of the courts and the walls of the office raise their bands and invite us. Above all these thing there is a major corruption and it had to be dealt with. The real departments that will have to be tackled are P. W. D., Irrigation, Sale Tax. Excise, Industries, Civil Supplies and above all these things it is the purchase of the material by the department which is the source of corruption. For this purpose I suggest that this purchase will have to be pooled up. Let there be a Committee of the Ministry dealing with it and let if not be left over to this officer or that officer. Let there be a High Power Committee of the Ministry which is dealing with the purchases for the needs of the State. Their loss in enormous and there is huge misappropriation. With regard to P. W. D. and Irrigation I have one suggestion. Major portion of the corruption is in the matter of tenders and there also I say that the three Irrigation ministers may form into a Committee for this purpose (dealing with these tenders). With regard to Excise and Sales Tax I have suggested that the institution of the Sub Collector will have to be abolished. These I. A. S. Officers are absolutely not fit for this purpose. The reason being that they have to deal with human relations and these are school boys who have come from the colleges and they know nothing as to how to deal with the people and they are better suited for the purpose of Excise and Sales Tax administration. Huge amounts are being lost to the State on account of the efficiency and corrupt administration in respect of Sales Tax and Excise taxes. Therefore, these gentlemen can be utilised there. There is a high degree of honesty in them, there is no doubt about it. There are exceptions everywhere. They are active people. They also sometimes ruthless and they better be utilised in that aspect. With regard to Civil Supplies, I can state one thing. The Tahsildars at the lower level really making large amounts of monies and therefore non-official Committees will have to be associated for the purpose of mitigating the ravages that they are perpetrating in the mattar of Civil Suplies. In the matter of Poilce Administration, I have one thing to say. For everything we say A. C. B. enquiry. I cannot understand as to what is the charm about this A. C. B. enquiry. The A. C. B. and Police are inter-changeable. A man who is Sub-Inspector he is Circle Inspector in the A. C. B. So, there is a community of interest between them. That will have to be separated. A. C. B. shall have a separate administration. It should be directly under the Home Minister so that it will contribute to the toning up of the administration. After all the persons who are to prevent corruption are the Police and if they are corrupt nobody can prevent corruption. Therefore, the level of the Police administration should be kept up at a high level. I have already suggested in the course of my debate on the judicial administration that power to arrest is one of the greatest avenues of corruption and that will have to be mitigated. You are placing in the hands of a man a biggest weapon and we cannot expect

him to be a saint. Therefore, what has to be done is to mitigate the possibilities of misusing it and that can be done by modifying the bail power by bringing home the bail power to the anticipatory bail and then the power to detain will have to be of the highest duration possible. These two things will contribute to the lessening of corruption.

Then I come to Education and Unemployment. Unemployment is sought to be solved by any amount of increase in productive employment. Inflation contributes to increase of wages and demand for increase of wages means more taxes. We are running in a vicious circle. Therefore. employment will have to be linked up with production. The problem cannot be solved unless we hold the stern attitude in respect of the problem. In adopting a stern attitude we have to court some unpopularity, there is no doubt about it, but people will certainly appreciate. Therefore I say that production and employment will have to be linked up. No doubt we have before us a most distressing spectacle and millions of persons being highly educated are unemployed, frustrated and distempered. But still there shall be a right beginning for tackling this problem and that can be done only by tackling inflation. With regard to education I would like to state one thing. The students are not studying, because, fissiparous tendencies have overtaken them. All over the world there is a creed of violence. It has really viciously affected their mind and their energies will have to be drawn and absorbed in the sporting activity. No college is giving attention to the sporting activiety or youth homes, youth welfare houses. I request that greatest attention will have to be given to this, because, it is part of the national regeneration. With regard to the toning up of administration I have one thing. Everywhere it is said that the bureucracy is gaining an upper hand. There is a charge that the hon. Chief Minister is giving more weight to the word of the I.A.S. officers. I personally have no knowledge as to whether it is correct or not. But, when it is so much spoken by the public at large it is a matter for recognition and understanding. They are certainly not wiser than many of our own administrators, our own non-official personnel. The best governance of the country is measured by the best response that you give to the people. That is dependent on the final judgment of yourself independent of its bureaucratic domination With these few words I take my seat.

1-20 p.m. శ్రీ పి. రంగారెడ్డి :— అధ్యక్షా, ఈరోజున మన సభ సమయము ప్రకారం సరిగా 10 నిమిషాలు కూడ లేదు. ఈ చర్చ రెండున్నర గంటలపాటు బాగానే సాగినది. ఇప్పుడే మనము సప్లిమెంటరీ డిమాండ్స్‌ను పాస్ చేయవలసివున్నది. దీని అప్రాప్రియేషను బిల్లు తమరు బిజినెస్ అడ్వైజరీ కమిటీలో నిర్ణయించిన ప్రకారము 29వ తేదీన తీసుకురావలసివుంది. పెద్దలు చాలమంది సూచనలను చేశారు. ఫిబ్రవరి 15 వ తేదీన మన రాష్ట్ర ఆదాయ వ్యయ పట్టికను సమర్పిస్తూ ఈ బడ్జెటు మొత్తమును ఏ విధముగా ఖర్చు చేయాలి అనేది గతములో చేసిన విషయాలమీద యిన్ని రోజులు చర్చలు జరిగిన తరువాత తిరిగి అటువంటి సమస్యలే ఉత్పన్నమవుతాయని ఆశించలేదు. ఆఖరున పెద్దలు పరశురామ నాయుడు గారు మాట్లాడినారు. ఇక్కడ జరిగిన తర్జనభర్జనలు, ఆవేశపూరిత ఉపన్యాసములను నేను, మా ప్రభుత్వము

సహృదయంతో స్వీకరిస్తున్నట్లు మనవిచేస్తున్నాను వారిని అభినందిస్తున్నాను. ప్రత్యేకమైన ఒక వ్యక్తి మీద వున్న కోపముతో కాని మరొక కారణముతో కాని విమర్శ చేయాలనే దృష్టితో చేసిన విమర్శలను స్వీకరించడము లేదు. అందరూ ప్రజా ప్రతినిధులే. ప్రజల సమస్యలతో మరింత బాధ పడుతున్నప్పుడు, ఆవేశముతో చెప్పిన మాటలలో ఆవేశము ఎక్కువ అయినపుడు కొంచెం ఆలోచన తగ్గితే తగ్గవచ్చు. ఇక్కడ కాని అక్కడ కాని ఒకరు అని నేను చెప్పడము లేదు ఇప్పుడు కూడ చాల విషయాలను చెప్పారు. వాటన్నింటికి జవాబు చెప్పడము కష్టము ఈ రోజున చెప్పిన విషయాలే కాదు. బడ్జెటు ప్రారంభమయిన రోజునుంచి నేటి వరకు చేసిన ప్రసంగాలే కాదు. వారు తెచ్చిన కాల్ అటెన్షన్‌లు మీరు అనుమతించిన 341 లు స్పెషల్ డిస్కషన్స్ అన్నింటిమీద జరిగిన చర్చల సారాంశమును నేనే కాదు నా సహచర మంత్రులందరు తిరిగి పరిశీలన చేసి ఏమి సూచనలు చేశారు, ఏమి విమర్శలు చేశారు, ఏమి సలహాలను చెప్పారు అని పరిశీలన చేసి వాటిపైన చర్య తీసుకొంటుందనేమాట మనవి చేస్తున్నాను. రెవెన్యూ బోర్డును ఏమి చేస్తారని అడిగారు. రద్దు అవుతున్నట్లు నమ్మవచ్చునా అని సి వి. కె. రావు గారు అన్నారు నిన్ననే ముఖ్యమంత్రిగారు సమాధానము చెబుతూ ప్రకటన చేశారు. రెవెన్యూబోర్డును రద్దు చేయడము తప్పదు తీర్మానము చేయబోతున్నామనే మాటను ప్రకటించారు. వారు చెప్పిన మాటే కాకుండా ఇక్కడనుంచి బయటకు పోయేటప్పుడే నన్ను, రెవెన్యూ మంత్రిగారిని పిలిచే వారు చేసిన వాగ్దానమునకు బాధ్యత మేము కూడ తీసుకోవాలని, ఆల్టర్‌నేటివ్ అరేంజిమెంటు ఎంత త్వరగా చేస్తారనే బాధ్యత మామీద వుందని హెచ్చరిక చేశారు. బాధ్యతతో చెప్పిన మాటను, చెల్లించడానికే ఈ ప్రభుత్వము ముందుకు సాగుతుందని మనవిచేస్తున్నాను. చర్చల్లో పాల్గొన్న సభ్యులు జవాబు చెప్పేటపుడు సభలో వుంటే చాల చక్కగా వుంటుంది. ఈశ్వరీబాయిగారు అనేక బాధల గురించి చెప్పినది. ఈ రోజున అందరూ సుఖముగా వున్నారని అనుకొనడము లేదు స్వాతంత్ర్యము వచ్చిన తరువాత ఇంత అభివృద్ధి జరిగిన తరువాత అనేక కష్టాలు, బాధలు వున్నవని అందరకూ తెలుసు. 60 శాతము ప్రజలు సబ్ స్టాండర్డులో వున్నారనే మాట తెలుసు. ఇకముందు పన్నులు వేయవలసిన అవసరం లేదని చెప్పాము. పన్నులు వేయాలని గౌరవసభ్యులే అడగవచ్చును. పన్ను వేసేప్పుడు కూడా నేను చెబుతున్నాను

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఇప్పుడేగదా వేసింది. 1-30 a.m.

శ్రీ పి. రంగారెడ్డి :—అది అయిపోయింది. ఈ పన్నులు విధించేప్పుడు నాలుగు ప్లాన్సులో ఎంత ధనం మేము ఖర్చుపెట్టాము ఏ ఏ సెక్టరుకు పోయింది, ఎవరు సంపాదన పొందారు అనేది పరిశీలించి ఎవరైతే సంపాదన పొందారో వారు తిరిగి యీ రోజు చెల్లించవలసిన అవసరం వుంది, అటువంటి వారిపైన పన్ను పడుతుంది. కనుక పేదవారిపైన పన్ను వేయాలని లేదని సవినయముగా మనవి చేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—ఉత్తరకుమార ప్రగల్భాలు కావుగదా.

శ్రీ పి. రంగారెడ్డి :—ఉన్న సంగతి చెబితే ఉత్తరకుమార ప్రగల్భాలు ఉంటారు.

శ్రీ ఎ. శ్రీరాములు :—మొనొపలీస్ ఎంక్వయిరీ కమిటీ వుంది, మీరుగాని కేంద్ర ప్రభుత్వంగాని ఏమి చేసింది ? 75 మొనాపలి హౌసెస్ వున్నవని ప్రతివారికి తెలుసు. నాలుగు సంవత్సరాలు అయింది. క్రొత్తగా విచారణ చేసి పన్నులు వేస్తామంటున్నారు, వేసిన పన్నులు వసూలు చేయలేదు, దగా చేసేవారిని శిక్షించలేదు, ఎందుకు వాగ్దానాలు చెప్పండి.

శ్రీ పి. రంగారెడ్డి :—అందుకని విస్పృహతో పూరుకుందామా ?

శ్రీ ఎ. శ్రీరాములు :—ఉత్సాహం యీ విధంగా యిస్తారా ?

శ్రీ పి. రంగారెడ్డి :—చేయాలని దృఢ సంకల్పం వుందని నేను చెబుతున్నాను. ప్రజలు విశ్వసిస్తున్నారు. పంపిస్తున్నారు. ప్రజలకు చేసిన వాగ్దానాలు చెల్లించాలని మనవిచేస్తున్నాను. పోతే ప్రజా ప్రతినిధులు వ్రాసేవాటికి జవాబుల విషయములో ప్రస్తావన చేశారు, తప్పకుండా అందరికి జవాబులు మంత్రులే వ్రాయడం అంటే కష్టం. కాని ఎం.ఎల్.ఏ, లు వ్రాసిన వాటికి మంత్రులే నేరుగా చూసి జవాబులు పంపించే సాంప్రదాయాన్ని అవలంభిస్తామని చెబుతున్నాను. అయితే ఒకప్పుడు ఏదో ఒక విషయాన్ని గురించి వ్రాస్తే డిపార్టుమెంటు ఎగ్జామిన్ చేయవలసి వుంటుంది. ఆ డిపార్టుమెంటుకు వెళ్లి అది ఎగ్జామిన్ చేయబడి డిపార్టుమెంటు రిప్లయి యిచ్చేప్పుడు సహజంగా డిపార్టుమెంటులో వుండే సెక్రటరీ గాని డిప్యూటి సెక్రటరీ గాని సత్వరంగా జవాబు యివ్వడానికి వుంటుంది. దానివల్ల న్యూనత అనే భావం గాదు. సాధ్యమైనంతవరకు మంత్రులే ఎం.ఎల్.ఏ. లకు సంబంధించిన వుత్తర ప్రత్యుత్తరాలకు జవాబు యివ్వడం జరుగుతుందని చెబుతున్నాను.

శ్రీసి.వి.కె. రావు :—మంత్రులకు వ్రాసిన వుత్తరాలు డిపార్టుమెంటుకు పోతామంటున్నారు,డిపార్టుమెంటులో వేస్టు బాస్కెట్‌లో పోతుంది, అక్కడినుండి సమాధానం రావడం లేదు, అది అందరి అనుభవం. నూటికి 90 పాళ్లు సమాధానం రావడం లేదు. దాని గురించి రెమిడీ ఏమిటో దేవుడికి తెలుసేమో నాకు తెలియదు.

శ్రీ పి. రంగారెడ్డి :—పోతే భూసంస్కరణల విషయం మాట్లాడుతూ ఏప్రిల్ 11వ తేదీవరకు యిచ్చిన సమయమును పొడిగించండి అనే మాటగా శ్రీనివాసులురెడ్డిగారు చెప్పారు. ఇంకా ఒకరిద్దరు ముఖ్యులు చెప్పారు. ఇక్కడ జరిగినటువంటి చర్చలను తిరిగి జ్ఞాపకం చేయవలసిన అవసరం లేదు. అటువంటిది చేయాలనే ఆలోచన లేదు, చేయడం జరుగదని సభవారికి మనవిచేస్తున్నాను. ఎక్కడో ఒక చోట హద్దు వుండాలి. ఇప్పటివరకు చేయడం ఎందుకు అనే ఆలోచన వుంది.

శ్రీ వల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—రైతులు అర్థం కాని పరిస్థితిలో వున్నారు నోటిఫై చేసే ముందు కనీసం వారి సర్వే నెంబరు అది ఏ తరముకు చెందుతుంది, పట్టా నెంబరు ఏమిటి అనేది మీరు యిన్ఫర్మేషన్ యివ్వకుండా కరణం వద్దకు వెళ్లి

వారినే తెచ్చుకోండి అన్నారు, ఏప్రిల్ 30 వ తేదీవరకు ఎక్స్‌టెండు చేస్తూ మీ ఆఫీసర్లను పెట్టి గైడ్ చేసి యిన్ఫర్మేషన్ వచ్చేలాగ చేయగలిగితే బాగుంటుంది. 20 రోజుల్లో మునుకుపోయింది ఏమీ లేదు.

శ్రీ యం. నాగిరెడ్డి :—ఇప్పటికి పాతవి నాన్‌జ్యుడిషియల్ స్టాంపుపెట్టి దొంగ లెక్కలు వ్రాసుకుంటూ చేస్తున్నారు. ఈ మధ్యన అనేకం చెప్పాము. ఇందులో చల్లపల్లి రాజా నుండి పెద్ద పెద్ద రెడ్లు, చౌదరీలు అందరు వున్నారు. భూ సామ్య ప్రతినిధులు కొంత మంది చెప్పవచ్చు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—భూసంస్కరణలు అమలు జరపవద్దని చెప్పడం లేదు. ప్రభుత్వం రైతులకు గైడెన్స్ యివ్వకుండా ఆఫీసర్లు పోయి సర్వే నెంబర్లు చెప్పకుండా పట్టా నెంబర్లు నోటిపై చేయకుండా కరణం వద్దకు వెళ్లి తీసుకోండి అంటే ఎట్లా ? ఇందులో పీనల్ సెక్షన్ వుంది. సరైన యిన్ఫర్మేషన్ యివ్వకపోతే రైతులు జైలు పాలు అవుతారు. 11 వ తేదీవరకు యివ్వకపోతే మరి 19 రోజుల్లో మునుకుపోయేది ఏమీ లేదు. యాక్టు రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు వుంది. ట్రాన్జాక్షన్స్ జరిగినప్పటికి కూడా ట్రిబ్యునల్ ముందు రుజువు చేసుకోవాలి. అది సీలింగులోకే వస్తుంది, కొంప మునుకుపోయేది ఏమీ లేదు, నాన్‌జ్యుడిషియల్ స్టాంప్స్ గురించి వచ్చినప్పుడు ఆనాడు అందరం చెప్పాము, తప్పు చేసినవారిని తప్పకుండా శిక్షించాలని. ఎవరు కాదు అంటున్నారు. అమాయక రైతులను జైలుకు పంపించడం ఎంతవరకు న్యాయమో ఆలోచించండి.

శ్రీ పి. రంగారెడ్డి :—శ్రీనివాసులురెడ్డిగారు రైతులయొక్క కష్టాల గురించి చెప్పారు. మిగతావారు కూడా చెప్పారు. జనవరి ఒకటవ తేదీనాడు ప్రకటించడం జరిగిందనేది దృష్టిలో పెట్టుకోండి. ఆ రోజు నుండి తెలుసుకోవాలని ప్రయత్నం చేస్తే అది సాధ్యపడకపోయేదా ? అనే విషయం దృష్టిలో పెట్టుకోండి. అందుచేత యింకొక 19 రోజుల సమయం యిచ్చినంత మాత్రాన ఆకాశం వచ్చి కూలి పోతుందా ? 19 రోజులు యిచ్చినంత మాత్రాన అంతా సవ్యంగా జరుగుతుందని చెప్పగలమా ? అలా గాదు అనవసరంగా తెలియనటువంటి చిన్న రైతులమీద పెనాల్టీస్ వేస్తారా, యిందులో వున్నటువంటి ఫార్మ్స్‌ను పూర్తి చేయడానికి మీరు ప్రకటించి తరువాత కావాలంటే సవరణ చేయకూడదా అని చెప్పారు. ఇంకా 11 రోజులు వుంది, వెంటనే రెవిన్యూ మినిస్టరుగారి ద్వారా వారి ఆఫీసర్లు దీనిమీద కాన్‌సెంట్రేట్ చేయాలని, వి. ఎల్. డబ్ల్యుస్, రెవిన్యూ యినస్పెక్టర్లు మిగతావారు రైతులకు సహాయపడి వారి వూరికి వెళ్ళి మీ ఫారాలు తీసుకురాండి, మీకు తెలియక పోతే మేము పూర్తి చేస్తామని వారికి సహాయపడడానికి కష్టం లేకుండా చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. ఎవరైనా నిజంగా సీలింగు లోపు వుండి అమాయకంగా తెలియకపోయి చేయకపోతే అటువంటివారిని పీనలైజ్ చేసి జైలుకు పంపించి శిక్షిస్తామనే మాట వుండదని చెబుతున్నాను. కాని సీలింగుపైన వుండి తప్పుడు పత్రాలు దొరుకుతాయి అని ఆలోచిస్తూ ఎవేడ్ చేయాలని ఎవరైనా చేస్తే అటువంటివారికి కఠినమైన శిక్ష తప్పదని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. వెంకటేశం :—మా ఏరియాలో రికార్డు ఆఫ్ రైట్స్ లేవు. చిత్తు పట్టాలు తప్ప ఏమీ లేవు, స్ప్లిటింగ్ ఆఫ్ జాయింటు పట్టాస్ జరుగలేదు. ఎక్యురేట్

ఎకౌంట్సు పంపించడానికి వీలులేదు, మీరు రైతులకు యింత వుందని ప్రకటన చేయండి మాకు రికార్డు ఆఫ్ రైట్స్ లేవు. అటువంటిచోట ప్రభుత్వం తలపెట్టిన వుద్దేశాలు ఏమిటో తెలియజేయండి.

శ్రీ పి. రంగారెడ్డి :—19 రోజుల సమయం యిచ్చామనుకుందాము. వెంకటేశంగారు చెప్పింది 19 రోజులలో తీర్చగలుగుతామా ? ఏదైనా ప్రత్యేకమైన సమస్య వచ్చి ఆ సమస్యపైన యిది జరుగలేదనేది వస్తే దానిని తప్పకుండా సానుభూతితో ఆలోచించడం జరుగుతుంది. దీనిద్వారా హరాస్‌మెంటు చేయాలని జైలుకు పంపించాలని శిక్ష వేయాలనే దృక్పథం కాదు. దీనిని ఎవేడ్ చేసి తప్పించుకోవాలనే ప్రయత్నం చేసే వారిపైన శిక్ష పడక తప్పదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :-యాక్టు ప్రకారము తప్పించుకోడానికి ఎక్కడ వీలుంటుంది ? దొంగతనం చేసి తప్పించుకోడానికి వీలు వుందా ? మీరు యాక్టును క్షుణంగా చదివారా ? ఎట్టా వీలుందని అడుగుతున్నాను. ఇప్పుడు అమ్మకం చేసినా కూడ అది సీలింగులోకి వస్తుందిగదా, ఏమిటి అలా చెబుతారు ? మేము అడిగేది 15, 20 రోజులు. కనీసం మీ ఆఫీసర్లచేత సర్వే నెంబర్లు, ఎక్స్‌టెంట్ పట్టా నెంబర్లు తెలిసేలా చేయండి, వారు వేగ్‌గా పార్ముస ఫిలప్ చేసి యిస్తే అది పాల్స్ యిన్ఫర్మేషన్ అని కేసులు పెడితే ఎట్లా ?

శ్రీ జె. వెంగళరావు :—దానికొరకు స్పెషల్ స్టాఫ్‌ను ఎపాయింటు చేశాము. ఆ స్టాఫ్ వెళ్లి ఎక్కడైనా రైతులకు తెలియపోతే చెప్పి ఫిలప్ చేయాలని యినస్ట్రిక్షన్స్ యివ్వడం జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ప్రిజా ప్రితినిధులు రెండు నెలలుగా యిక్కడనే వున్నారు ఊర్లలో కనీసం వారికి గైడు చేసే వారు లేకుండా పోయారు.

శ్రీ యం. నాగిరెడ్డి :—కరణం వద్దకు వెళ్లి నాకు యిన్ని ఎకరాల మాగాణి వుంది యిన్ని ఎకరాల మెట్ట వుంది, నా పేరుమీద యింత వుంది, నా భార్య పేరు మీద యింత, వుంది, నా కూతురు పేరు మీద యింత వుంది అనివ్రాసి తెలుసుకోవచ్చు. అసలు యివ్వదలచుకుంటే నెంబర్లు లేకపోయినా యివ్వవచ్చు. ఇవ్వదలచుకోకుండాటైము ఎక్సటెన్షన్ కోరుతు వుంటే 5 ఏండ్లు అయినా కరణాలు వ్రాసి యిస్తారా ? 20 రోజుల టైము యిస్తే ఎం. ఎల్. ఏ లు వెళ్లి పది వేల మంది రైతులు వుంటే వారందరికి ఎట్లా చెప్పగలరు ?

1-40 p. m. శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—అధ్యక్షా తమరు ఒక సారి ఆ ఫారమ్సు అన్ని చూడండి, అందులో ఉన్న కష్టం తెలుస్తుంది.

Sri M. Nagi Reddy:— The village officers refuse to give particulars of survey numbers. I am categorically stating. We do not know the extent of the land and in which category it falls.

శ్రీ పి. రంగారెడ్డి;— సభ్యులు టైము పొడిగించాలని చర్చించారు, ఒక నిర్ణయం తీసుకున్నాము. తిరిగి పొడిగించాలంటే కుదరదు. రైతులకు కష్టంలేకుండా చూస్తాము. తరువాత వ్యవసాయం గురించి పవర్ కట్ గురించి సభ్యులు చెప్పారు.

పవరు మంత్రిగారుకూడ వినాలి, ఇదివరకు రైతులకు సంబంధించినంతవరకూ ఎటువంటి లోటులు లేకుండా చేస్తామన్నారు.

శ్రీ పి. జనార్థనరెడ్డి:- రోజుకు రెండుగంటలు కూడ కరంటు రావడం లేదు.

Sri S. Jaipal Reddy:— The Minister promised and the Speaker also stood guarantee for the Minister. I am inviting the Minister to visit my constituency. The crop has already withered away. What happened to the guarantee that the Minister has given to the people.

Sri P. Ranga Reddy:—I am not going to dispute what the hon. Member has said. I only want that my colleague the Power Minister will please note and keep up his promise on behalf of the Government. ఇంకొకవిషయంఉంది. పీనల్ ఇంటరెస్టు విషయంలో జూను అఖరువరకు పొడిగించాలని రంగదాసుగారు చెప్పారు.

శ్రీ జె. వెంగళరావు:— రంగదాసుగారు చెప్పారని పొడిగించడంలేదు. మేము అంతకంటె ముందుగానే జూను ఆఖరువరకు పొడిగించాలని నిర్ణయించాము.

శ్రీ కె. రంగదాసు:— ఆ ప్రతిష్ట మీరె ఉంచుకోండి. కాని మేము సూచించాలికదా.

శ్రీ పి. రంగారెడ్డి:— మీ సూచనకు వెనక్కు మేము పోము.

శ్రీ డి. వెంకటేశం:—కలక్షన్ ఆఫ్ ఎరియర్స్ జూనువరకూ పొడిగించారు, పినల్ ఇంటరెస్టు వివరాలు ఛార్జెడ్ ఇంటరెస్టు ఎంత, పినల్ ఇంటరెస్టు ఎంత సింపిల్ ఇంటరెస్టు ఎంత యీ డాటా అంతా రైతులకు ఇవ్వాలి.

శ్రీ సి. వి. కె. రావు:— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. మన కార్యక్రమము యీ రోజు ఒకటిన్నరకు పూర్తికావాలి, ఎక్స్‌ట్రాగా కూర్చోవాలంటె తమరు టైము చెప్పాలి. ముఖ్యమంత్రిగారికి ఆకలివేస్తున్నట్లుంది.

శ్రీ జె. వెంగళరావు:—భోజనం చేయనివారికి ఆకలి వేస్తుంది భోజనం చేసినవారికి వేయదు.

Sri P. Ranga Reddy :— Mr. Hasan has spoken in chaste Urdu for which I congratulate him. Normally he used to speak in English. I wish I had replied him in Urdu. He has referred to many things and I shall draw the attdntion of my colleagues to the respective matters. Regarding Urdu I shall take special interest along with the Chief Minister; the Deputy Speaker is also very much interested; certainly we shall draw up a plan to improve the facilities and do whatever is required to see that Urdu gets its due prominence.

Sri Syed Hasan :—What you have said is not very important. The point is your colleague on your right side in spite of continuously promising has done nothing. In respect of land ceilings, why should

Muslims be deprived of their rights. The Chief Minister said: "I will speak to you later." Why not amend the rules.

Sri P. Ranga Reddy :—It is a little complicated problem Regarding the rights of Muslims in the content of the Land Refoms Bill, I only promise that we will certainly go into the matter in depth and see what best we can do.

Sri Syed Hasan :—What about giving permission for using loud speaker?

Chief Minister :—Now they are allowing. We have already issued instructions to the Commissioner of Police.

శ్రీ పి. రంగారెడ్డి :—ఈశ్వరీబాయిగారు బంజరుభూములు భూస్వాముల చేతులలోవున్నాయన్నారు ఏల్లారెడ్డిలో భూస్వాముల చెతిలో ఉన్న భూముల వివరాలు మాకు తెలియచేస్తే ఒక నెలరోజులో ఆ భూమి ప్రభుత్వం తీసుకొని బీదలకు పంచుతారని చెబుతున్నాను.

శ్రీమతి జె.ఈశ్వరిబాయి-ఏల్లారెడ్డి అని కాదు జనరల్‌గా చెప్పాను.

Sri P. Ranga Reddy :—That is all right. If Yellaeddy is all right, elsewhere also it will be all right.

శ్రీ యం. నాగిరెడ్డి :—తమరు ఇచ్చిన స్టాటిస్టిక్స్ పుస్తకంలో కొన్ని లక్షల ఎకరాలు పంచకుండా ఉందన్నారు.

Mr. Speaker :—The Question is;

"That the Andhra Pradesh Appropriation Bill, 1975 be taken into consideration."

The motion was adopted.

Mr. Speaker :—The question is:

"That clauses, 2, 3 and the Schedule do stand part of the Bill."

1-50 p. m. The moiton was adopted and Clauses 2, 3 and the schedule were added to the Bill.

Mr- Speaker:—The question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The Motion was adopted I, Enacting Formula Long Title do stand part of the Bill.

Sri P. Ranga Reddy :—Sir, I beg to move:
"That the Andhra Pradesh Appropriation Bill 1975 be passed".

Mr. Speaker :—Motion moved.